
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
★★★★★★

20 అమరావతి కృష్ణా
శుక్రవారం 5 జనవరి 2018

• పుస్తక ప్రియుల పాదయాత్ర


జెండా ఊపి పుస్తక ప్రియుల పాదయాత్రను ప్రారంభిస్తున్న యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆంధ్రజ్యోతి సంపాదకుడు కె.శ్రీనివాస్ తదితరులు

- మెయిన్‌లో

పుత్రేల జన్మభూమి
రసాభాస


ఎమ్మెల్యే రక్షణనిధి, టీడీపీ నేత సుధారాణి మధ్య వాగ్వివాదం

- జన్మభూమి కమిటీలకు అధికారాలేమిటని ఎమ్మెల్యే రక్షణనిధి ఆగ్రహం
- డమ్మీలుగా ప్రజా ప్రతినిధులం ఏం చేయగలం అని ధ్వజం
- టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఉద్రిక్తత
- పోలీసుల జోక్యంతో ప్రశాంతత

3

శుద్ధి కథ
అడ్డం తిరిగింది




సీసీ టీవీలో పుటేజీలో అర్చకుడు

తాంత్రిక పూజలపై అల్లిన కథలు అడ్డం తిరుగుతున్నాయి. ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ తాజాగా బయటపెట్టిన కథనాల్లో ఆ రోజు గుడిలోకి గుమ్మడికాయలు, పూజా సామాగ్రి తీసుకెళుతున్నట్టుగా ఉండటంతో 'శుద్ధి' కథపై అనుమానాలు తలెత్తుతున్నాయి. మరోవైపు ఆ రోజు పూజలో పాల్గొన్న పార్థసారథికి బలిహరణ పూజల్లో పేరున్నట్టు ప్రచారం జరగడం, గతంలో కొండపై ఈ తరహా పూజలు జరిగినట్టు ఆనవాళ్లు ఉండటం చర్చనీయాంశమవుతోంది.

8 లో

- ఆంధ్రజ్యోతికి చిక్కిన తాంత్రిక పూజల ఘటన తాజా విజువల్స్
- 26 అర్ధరాత్రి గుడిలోకి గుమ్మడికాయ, ఇతర పూజా సామాగ్రి
- కథలల్లి... అల్లాడుతున్న వైనం
- బలిహరణ పూజల్లో పార్థసారథి దిట్ట అంటున్న అర్చక వర్గాలు

అన్నింటా
అగ్రగామిగా..

- అందనంత ఎత్తుకు జిల్లా ప్రగతి
- కలెక్టర్ వ్యక్తి కాదు వ్యవస్థ
- పోర్టు శంకుస్థాపన ఖాయం
- పక్కా ప్రణాళికతో పని విధానం
- బ్యూటిఫుల్ సిటీగా బెజవాడ
- కలెక్టర్ లక్ష్మీకాంతం

9 లో


మచిలీపట్నంలో ఓటుహక్కు ప్రాధాన్యతను వివరిస్తూ కలెక్టర్ బైక్ ర్యాలీ




నందిగామలో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత కె.విశ్వనాథ్‌కు సన్మానం

ఆధ్యాత్మికతతో ప్రజల్లో మార్పు

- దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, దర్శకుడు, నటుడు కె విశ్వనాథ్
- నందిగామ ముక్కోటి మహామండపంలో సన్మానం

ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకువస్తాయని దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, దర్శకుడు, నటుడు కె.విశ్వనాథ్ అన్నారు. నందిగామ పట్టణంలోని ముక్కోటి మహామండపం 118వ వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో భాగంగా విశ్వనాథ్‌తో పాటు హరికథా గాయకుడు కోట సత్యదానంద శాస్త్రిని ఘనంగా సన్మానించారు.

12



రహదారే వేదికగా...

గానలహరి

- ధర్మప్రచారానికి వినూత్న మార్గం
- వృత్తి టైలరింగ్...ప్రవృత్తి కళారాధన
- సమాజోద్ధరణే ధ్యేయంగా పా(బా)టకచేరి





మానవతా విలువలు మృగ్యమైపోతున్న ఈ రోజుల్లో... ధర్మ ప్రచారానికి వినూత్న మార్గాన్ని ఎంచుకున్నారు ఒక గాయకుడు... వేలకు వేలు పోసి ఆడిటోరియంలలో ప్రదర్శనలు ఇచ్చే స్థోమత లేక రహదారినే వేదిక చేసుకున్నారు.... అది ఆర్జనమార్గంగా మారి... పుణ్యం, పురుషార్థం కలిసి వస్తున్నాయి.

పిల్లల బాధ్యతలు తీరిపోయాయి... నిరంతరం హరినామ స్మరణ చేసుకునే ఆయనకు నాలుగు గోడల మధ్య జీవితం నిరర్థక మనిపించింది.... సమాజోద్ధరణకు ఏదైనా చేయాలనిపించింది... దానికి తనకు వచ్చిన కళనే మార్గంగా ఎంచుకున్నారు.. రహదారినే వేదిక చేసుకున్నారు. ఆయనే రాజవరపు నాగేశ్వరరావు.

గుణదలకు చెందిన నాగేశ్వరరావుకు పాటలంటే మహామక్కువ. ఆ ఇష్టంతోనే సంగీతం కూడా నేర్చుకున్నారు. చిన్ననాటి నుంచి భక్తిపాటలు, సినిమాపాటలు శ్రావ్యంగా పాడేవారు. మధురస్వరం, తాళజ్ఞానం, ఆసక్తి గమనించిన తోటి స్నేహితులు పాటల పోటీల్లో పాడమని ప్రోత్సహించారు. వాటిల్లో పాల్గొని ఎన్నో బహుమతులు గెలుచుకున్నారు. అవి ఆయనలో ఆత్మవిశ్వాసం పెంచాయి...వృత్తిరీత్యా టైలర్ అయినా...అందులో ఆదాయం వస్తున్నా...కళ మీద మక్కువతో దీనిని ఆర్జనమార్గంగా, ధర్మప్రచార సాధనంగా ఎందుకు ఎంచుకోకూడదు అనే ఆలోచన వచ్చింది. తొలుత బ్యాండు మేళం ట్రూపులో చేరారు. పిదప భజన సంఘాలతో కలిసి పెక్కు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాలు పంచుకున్నారు. ఘంటసాల గీతాలు మధురంగా పాడతారు. కాలక్రమేణా అవకాశాలు తగ్గాయి. కొత్తతరం పాతతరాన్ని పక్కకు నెట్టేసింది. దీంతో కళారాధన ఊపిరిగా చేసుకున్న నాగేశ్వరరావుకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఏదైనా కళా సంస్థను ఆశ్రయించమని పలువురు సలహా ఇచ్చారు. లేదా ప్రభుత్వ సహాయాన్ని అర్థించమని ప్రోత్సహించారు. అయితే నాగేశ్వరరావుకు అది ఇష్టంలేదు. వారిని అర్థించి భంగపడేకన్నా... తనంత తానే ఏదైనా ప్రయత్నం చేసుకుందామనుకున్నారు. ఏ జనమైతే తనను ఆదరించారో... వారిమధ్యకే వెళ్లాలనుకున్నారు...ఒక మంచిరోజు చూసుకుని నిండైన ఆత్మవిశ్వాసంతో ఇంటినుంచి బయలుదేరారు..జనం రద్దీగా ఉండే ప్రదేశం చూసుకున్నారు...రోడ్డు పక్కన దుప్పటి వేసుకుని హ్యాండ్‌మైక్‌సెట్ పెట్టుకుని 'శుక్లాంభరధరం విష్ణుం..' అంటూ వినాయక ప్రార్థనతో కచేరీ ప్రారంభించారు. మొదట జనం వింతగా చూడసాగారు. పట్టించుకోకుండా వెళ్ళిపోయారు. అయినా నాగేశ్వరరావు ఆపలేదు. అలా గంటసేపు పాడుతూనే ఉన్నారు....చివరకు ఒక వ్యక్తి వచ్చి పది రూపాయలు ఇచ్చి వెళ్లాడు...నాగేశ్వరరావు పరమానంద భరితుడయ్యారు...కళ బతికే ఉందని గర్వంగా అనుకున్నారు...అప్పటి నుంచి ఏడేళ్లుగా ఏదో ఒక సెంటర్‌లో పాడుతూనే ఉన్నారు...

ఇలా రహదారి పక్కన కూచుకుని పాటలు పాడుకోవడం నామర్దాగా లేదా అని ఆంధ్రజ్యోతి పలకరించినప్పుడు "ఇందులో నామర్దా ఏముంది... పదిమందికి ఆనందాన్ని పంచాలనుకుంటున్నా.. ...ఎంతవస్తే అంతే సరిపెట్టుకుంటా...వేల రూపాయలు పోసి ఆడిటోరియంలలో ప్రదర్శనలిచ్చే ఆర్థిక స్థోమత లేదు...అలా ఏర్పాటు చేసే దాతలు నాకు తెలియరు. అందుకే ఈ మార్గాన్ని ఎంచుకున్నా...ఇది తప్పో, ఒప్పో నాకు తెలియదు... ఎవరైనా దాత అవకాశం ఇస్తే సంతోషం...లేదా కళారాధన చేస్తున్నానని సరిపెట్టుకుంటాను.. అయినా నా లక్ష్యం హరినామ స్మరణ...ధర్మ ప్రచారం... నా ఈ కష్టం కొంతమందిలోనైనా మార్పు తీసుకువస్తే అంతే చాలు..." అంటూ ఆసక్తికరంగా సమాధానమిచ్చారు.

ఎవరో వస్తారని... ఏదో చేస్తారని అనుకోకుండా...స్వశక్తినే నమ్ముకుంటున్న నాగేశ్వరరావు ఎంచుకున్న మార్గం స్ఫూర్తిదాయకం... ఆయనకు సహాయపడదలచుకున్నా, అవకాశమివ్వదలచుకున్నా 9701382332, 7901487549 నెంబర్‌లో సంప్రదించవచ్చు.

- కృష్ణాడెస్క్

● తెలుసుకుందాం






వాద్యాలకు రాణి వీణ

ఆ తీగ ఎన్నో మధుర రాగాలు పలికిస్తుంది. ఆ రాగాలు మనసులను కూడా శృతి చేస్తాయి. అది వీణలోని గొప్పదనం. సప్తస్వరాలూ పలికించే ఆ వీణా నాదం సకల జీవ రాశులనూ పరవశింపజేస్తుంది. భావాలకు ప్రాణం పోస్తుంది. అవధుల్లేని ఆనందాన్ని ఒక రకంగా.. అంతులేని విషాదాన్ని మరోలా.. ఎలా పలికించినా గుండెలను తాకుతుంది. సప్త స్వరాలనూ పలికించే వీణ కర్ణాటక సంగీతానికే కాదు.. అలనాటి తెలుగు సినిమా పాటలకూ ప్రాణమే. ఒకనాడు వీణ పాట లేకుండా కొందరు సినీ దర్శకులు సినిమానే తీసేవారు కాదంటే అతిశయోక్తి కాదు. రాగానికి ప్రాణమై నిలిచిన అటువంటి వీణ గురించి తెలుసుకుందామా..

● సప్త స్వరాలు పలికించే సంగీత వాద్యం ● కర్ణాటక సంగీతానికి ప్రాణం

విజయవాడ కల్చరల్, జనవరి 4: తంత్రులు లేదా తీగలతో వాయించేవి వీణ, తంబూర, సంతూర్, వయోలిన్, సరోద్, సితార, సారంగి, కడ్డీ వాద్యం మొదలైనవి. వాటిలో ప్రధానమైన భూమిక పోషించే వాటిలో వీణ కూడా ఒకటి. తీగలు మీటుతూ సప్తస్వరాలు అందించే సంగీత వాద్యం. కర్ణాటక సంగీత కచేరీలలో వినియోగిస్తారు. అనుమందరం, మందరం, మందర పంచకం, షడ్జమం అనే నాలుగు తంత్రులపై వీణను బిగిస్తారు. పక్కన శ్రుతితాళాలకు ఉపయుక్తంగా షడ్జమం, పంచమం, తారం అనే మూడు తంత్రులను బిగిస్తారు. సంగీత వాద్యాలలో వీణను సంగీత పరికరాల రాణిగా భావిస్తారు. వీణలలో తంజావూరు వీణకు విశేష ప్రాధాన్యత ఉంది. దీనిని రూపకల్పన చేసి అభివృద్ధి చేసిన వారు 'గోవింద దీక్షితార్'. ఆయన తంజావూరును పాలించిన రఘునాథనాయకుని కొలువులో ఉండేవారు. ఈ వీణను 'సరస్వతీ వీణ' అని కూడా పిలుస్తారు. వీణ నాలుగు అడుగుల పొడవు కలిగి పెద్ద అనునాదనం (కుడం), చెక్క వంతెన (కుడురాయి), బోలుగా ఉండే మెడ (దండి), ఏడు తీగలు ఉంటాయి. వీణను తయారు చేయటానికి వంద సంవత్సరాలపైబడి పెరిగిన పనస చెట్లను వినియోగిస్తారు. ఈ చెట్టు కాండం ఇతర చెట్లవలే పెద్దగా పెరగదు. తేలికగా ఉండటమే కాకుండా మంచి ప్రతిధ్వనిని పలికిస్తుంది. దృఢత్వం, మన్నిక, తేమని



తట్టుకోగలగడం తదితర లక్షణాలు కలిగి ఉండటం వల్ల దీనిని విరివిగా వాడతారు. వీణను సాధారణంగా ఒకే కొయ్యతో తయారు చేస్తారు. తంజావూరు వీణను నాలుగు అడుగుల పొడవుతో తయారు చేస్తారు. తేలికైన చెక్కతో చెక్కుతారు. దీనిపై రంగులద్దుతారు.

వీణ వాయించేటప్పుడు కుడిచేత్తో మీటుతూ, దానికి అమర్చి ఉన్న 24 మెట్లు (రెండు స్థాయిలు) దానిలోని స్వరాలకు అనుగుణంగా ఎడమ చేతి వేళ్లతో మెట్టుమీద అదిమిపట్టి ఆయా స్వరాల్ని పలికించాల్సి ఉంటుంది. వీణలో ముఖ్యంగా కుండ, దండి, యాళి (పౌరాణిక జంతువు మెడ ఆకారం), సొరకాయ బుర్ర అనే భాగాలుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా బొబ్బిలి వీణలను తయారు చేయడంలో ప్రసిద్ధి చెందింది.

వీణల్లో చాలా రకాలు ఉన్నాయి. తంజావూరు వీణలను పనస కర్రతో తయారు చేస్తారు. మైసూరులో నల్లకర్రతో తయారు చేస్తారు. కేరళలోని త్రివేండ్రంలో కూడా వీణలు తయారు చేస్తారు.

17వ శతాబ్ధంలో బొబ్బిలి సంస్థానాన్ని స్థాపించిన పెదరాయుడికి కళలంటే ఆసక్తి. ఖాళీ సమయాల్లో వీణ వాయించేవారు. వీణను గొల్లపల్లికి చెందిన సర్వసిద్ధి వర్గానికి చెందిన కళాకారులు దీనిని తయారు చేస్తే సంస్థానంలోని మహిళలు వాయించేవారు. రాజులు వీటిని ఆంగ్లేయ సందర్శకులకు బహుమానంగా ఇచ్చే వారు. కళాకారులను ఘనంగా సత్కరించేవాళ్లు. వీణలు తయారు చేయడం తరతరాలుగా వీరు వృత్తిగా కొనసాగిస్తున్నారు. ఇప్పుడు అక్కడ కేవలం 40 మంది కళాకారులు మాత్రమే ఈ పనిలో నిమగ్నమై ఉన్నారు.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : జనవరి 9 నుంచి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉన్నాయి. జనవరి 24వ తేదీ దర్శనం టికెట్ల జారీ చేయరు.


కాటేజీలు : ఫిబ్రవరి 15, 27, 28 తేదీల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

ఆర్జితం: మార్చి 6వ తేదీకి శుక్రవారం జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

డ్వాక్రా గూపుల్లో ప్రతి ఒక్కరూ వడ్డీ లేని రుణం పొందాలి

జిల్లా డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖరరాజు

వీరులపాడు, జనవరి 4: జిల్లాలో అరవై వేల డ్వాక్రా గ్రూపులలో ఆరు లక్షల మంది ఉండగా, 35 వేల మందికి మాత్రమే వడ్డీ లేని రుణం అందుతుందని జిల్లా డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖరరాజు అన్నారు. గురువారం వీరులపాడు మండలం చవటపల్లి, చట్టన్నవరం గ్రామాలలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ, రుణాలు పొందిన డ్వాక్రా మహిళలు నిర్ణీత తేదీ నాటికి బ్యాంకులలో రుణాలు చెల్లించకపోవడం వల్లనే వారికి వడ్డీ లేని రుణం అందడం లేదన్నారు. ప్రతి మహిళా రుణాలు స్వప్రయోజనాల కోసం వాడుకున్నా ప్రభుత్వం అందించే వడ్డీని మాత్రం ప్రతి ఒక్కరూ పొందాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది 9.,5 కోట్ల రూపాయలు రుణ లక్ష్యంగా పెట్టుకోగా 6.5 కోట్ల రూపాయల రుణాలు అందించామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ జయపాల్, మండల పార్టీ అధ్యక్షుడు నాగవరపు రాజు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పసుపులేటి పుల్లారావు, ఎంపీడీఓ కె.రామకృష్ణ, తహసీల్దార్ రాజకుమారి, సర్పంచ్ నాగేంద్రం, పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు

9వ వార్డు జన్మభూమిలో పాల్గొన్న కలెక్టర్, జేసీ



కలెక్టర్ లక్ష్మీకాంతంకు స్వాగతం చెపుతున్న మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, కౌన్సిలర్ వెంకట్రావు

మచిలీపట్నం-టౌన్, జనవరి 4 : అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు అందజేస్తామని జిల్లా కలెక్టర్ బి. లక్ష్మీకాంతం అన్నారు. గురువారం 9వ వార్డులో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్‌కు మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, మునిసిపల్ కమిషనర్ ఎం. జస్వంతరావు, కౌన్సిలర్లు కొట్టె వెంకట్రావు, బత్తిన దాసు, నాయకులు పిప్పళ్ళ కాంతారావు, లంకిశెట్టి నీరజ, అసిస్టెంట్ కమిషనర్ చంద్రిక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి ఒక వేదిక అవుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ విజయకృష్ణన్ పాల్గొని చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. బాలింతలకు నిర్వహించిన సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. మెప్మా బజారును సందర్శించి ప్రసంగించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, గత నాలుగేళ్ళుగా జన్మభూమి కార్యక్రమంలో వస్తున్న అర్జీలను 95 శాతం పరిష్కరించామన్నారు. సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్, మహాప్రస్తానం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టె వెంకట్రావు, నారగాని ఆంజనేయప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ అబ్దుల్ అజీం, ప్రత్యేక అధికారి డా. పివి రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యం

మచిలీపట్నం-టౌన్, జనవరి 4 : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందని జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. ఓటుహక్కు ప్రాధాన్యాన్ని వివరిస్తూ స్థానిక లక్ష్మీటాకీసు సెంటర్ నుంచి ప్ల కార్డులతో నిర్వహించిన బైక్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. డీఆర్వో అంబేద్కర్ ఈ ర్యాలీని ప్రారంభించగా, ఆర్డీవో ఉదయ భాస్కర్, తహసీల్దార్ నారదముని, ఆర్‌ఐలు, వీఆర్వోలు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో పోలీసులు హెల్మెట్ ధరించి బైక్‌లు నడుపుతూ తమ ప్రత్యేకత చాటి చెప్పుకున్నారు. జిల్లా కలెక్టర్ ముందు భాగాన ఉండి వేగంగా బైక్ నడిపి అందర్నీ ఆశ్చర్య చకితులను చేశారు.

పుట్రేల జన్మభూమి రసాభాస

- జన్మభూమి కమిటీలకు అధికారాలేమిటని ఎమ్మెల్యే రక్షణనిధి ఆగ్రహం
- డమ్మీలుగా ప్రజా ప్రతినిధులం ఏం చేయగలం అని ధ్వజం
- టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఉద్రిక్తత
- పోలీసుల జోక్యంతో ప్రశాంతత

విస్సన్నపేట, జనవరి 4: విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామంలో జరిగిన జన్మభూమి - మన ఊరు కార్యక్రమం గురువారం రసాభాసాగా మారింది. తెలుగుదేశం, వైసీపీ వర్గాలమధ్య ఉద్రిక్త వాతావరణానికి వేదిక అయింది. ఎంపీడీవో జి.రాణి ప్రారంభించిన జన్మభూమికి హాజరైన ఎమ్మెల్యే రక్షణనిధి మాట్లాడుతూ ప్రజాపరిపాలన కాకుండా కమిటీల పరిపాలన కొనసాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డుమెంబర్ దగ్గర నుంచి ఎమ్మెల్యే వరకు కూడా ఎటువంటి అధికారాలు లేకుండా జన్మభూమి కమిటీలు, స్టీరింగ్ కమిటీల పేరుతో ప్రభుత్వం పరిపాలన చేస్తోందన్నారు. ఒక ఎమ్మెల్యేగా వున్న తనకు రూపాయి కూడా నిధులు కేటాయించకుండా కేవలం కమిటీలపేరుతోనే పరిపాలన కొనసాగిస్తోందన్నారు. పుట్రేల గ్రామంలో ఇటీవల దగ్ధమైన గృహాలు మంజూరు విషయంపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. ఇంతవరకు వారికి గృహాలు మంజూరు చేయలేదని, ఇదేరీతిలో చంద్రుపట్ల తండాలో కూడా గృహా లు దగ్ధమైతే జిల్లా కలెక్టర్‌స్థాయికి వెళ్ళి తాము మంజూరు చేయించుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ బూక్యారాణి మాట్లాడుతూ మండలంలో ఏ పనికావాలన్నాకమిటీలద్వారానే తప్ప తాము ప్రజలకు ఒక్క పింఛన్‌కూడా ఇప్పించలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతిర్మయ్ మాట్లాడుతూ కనీసం ఒక్క పింఛన్ కూడా ఇప్పించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ దశలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ రాష్ట్రసభ్యురాలు నల్లగట్ల సుధారాణి ఈ కార్యక్రమానికి హాజరు అయ్యారు. ఇదే సమయంలో ప్రభుత్వ గృహాల మంజూరు విషయంలో ఎమ్మెల్యే వ్యాఖ్యలపై టీడీపీ, వైసీపీ వర్గాలమధ్య ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. దాంతో పోలీసులు ఇరువర్గాలను శాంతింపచేయడంతో సభా కార్యక్రమాలు తిరిగి మొదలు అయ్యాయి. ఈ సమయంలో మండల టీడీపీ అధ్యక్షులు నెక్కళపు శ్రీనివాసరావు మాట్లాడుతూ పుట్రేల్లో దగ్ధమైన గృహాలు మంజూరు చేయించేందుకు నల్లగట్ల సుధారాణి ప్రయత్నిస్తున్నారంటూ వ్యాఖ్యానించడంతో ఎమ్మెల్యే రక్షణనిధి ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రతినిధినైన తాను, మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు వీరందరూ ఉండగా, ప్రజాప్రతినిధులమైన తాము కాకుండా ఎస్సీ,ఎస్టీకమిషన్‌సభ్యురాలైన సుధారాణి ఏ విధంగా ఇళ్ళు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే అభ్యంతరం తెలిపారు. దాంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం మళ్ళీ మొదలైంది. వాదోపవాదాలు తీవ్రస్థాయికి చేరి ఈ కార్యక్రమానికి రావడానికి ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలికి ప్రొటోకాల్ కూడా లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కడంతో తిరువూరు సీఐ సత్యనారాయణ, విస్సన్నపేట ఎస్సై తులసిధర్ ఆధ్వర్యంలో పోలీస్‌సిబ్బంది సభావేదిక వద్ద ఉద్రిక్త వాతావరణాన్ని సరిదిద్దే ప్రయత్నం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను లేవనెత్తితే ఎటువంటి అర్హతలేని వారు ప్రభుత్వ ఉద్యోగం చేసే ఒక టీచర్ కూడా తమతో వాగ్వివాదానికి దిగుతున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా పరిపాలన అంతా గాడితప్పి కమిటీల పరిపాలనగా మారిందని ధ్వజమెత్తారు. అనంతరం తమ పార్టీసభ్యులు, అనునాయులతో కలిసి ఎమ్మెల్యే సభావేదిక నుంచి వెళ్ళిపోయారు.



సభావేదిక వద్ద మోహరించిన పోలీసులు

సభా సంప్రదాయాలను అవమానించిన ఎమ్మెల్యే

నల్లగట్ల సుధారాణి

విస్సన్నపేట, జనవరి 4: సభా కార్యక్రమాలు కొనసాగించకుండా అర్ధాంతరంగా ముగించి వెళ్ళిపోవడం సభా సంప్రదాయాలను అవమానించటమేనని ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి అన్నారు. దీని పై విజ్ఞత ఎమ్మెల్యేకే వదిలివేస్తున్నామన్నారు. పుట్రేలలో జన్మభూమి అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ పుట్రేల పంచాయతీ ఆడపడుచునని, జడ్పీ ఛైర్‌పర్సన్‌గాను పనిచేసిన తాను ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలిగా ఈ కార్యక్ర మానికి హాజరై ఎస్సీ,ఎస్టీ మహిళల సమస్యలను తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తుంటే ఎమ్మెల్యే కనీస అవగాహన కూడా లేకుండా ప్రొటోకాల్ లేదంటూ మాట్లాడటం దారుణమన్నారు. ఎస్టీ మహిళ అయిన తనను అవమానిం చటమే నని సుధారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముగిసిన ఫుట్ బాల్ పోటీలు: విజేత నెల్లూరు జిల్లా



క్రీడాకారులకు బహుమతి అందజేస్తున్న బాలిరెడ్డి

మైలవరం, జనవరి 4: రాష్ట్రస్థాయి సీనియర్ అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ పోటీలు గురువారంతో మైలవరం లకిరెడ్డి హనిమిరెడ్డి స్టేడియంలో ముగిశాయి. రాష్ట్రంలోని 10 జిల్లాల క్రీడాకారులు ఇందులో పాల్గొన్నారు. ప్రథమస్థానంలో నెల్లూరు జిల్లా నిలవగా వారికి లకిరెడ్డి బాలిరెడ్డి (యూ.ఎస్.ఎ) బహుమతులు అందజేశారు. ద్వితీయస్థానంలో కృష్ణాజిల్లా జట్టుకు బాలిరెడ్డి బహుమతులు అందించారు. తృతీయస్థానంలో సంయుక్త విజేతలైన చిత్తూరు, తూర్పుగోదావరి జిల్లాలకు కుడుముల తిమ్మారెడ్డి బహుమతి అందజేశారు. అనంతరం బాలిరెడ్డి మాట్లాడుతూ ఏ టోర్నమెంట్ అయినా క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలని, మైలవరంలో రానున్న రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించనున్నట్లు బాలిరెడ్డి ప్రకటించారు.

అవనిగడ్డ నియోజకవర్గం

అవనిగడ్డ, చల్లపల్లి, కోడూరు, మోపిదేవి, నాగాయలంక, ఘంటసాల

సినిమాలు

చల్లపల్లి: కోమల: ఒక్క క్షణం, కమల్: ఎంసీఏ, శ్రీలక్ష్మి: గృహం, **అవనిగడ్డ:** వెంకటేశ్వర: హలో, రామకృష్ణ: ఎంసీఏ

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: జనవరి 7లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: జనవరి 5లోపు

(జనవరి 4వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

సంక్షిప్త వార్తలు



రికార్డులను పరిశీలిస్తున్న ఎండీవో

విద్యార్థుల సంఖ్య పెంచాలి

నాగాయలంక, జనవరి 4: పాఠశాలల్లో విద్యాప్రమాణాలతోపాటు విద్యార్థుల సంఖ్య పెంచాలని ఎండీవో ఎ.ఎల్.ఆర్.కె. ప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం పర్రచివరలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం సందర్భంగా ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. హాజరుపట్టిని తనిఖీచేశారు. అనంతరం ఎండీవో పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి మరుగుదొడ్లకు డోర్లు ఏర్పాటు చేయాలని హెచ్ఎం ఎస్.రామకృష్ణను ఆదేశించారు.



అలరించిన సంక్రాంతి సంబరాలు

మోపిదేవి, జనవరి 4: సంక్రాంతి సంబరాల్లో భాగంగా గురువారం నాగాయితిప్ప మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. రంగవల్లులు, హరిదాసు సంకీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలతో విద్యార్థుల వేషధారణలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. హెచ్ఎం ఎ.సుజాత పర్యవేక్షించారు.

కరాటేతో స్వీయరక్షణ

మోపిదేవి, జనవరి 4: బాలబాలికలు విద్యార్థి దశ నుంచే కరాటేలో శిక్షణ పొందటం ద్వారా భవిష్యత్‌లో స్వీయరక్షణ పొందుతారని హెచ్ఎం టి.వెంకటేశ్వరరావు చెప్పారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8,9 తరగతుల బాలికలకు కరాటే శిక్షణా తరగతులు పాఠశాలలో ప్రారంభించారు. కరాటే శిక్షకుడు ఈశ్వర్ మాట్లాడుతూ మండలంలోని ఆరు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ప్రతివారం మూడురోజులు బాలికలకు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. వ్యక్తిగత రక్షణలో భాగంగా ఈ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పీడీ ఎ.వి.రమణ, స్టాఫ్ సెక్రటరీ నాగవెంచయ్య, క్లైలా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దార్శనికుడు చంద్రబాబు: మండలి

- జన్మభూమి గ్రామసభల్లో రేషన్ కార్డులు, పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేత



పాపవినాశనం గ్రామసభలో చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేస్తున్న బుద్ధప్రసాద్

ఘంటసాల, జనవరి 4 : దార్శనికుడు సీఎం చంద్రబాబు అని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. పాపవినాశనం పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం జన్మభూమి - మా ఊరు గ్రామసభ జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండలి మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన కృష్ణాడెల్టాను కాపాడిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. విభజనతో డెల్టా ఎడారిగా మారుతున్న తరుణంలో పట్టిసీమ ప్రాజెక్టుతో డెల్టాను పరిరక్షించారన్నారు. ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి సుపరిపాలన అందిస్తున్న చంద్రబాబుకు ప్రజలు అండగా నిలవాలన్నారు. పాపవినాశనంలో ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తామన్నారు. రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను ఆయన పంపిణీ చేశారు.

సర్పంచ్ డొక్కు లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు, జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, ఎంపీపీ సూర్యభవాని, తహసీల్దార్ కె.శివరామకృష్ణారావు, ప్రత్యేకాధికారి నారాయణ, ఎంపీటీసీ సభ్యులు సీతారామరాజు, శ్రీనివాసచక్రవర్తి, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, వేమూరి సాయివెంకటరమణ, బుచ్చి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు పేర్కొన్నారు. లంకపల్లి జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. ఇన్‌చార్జ్ ఎండీవో వి.టి.రామ్‌కుమార్, సర్పంచ్ నాగరాజు, ఎస్సై సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు అనూష్య, రాంబాబు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పాత ఎడ్లంక (అవనిగడ్డ రూరల్), జనవరి 4: ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు అన్నారు. పాత ఎడ్లంక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సైకం బాబూరావు అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ, పేదప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అన్నివర్గాల ప్రజలకు వివిధ రకాల పథకాలు అమలు చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి టి.మోహనరావు, ఎంపీపీ బి.కనకదుర్గ, ఎంపీటీసీ సభ్యులు మురళీకృష్ణ, పిచ్చియ్య, విశ్వనాథపల్లి పాప, కార్యదర్శి వి.శేషగిరిరావు, బచ్చు వెంకటనాథ్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు

పంచాయతీ కార్యాలయం వద్ద డ్వాక్రా మహిళలు, ఐసీడీఎస్ కార్యకర్తలు తీర్చిదిద్దిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. ఈ నెల 10న బహుమతులు అందజేస్తామని ఎండీవో సునీతశర్మ తెలిపారు.

165 మందికి వైద్యపరీక్షలు

పాత ఎడ్లంక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైద్యశిబిరంలో నేత్రవైద్యనిపుణులు పి.మోహనరావు 165 మందిని పరీక్షించి వారిలో 24 మందిని ఐఓఎల్ ఆపరేషన్లకు ఎంపిక చేశారు.

వేతనాలు చెల్లించండి

- అధికారులకు ఉపాధి కూలీల వినతి

నాగాయలంక, జనవరి 4: వేతనాలు చెల్లించాలంటూ పలువురు ఉపాధి కూలీలు అధికారులను కోరారు. గురువారం పర్రచివర, పెదపాలెంలో జన్మభూమి - మా ఊరు గ్రామసభలు జరిగింది. పర్రచివరలో సర్పంచ్ భోగాది రమాదేవి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఉపాధి హామీ ఏపీవో తాతా ముత్యాలు తమ శాఖ పనితీరును వివరిస్తుండగా, గ్రామానికి చెందిన పలువురు ఉపాధి కూలీలు.. పనులు చేసి నెలలు గడిచినా తమకు వేతనాలు అందలేదని ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన ఏపీవో.. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. పీఏసీఎస్ అధ్యక్షుడు భోగాది నరసింహారావు మాట్లాడుతూ కూలీలకు పనిదినాలు పెంచాలని సూచించారు. సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లను అందరూ నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం శాఖలవారీగా పనితీరును ఎండీవో ఎ.ఎల్.ఆర్.కె. ప్రసాద్ సమీక్షించారు. ప్రత్యేకాధికారి ఆర్.విజయకుమార్, ఎంపీపీ గోపాలకృష్ణలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వైస్ ఎంపీపీ మోకా బుచ్చిబాబు, తహసీల్దార్ ఎస్.నరసింహారావు, ఎంపీటీసీ కట్టా సీతామహాలక్ష్మి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెదపాలెంలో సర్పంచ్ నంద్యాల సౌమ్య అధ్యక్షతన జరిగిన గ్రామసభలో మండల ప్రత్యేకాధికారితోపాటు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పర్రచివరలో ఉపాధి పనుల వివరాలు తెలియజేస్తున్న ఏపీవో ముత్యాలు



ప్రజల మధ్యనే కూర్చుని నిరసన తెలుపుతున్న సర్పంచ్ సురేష్

జన్మభూమి కమిటీ మార్పుపై సర్పంచ్ నిరసన

- పాత కమిటీనే కొనసాగించాలని వినతి

పురిటిగడ్డ (చల్లపల్లి), జనవరి 4 : జన్మభూమి కమిటీ మార్పుపై సర్పంచ్ పరుచూరి సురేష్ నిరసన వ్యక్తం చేశారు. గురువారం పురిటిగడ్డలో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు గ్రామసభలో వేదికపై కూర్చోకుండా ప్రజల్లోనే కూర్చుని తన నిరసనను తెలిపారు. పాత జన్మభూమి కమిటీ వల్ల ఎటువంటి వివాదాలు లేవని, ఆ కమిటీని తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేశారు. జన్మభూమి కమిటీ మార్పు విషయం తనకేమాత్రం తెలియదని, కమిటీ కూర్పుపై సంప్రదింపులు లేవని, సాధికార మిత్రల నియామకం కూడా అలాగే జరిగిందని గ్రామసభలో ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వేసిన జన్మభూమి కమిటీలో బీసీలకు, నిమ్మగడ్డ గ్రామస్థులకు ప్రాతినిధ్యం లేదన్నారు. జన్మభూమి కమిటీ మార్పుపై అధికారులను ఆయన ప్రశ్నించగా, గత కమిటీ కాలపరిమితి ముగిసిందని, కొత్త కమిటీ నియామకంపై ప్రభుత్వ జీవోను అధికారులు సర్పంచ్‌కు అందించారు. పాత కమిటీనే కొనసాగించాలని ఎంపీపీ, జడ్పీటీసీలకు సర్పంచ్ వినతిపత్రాలు అందజేశారు. గ్రామంలో మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం వహించారని గ్రామప్రముఖుడు మండవ రామకోటేశ్వరరావు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయమై వెలుగు సిబ్బందిపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చల్లపల్లి - నడకుదురు ఆర్అండ్‌బీ రహదారిని విస్తరించాలని కోరుతూ ప్రజలు సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి పర్యవేక్షణలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. రేషన్‌కార్డులను, చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి పి.సురేష్, ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, ఎండీవో వి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ బి.భిక్షారావు, ఎంపీటీసీ సభ్యుడు గోపాలకృష్ణ, కార్యదర్శి సాంబశివరావు, వీఆర్వో వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

బ్యాంకులు అధిక వడ్డీ వసూలుపై డ్వాక్రా మహిళల ఆందోళన

విశ్వనాథపల్లి (కోడూరు), జనవరి 4: విశ్వనాథపల్లిలో గురువారం జన్మభూమి గ్రామసభలో గలాట జరిగింది. ప్రారంభమైన కొద్దిసేపటికే మహిళలు.. డ్వాక్రా రుణాలపై బ్యాంకర్లు అధిక వడ్డీ వసూలు చేస్తున్నారంటూ అధికారుల దృష్టికి తేవడంతో తహసీల్దార్ కె.వి.నారాయణరెడ్డి వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అదే సమయంలో బీజేపీ నేతలు జోక్యం చేసుకోవటంతో ఎస్సై రంగ ప్రవేశం చేసి వారికి నచ్చజెప్పారు. రుణాల మంజూరు, రైతు రుణమాఫీ, సబ్సిడీ రుణాలు, అర్హులైన వారికి పెన్షన్లు అందటం లేదంటూ కొందరు అధికారులను నిలదీశారు. సమస్యల పరిష్కారానికే జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నామని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించటానికి కృషి చేస్తామని డీఎల్‌పీవో జె.సత్యనారాయణ అన్నారు. అర్జీలను గుర్తించి వారందరికీ ప్రభుత్వ పథకాలు చేరవయ్యేలా కృషి చేస్తానని తెలియజేశారు. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

సర్పంచ్ తోట వెంకటేశ్వరమ్మ,ఎంపీపీ మాచర్ల భీమయ్య, జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, ఎండీవో బి.వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపీవో రవికుమార్, ఎంపీటీసీ సభ్యురాలు తోట వాణి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, డీసీ చైర్మన్ పాలేటి జగన్మోహనరావు, డీసీ వైస్ చైర్మన్ కాగిత రామారావు, ఆయుష్ వైద్య రీజనల్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్, పీహెచ్‌సీ వైద్యాధికారిణి రూబినా ముస్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

కాగా, గ్రామసభ వద్ద విద్యార్థులు నిర్వహించిన తెలుగుతల్లి గేయాలు, నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి.



మహిళలకు నచ్చచెపుతున్న తహసీల్దార్ నారాయణరెడ్డి



చెత్త యాజమాన్యంపై అవగాహన

చల్లపల్లి, జనవరి 4: చెత్త డంపింగ్ యార్డుకే చేరాలని సర్పంచ్ పద్మావతి ఆకాంక్షించారు. గురువారం పంచాయతీ కార్యాలయంవద్ద డస్ట్‌బిన్ల నిర్వహణ, తడి..పొడిచెత్త యాజమాన్యంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఘన వ్యర్థ పదార్థాల నుంచి సంపద తయారీపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యదర్శి ప్రసాద్, పవన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై కేసు ఎందుకు నమోదు చేయలేదు?



మోపిదేవిలంకలో అధికారులను మందలిస్తున్న బుద్ధప్రసాద్



నాగాయితిప్పలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

- అసంపూర్తిగా మరుగుదొడ్ల నిర్మాణాలు
- అధికారులపై బుద్ధప్రసాద్ ఆగ్రహం
- ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తారా అంటూ మండిపాటు
- బాధ్యులపై కలెక్టర్‌కు నివేదిక పంపాలని ప్రత్యేకాధికారికి ఆదేశం

మోపిదేవిలంక (మోపిదేవి), జనవరి 4 : నాలుగు నెలల క్రితం గ్రామానికి విచ్చేసి స్వయంగా మరుగుదొడ్ల విషయాన్ని పరిశీలించమని ఆదేశించినా.. నిర్మాణాలను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్‌పై ఎందుకు కేసు నమోదు చేయలేదంటూ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మోపిదేవిలంకలో జన్మభూమి గ్రామసభ జరిగింది. మండల ప్రత్యేకాధికారి ఎస్.సలీమ్ ఆయా శాఖల వారీగా చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వినిపించారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ కృష్ణలో భాగంగా సంపూర్ణ పారిశుధ్యంపై ప్రత్యేకాధికారి సందేశం వినిపించారు. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన సందర్భంలో శ్మశాన వాటికల అభివృద్ధి, వ్యక్తిగత మరుగుదొడ్లు అసంపూర్తిగా వదిలివేయటంపై గ్రామస్తులు విన్నవించినట్లు ప్రత్యేకాధికారి చెప్పారు. మరుగుదొడ్లు అసంపూర్తిగా ఉండడంతో మూడు సంవత్సరాలుగా నానా అవస్థలు పడుతున్న విషయాన్ని పలువురు మహిళలు బుద్ధప్రసాద్ దృష్టికి తీసుకొచ్చారు.

ప్రభుత్వం నిధులు మంజూరు చేసి మరుగుదొడ్లు నిర్మించుకోమని చెబుతుండగా, కాగితాల్లో మాత్రం సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా ప్రకటించి క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తారా? అంటూ మండలస్థాయి అధికారులపై బుద్ధప్రసాద్ మండిపడ్డారు. నాలుగు నెలల క్రితం స్వయంగా మరుగుదొడ్ల విషయాన్ని పరిశీలించమని ఆదేశించినా కనీసం ఏం చర్యలు తీసుకున్నారో కూడా సమాధానం చెప్పలేదంటూ అసహనం వ్యక్తం చేశారు. ఇందుకు బాధ్యులను గుర్తించి వారిపై వెంటనే కలెక్టర్‌కు నివేదిక పంపించాలంటూ ప్రత్యేకాధికారిని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై వెంటనే వేటు వేయాలని స్వయంగా కలెక్టర్‌కు చెబుతానని హెచ్చరించారు. అసంపూర్తిగా మరుగుదొడ్లు వదిలేసిన కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాల్సిందిగా ఎస్సై నాగేంద్రంకు బుద్ధప్రసాద్ సూచించారు.

దీనిలో భాగంగా పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాలను బుద్ధప్రసాద్ పరిశీలించారు. సర్పంచ్ తురకా మంగమ్మ, ఎండీవో స్వర్ణభారతి, తహసీల్దార్ జె.విమలకుమారి, నడకుదుటి జనార్ధనరావు, రావి నాగేశ్వరరావు, కోనేరు వెంకట బసవసుబ్బారావు, మురాల సుబ్బారావు, ఎంఈవో కె.రాజకుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ..

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు సత్వరం పరిష్కారమయ్యేందుకు ప్రభుత్వం జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఉమామహేశ్వర రావు చెప్పారు. నాగాయితిప్పలో సర్పంచ్ వేములపల్లి రవిచంద్ర అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ, మండల స్థాయి అధికారులు గ్రామసభలకు వస్తున్నారని, సమస్యలను అర్జీల రూపంలో అందజేసి పరిష్కరించుకోవాలన్నారు. బాతుల్లంక రహదారిని అభివృద్ధిని చేయాలని పలువురు గ్రామస్థులు అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఐదు డ్వాక్రా సంఘాలకు రూ.18 లక్షలు లింకేజీ రుణాల చెక్కులను ప్రత్యేకాధికారి అందజేశారు. మండల ప్రత్యేకాధికారి ఎస్.సలీమ్, ఏపీఎం బి.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల మనోభావాలకనుగుణంగా పూజలు చేయాలి

మోపిదేవి, జనవరి 4: దేవాలయాల్లో భక్తుల మనోభావాలకనుగుణంగా పూజా కార్యక్రమాలు నిర్వహించాలని బీజేపీ సీనియర్ నాయకులు చిరువోలు బుచ్చిరాజు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో అభిషేకాలు రెండుచోట్ల నిర్వహించటం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. కాలసర్ప దోష నివారణార్థం నాగశిల ప్రతిష్ఠ టిక్కెట్ ధర రూ.5116 నుంచి రూ.25 వేలకు పెంచటాన్ని ఆయన తప్పు పట్టారు. ఈ విషయమై ఈవో శారదాకుమారి, ప్రధాన అర్చకుడు బుద్ధ పవన్‌కుమార శర్మలు మాట్లాడుతూ, నిత్యం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటున్నందున ఉన్నతాధికారులు, అర్చక బృందం సూచనల మేరకు అభిషేకాలను రెండు ప్రదేశాల్లో నిర్వహిస్తున్నామన్నారు. నాగశిల ప్రతిష్ఠలు భక్తుల అభీష్టం మేరకు నిర్ణీత ధర నిర్ణయించి దేవస్థానం కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం నిలిచింది!

పాతఎడ్లంక(అవనిగడ్డ రూరల్), జనవరి 4 : పాత ఎడ్లంకలో జరిగిన జన్మభూమి గ్రామసభలో భాగంగా గురువారం ఎండీవో సునీతాశర్మ ఆధ్వర్యంలో 'చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం నిలిచింది' అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు దోవా పిచ్చియ్య ఆధ్వర్యంలో గ్రామంలో 97 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించటంతో ఓడీఎఫ్ గ్రామంగా పాత ఎడ్లంకను ప్రకటించారు. ఈ నేపథ్యంలో అధికారులు.. విద్యార్థులు, ఉద్యోగులతో కలసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.



చెంబు చూపిస్తూ నినాదాలు చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

బహిరంగ మలవిసర్జన విడనాడండి

అవనిగడ్డ, జనవరి 4 : బహిరంగ మలవిసర్జన రహితప్రాంతంగా నియోజకవర్గ కేంద్రమైన అవనిగడ్డను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ భోగాది సుబ్రహ్మణ్యేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వంతెన సెంటర్‌లో మానవహారం నిర్వహించి బహిరంగ మలవిసర్జన విడనాడాలంటూ నినాదాలు చేశారు. జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ సనకా నాగమునేశ్వరరావు ఆధ్వర్యంలో ఆత్మగౌరవ దీక్షల ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎం పద్మారాణి పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

— మంచు కురిసే వేళలో..! —

నాగాయలంక/అవనిగడ్డ, జనవరి 4: నాగాయలంక, అవనిగడ్డ మండలాల్లో గురువారం పొగమంచు దట్టంగా పట్టడంతో చలి వాతావరణం నెలకొంది. ప్రధాన రహదారుల్లో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామాల్లో పొగమంచు 10 గంటల వరకు వీడకపోవటంతో ప్రజలు కొంత ఇబ్బంది పడ్డారు. ఏ ప్రాంతంలో చూసినా మంచుతెరలు దర్శనమిచ్చాయి. ఉదయపు నడకమిత్ర మండలి సభ్యులు మంచు కారణంగా ఉదయపు నడకకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఆకాశాన్ని మంచుతెరలు కమ్మేయడంతో మంచు దుప్పటి కప్పుకున్నట్లుగా గ్రామాలు తయారయ్యాయి.





సంక్షిప్త వార్తలు

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

ఘంటసాల, జనవరి 4: గ్రామాల్లో ఎక్కడైనా పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సత్యనారాయణ హెచ్చరించారు. గురువారం ఘంటసాలలో విద్యార్థులతో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, తెలుగువారి అతిపెద్ద పండుగైన సంక్రాంతిని కుటుంబసమేతంగా ఆనందంగా జరుపుకోవాలన్నారు. వ్యసనాలబారిన పడి తమ కుటుంబాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవటంతోపాటు జైలు శిక్ష, జరిమానా కూడా విధించటం జరుగుతుందన్నారు. అసాంఘికశక్తుల సమాచారాన్ని అందించినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ ర్యాలీలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ హాస్టల్ ఏర్పాటు

పాతఎడ్లంక(అవనిగడ్డ రూరల్), జనవరి 4: పాతఎడ్లంకలో వలస కూలీల పిల్లల కోసం సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఈవో ఎన్.శివ శంకరరావు వెల్లడించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొదటివిడతగా 50 మంది విద్యార్థులకు హాస్టల్‌లో వసతి కల్పించనున్నట్లు చెప్పారు. యూపీ పాఠశాలలో రత్న జ్యోతి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉదయం టిఫిన్, పాలు, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. జిల్లాలో 41 సీజనల్ హాస్టల్స్ పనిచేస్తున్నాయన్నారు. అవనిగడ్డ మండలంలో పాతఎడ్లంక, కోడూరు, నాగాయలంక, కృత్తివెన్ను, మచిలీపట్నం, చాట్రాయి, జి.కొండూరు, కంచికచర్ల, జగ్గయ్యపేటల్లో సీజనల్ హాస్టల్స్ పనిచేస్తున్నాయని చెప్పారు. వలస కూలీల పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించటానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఖో-ఖో విజేతలకు అభినందనలు

లింగారెడ్డిపాలెం (కోడూరు), జనవరి 4 : అవనిగడ్డ డిగ్రీ కళాశాల మైదానంలో డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో జరిగిన 81వ గ్రిగ్ మెమోరియల్ పోటీల్లో ఖో-ఖోలో జూనియర్స్ విభాగంలో లింగారెడ్డిపాలెం పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి విన్నర్స్‌గా నిలిచారు. 100, 200, 400 మీటర్ల పరుగుపందెంలో వెండి పతకాలు సాధించారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో విజేతలను హెచ్‌ఎం కె.అనురాధ, పీఈటీ బి.పి.ఎల్.ప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు.







ప్రసంగ సారాంశాన్ని రాసుకుంట్ను రైతులు



● ఆవు పేడలో పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు
● జెర్సీ జాతి ఆవు ప్రమాదకర జంతువు
● బయోలను ప్రోత్సహిస్తున్న శాస్త్రవేత్తలు
● ప్రకృతి సేద్యం సృష్టికర్త సుభాష్ పాలేకర్

దేశీయ ఆవులే మేలు

అపోహలొద్దు..



జీరో బేస్డ్ వ్యవసాయానికి మారిన మొదటి రెండేళ్లు దిగుబడి తగ్గుతుందన్నది కేవలం ఆపోహ మాత్రమే. నేను ఏడేళ్లుగా ప్రకృతి సేద్యం చేస్తున్నా. గిరిజన ప్రాంత్రం మర్రిపాకలో 45 ఎకరాలు ఈ పద్ధతిలో 36 రకాల కూరగాయలు పండిస్తునా. పెద్ద పెద్ద కమతాలలో కాకుండా మొదట ఓ అరెకరంలో ప్రయత్నిస్తే మంచిది. అందుకే ముందు శిక్షణా తరగతులు అవసరం. అదేవిధంగా ప్రభుత్వం ప్రకృతి సేద్యం చేసే కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వటం, దేశీయ ఆవులు సబ్సిడీపై ఇవ్వటం వంటి కార్యక్రమాలు చెపట్టాలి. **- పవన్‌కుమార్, స్వాధికార స్వచ్ఛంద సంస్థ స్థాపకుడు**

దాడి చేస్తారేమో అని బయపడ్డా..



ఆర్ధశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తిచేసిన తరువాత రసాయన ఎరువుల వాడకం తగ్గించి వర్మికంపోస్టును ప్రమోట్ చేసి మా సొంత జిల్లా చిత్తురులో విజయవంతం అయ్యా. ఈ విధానాన్ని సీమలోని జిలాల్లో విస్తరిద్దామనకున్నా. తిరుపతిలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేశా. శిక్షణా తరగతులు అనంతరం వ్యవసాయ కళాశాలలోని విద్యార్థులు శాస్త్రవేత్తలు ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయమన్నారు. ఆ సమయంలో విద్యార్థులు దాడి చేస్తారేమో బయపడ్డా. ఆ సమయంలో పాలేకర్ శాస్త్రవేత్తల అనుమానాలు నివృత్తం చేశారు. ఆయన ప్రశ్నలకు మాత్రం శాస్త్రవేత్తల వద్ద సమాధానాలు దొరకటం లేదు. **- డాక్టర్ కె.గంగాధర్, చిత్తూరు**

గుంటూరు, జనవరి 4, (ఆంధ్రజ్యోతి): దేశీయ ఆవుల్లోనే పంటకు మేలు చేసే పేడ, మూత్రం ఉంటాయని పెట్టుబడి లేని ప్రకృతి సేద్యం సృష్టికర్త సుభాష్ పాలేకర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురు గురువారం ఐదవ రోజు ప్రకృతి సేద్యంపై శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆవు పేడలో పంటలకు మేలు చేసే కోట్ల సూక్ష్మ జీవులు ఉన్నాయన్నారు. పాశ్చాత్య దేశాల నుంచి దిగుమతి చేసుకున్న జెర్సీ ఆవులు జాతి ఆవులు కాదన్నారు. అది ఒక విష జంతువు అని చెప్పారు. ప్రపంచంలో ఎవరైన జెర్సీ జాతిని ఆవుగా రుజువు చేయాలని పాలేకర్ సవాల్ విసిరారు. మన ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు జెర్సీ ఆవులను ప్రోత్సహిస్తూ, సబ్సిడీలు ఇస్తున్నట్లు తెలిపారు. జెర్సీ జాతి మూత్రం, పేడలో మొక్కలకు పనికి వచ్చే పోషక పదార్థాలు లేవన్నారు.

రైతులు ఎకరానికి పది కిలోల ఆవు పేడను మూత్రంతో కలిపి వేయాలని సూచించారు. ప్రస్తుతం రైతులు ఉపయోగిస్తున్న ఎరువులు, పురుగు మందులు పంటలకు మేలు చేయవన్నారు. శక్తివంతమైన ఎరువులు, పురుగు మందులను భూమిపై వేయడం వలన మట్టిలో ఉండే మొక్కలకు మేలు చేసే వివిధ రకాల సూక్ష్మ జీవులు, పోషక పదార్ధాలు నశిస్తాయని సుభాష్ ఫాలేకర్ ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు సేంద్రియ, బయో ఎరువులు వేయడం మంచిదని సూచిస్తూ శాస్త్రవేత్తలు ప్రభుత్వాలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. బయోలు, సేంద్రియాలకు రూ.కోట్లలో ప్రభుత్వాలు సబ్సిడీలు ఇస్తున్నారు. అయినా వ్యవసాయ ఉత్పత్తులు ఎందుకు పెరగటం లేదని ప్రశ్నించారు. శాస్త్రవేత్తల పరిశోధనలతో రైతులు ఎందుకు లబ్ధి పొందలేదన్నారు. బయోలు, సేంద్రీయ ఎరువుల కంటే అపరాల పిండిలో ఎక్కువ పదార్థాలు ఉన్నట్లు చెప్పారు.



పాలేకర్‌ను సత్కరిస్తున్న కృష్ణా జడ్పీ మాజీ చైర్మన్ కడియాల రాఘవరావు

పాలేకర్ విధానాలే శరణ్యం...

రైతులకు సుభాష్ పాలేకర్ విధానాలే మంచిదని కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కడియాల రాఘురావు సూచించారు. ఐదేళ్ల క్రితం కృష్ణా జిల్లాలో మొదటిగా నిర్వహించిన శిక్షణా తరగతులు దశల వారిగా రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు విస్తరించినట్లు చెప్పారు. యడ్లపాడుకు చెందిన ప్రాకృతిక రైతు పోపూరి రామారావు మాట్లాడుతూ ప్రకృతి సేద్యం వలన ప్రజలకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందన్నారు. వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరి జవహర్ లాల్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దటానికే ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జెసి-2 ముంగా వెంకటేశ్వరరావు, హోం సైన్స్ డీన్‌డాక్టర్ నీరజ, వ్యవసాయ శాఖ డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం జిల్లా అధికారి రామ్మోహన్ తదితరులు ప్రసంగించారు.



బృంద చర్చల్లో పాల్గొన్న యువతీయువకులు



ప్రకృతి సేద్యంతో పండిన ఉత్పత్తుల గురించి వివరిస్తున్న సిబ్బంది



పారిశుధ్య సిబ్బంది..

మెరుగైన సేవలు..

శిక్షణ తరగతులు జరిగే ప్రాంతంలో కాజ పంచాయతీ, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, జీరో బడ్జెట్‌కు చెందిన 200 మంది వాలంటీర్లు మెరుగైన సేవలు అందిస్తున్నారు. గుంటూరు డివిజన్ డీఎల్‌పీవో సుబ్రహ్మణ్యం సిబ్బందికి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. వ్యవసాయ శాఖ డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం జిల్లా అధికారి రామ్మోహన్‌లు గ్రౌండ్‌లో భోజనం, అల్పాహార పంపిణీ వద్ద బాధ్యతలు తీసుకున్నారు. వీరికి జేసీ-2 ముంగా వెంకటేశ్వరరావు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తున్నారు. గురువారం ఉదయం సుమారు 200 మందికి అల్పాహారం తగ్గింది. వెంటనే అధికారులంతా అక్కడే ఉండి అరగంటలో అల్పాహారం తయారు చేయించి సమస్యను పరిష్కరించారు. సుమారు 10 కౌంటర్లు ఏర్పాటు చేసి మినరల్ వాటర్‌ను ఎప్పటికప్పుడు పంపిణీ చేస్తున్నారు. సుమారు 8వేల మంది శిక్షణలో పాల్గొన్నారు.



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న హరిజవహర్‌లాల్, ముంగా వెంకటేశ్వరరావు

ప్రజాసంక్షేమమే టీడీపీ లక్ష్యం

● నదుల అనుసంధానం సీఎం చంద్రబాబు ఘనతే
● జన్మభూమి సభలో మంత్రి నారా లోకేష్


డ్వాక్రా మహిళలకు చెక్కును అందిస్తున్న మంత్రి నారా లోకేష్, చిత్రంలో మంత్రి ప్రత్తిపాటి, ఎమ్మెల్యే ఆలపాటి, ఎమ్మెల్సీ రామకృష్ణ తదితరులు

అత్తోట (కొల్లిపర), జనవరి 4 : గ్రామాభివృద్ధి... ప్రజాసంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. మండల పరిధిలోని అత్తోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్ని ప్రసంగించారు. సభకు తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ 1100 కాల్ సెంటర్ ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రమన్నారు. ఇటీవల రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన బాగున్నట్లు కితాబు ఇచ్చారన్నారు. 2016లో రాష్ట్ర విభజన జరిగి మనకు రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్‌తో బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి ఉంటానికి ఇల్లుగాని. సీఎం కార్యాలయంగాని లేకపోవడంతో బస్సులో నుంచే పరిపాలన సాగించిన నేత చంద్రబాబు అన్నారు. ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను మరువలేదన్నారు. రైతులకు రుణాలు మాఫీ చేసారని, అత్తోట గ్రామంలోనే 1,824 మంది రైతులకు రూ.4.12కోట్ల రుణాలు మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. డ్వాక్రా మహిళలు ఒక్కొక్కరికి ఇప్పటికే రూ.6వేలు వారి ఖాతాలో జమచేసినట్లు చెప్పారు. మరో రూ.4వేలు కూడా త్వరలోనే వారి ఖాతాల్లో వేయడం జరుగుతుందన్నారు. చంద్రబాబు పరిపాలన వచ్చిన తర్వాత 24 గంటలు విద్యుత్‌ను అందిస్తున్నట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏడుపదుల వయస్సు దగ్గరైన నాన్న పని వేగాన్ని అందుకోవడం తనతో పాటు మంత్రులకు కూడా కష్టంగా ఉందన్నారు. గోదావరి జలాలను పట్టిసీమ ద్వారా అందించి రైతులకు మేలు చేసినట్లు తెలిపారు. గతంలో 36శాతం మరుగుదొడ్లు ఉంటే అది నేడు 86శాతానికి పెంచి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా చేశామన్నారు. నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు చేయించటానికి జిల్లా కలెక్టర్ కోనా శశిధర్ కంకణం కట్టుకున్నారన్నారు. 2018 జూన్ నాటికి అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీలకు పదిస్టార్ రేటింగ్‌లు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇంటర్‌నెట్ ప్రతి వారికి అందుబాటులో ఉండే విధంగా కేవలం రూ.149 రూపాయలకే ఫైబర్‌నెట్ ఏర్పాటు చేసి 250 ఛానల్స్‌ను వినియోగించుకునే విధంగా చేయబోతున్నట్లు చెప్పారు. అత్తోటలో 5.74 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9కిలో మీటర్లు మురుగు కాల్వలు పూర్తి చేయడం జరిగిందన్నారు. జన్మభూమి కార్యక్రమంలో రాష్ట్రంలో అరకోటి ఫించన్లు ఇవ్వటానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారన్నారు. తాగునీరు అందించేందుకు రూ.40కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పడుతున్న శ్రమ కష్టాన్ని గుర్తించి వచ్చే ఎన్నికల్లో ఓటును కానుకగా అందజేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. అనంతరం రూ.2.74లక్షల ఉపకారవేతనాలు, రూ.కోటి 20లక్షలు వడ్డీలేని రుణాలు, మైనార్టీలు సంబంధించి వివాహం చేసుకున్న వ్యక్తికి రూ.50వేల అందజేశారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ భవన నిర్మాణానికి తెనాలి జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి శ్రావణకుమార్ రూ.లక్ష చెక్కును లోకేష్‌కు అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేశారు. కార్యక్రమంలో మంత్రులు నక్కా ఆనందబాబు, ప్రత్తిపాటి పుల్లారావు, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ ముమ్మనేని, ఎమ్మెల్సీ రామకృష్ణ, జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్, కలెక్టర్ కోనా శశిధర్, రూరల్ ఎస్పీ వెంకటప్పలనాయుడు, సర్పంచ్ డానియేల్, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆళ్ళ వీరారెడ్డి, వేమూరు డీసీ చైర్మన్ కొల్లి రాఘవరెడ్డి, అత్తోట సొసైటీ అధ్యక్షుడు కొఠారు వరప్రసాద్, ఉపసర్పంచ్ సోమయ్య, అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి జీవన వారసత్వ సంబరాలు

● ముస్తాబవుతున్న అమరావతి

అమరావతి, జనవరి 4: ప్రపంచ వారసత్వ కేంద్రంగా గుర్తింపు పొందిన అమరావతిలో ఈనెల 6వ తేదీ నుంచి 15వరకు సంక్రాంతి జీవన వారసత్వ సంబరాలు-2018 జరగనున్నాయి. వారసత్వ అభివృద్ధి సలహాదారు గల్లా అమరేశ్వర్ పర్యవేక్షణలో జరిగే కార్యక్రమాలు ప్రారంభం రోజున ఎమ్మెల్యే శ్రీధర్‌తో పాటు స్కూల్ ఆఫ్ ప్లానింగ్ మరియు ఆర్కిటెక్చర్ డైరెక్టర్ డాక్టర్ మీనాక్షీ జైన్ పాల్గొంటున్నారు. హస్తకళా వస్తు ప్రదర్శన కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ, ఏపీ సృజనాత్మకత మరియు సంస్కృతి కమిషన్, అంతర్జాతీయ ఇన్‌క్లూజివ్ పురావస్తుశాల సంయుక్త ఆధ్వర్యంలో సంబరాలు జరుగుతున్నాయి.

చిన వెంకన్న ట్రస్ట్‌కు కూరగాయల వితరణ



ద్వారకా తిరుమల, జనవరి 4: దాతల సహకారంతో అన్నదాన ట్రస్టుకు అందించే విరాళాలతో మరింత మంది భక్తులకు సంపూర్ణమైన ఉచిత అన్నదాన ప్రసాదం అందజేస్తామని ఆలయ ఈవో వేండ్ర త్రినాథరావు తెలిపారు. గుంటూరుకు చెందిన శ్రీలక్ష్మీ బాలాజీ స్వీట్స్, బేకరీ యజమాని కనపర్తి ప్రసాద్ పశ్చిమగోదావరి జిల్లా ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి అన్నదాన ట్రస్టుకు రెండు టన్నుల కూరగాయలను గురువారం అందించారన్నారు. కృష్ణా జిల్లా హనుమాన్‌జంక్షన్‌కు చెందిన దీనవల్లి వెంకట రామయ్య పశ్చిమగోదావరి జిల్లా ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి అన్నదాన ట్రస్టుకు టన్ను కూరగాయలను గురువారం అందజేశారన్నారు. దాతలకు స్వామివారి అంతరాలయ దర్శనం, ఉచిత అన్నదాన ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో అన్నదాన సిబ్బంది పాల్గొన్నారు.



ఈ విరాళం ఉడుత సాయమే..

● సైనికుల సేవలు ఎనలేనివి ● వారి సంక్షేమానికి రూ.5 లక్షల విరాళం ● ఉదారత చాటుకున్న విలువిద్య క్రీడాకారిణి జ్యోతి సురేఖ



తాడేపల్లి, జనవరి 4: చిన్నతనం నుంచి ఎంతో కష్టపడి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విలువిద్యలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి అర్జున అవార్డు సాధించిన వెన్నెం జ్యోతిసురేఖ తన ఉదారతను చాటుకున్నారు. అర్జున అవార్డు ద్వారా వచ్చిన రూ.5లక్షలను భారత సైనిక సంక్షేమానికి విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని త్వరలో ప్రధానమంత్రికి అందజేస్తానని చెప్పారు. సైనికులు మన కోసం ప్రాణాలను లెక్కచేయకుండా ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయక దేశం కోసం కుటుంబాలను సైతం వదలి విధి నిర్వహణలో అసువులు బాస్తున్నారని జ్యోతి సురేఖ తెలిపారు. ఆ సేవల వల్లే మనం ఇలా వుండగలుగుతున్నామని వారి సంక్షేమం కోసం ఈ విరాళాన్ని ఇస్తున్నానని ఆమె ఆంధ్రజ్యోతికి చెప్పారు. ఈ నగదు అమర సైనిక కుటుంబాలకు వేన్నీళ్లకు చన్నీళ్లు తోడన్నట్టుగా ఉడత సాయంగా ఉపయోగపడతాయన్నారు. వచ్చే మొత్తంలో కొంత మేరకైనా సాయం చేయాలనే సామాజిక కార్యక్రమాలు కూడా చేయాలనే ఉద్దేశం ఉందన్నారు. వరల్డ్ చాంపియన్‌గా నిలవాలని తన లక్ష్యమని అందుకు కఠోర సాధన చేస్తున్నానన్నారు. కోచింగ్‌కు శుక్రవారం ఇటలీ వెళ్తున్నట్టు ఆమె చెప్పారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తి చేసి ఎంబీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న జ్యోతిసురేఖ ఇటీవల ఢాకాలో జరిగిన ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో టీం విభాగంలో పసిడి పతకం, వ్యక్తిగత విభాగంలో కాంస్యం, మిక్స్‌డ్ విభాగంలో రజత పతకాలు సాధించడమే కాక మెక్సికోలో నిర్వహించిన ప్రపంచ ఆర్చరీ చాంపియన్‌షిప్ టీం విభాగంలో రజత పతకాన్ని సాధించింది.

2017 తనకు మరపురాని సంవత్సరమని రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ చేతుల మీదుగా అర్జున అవార్డును అందుకోవడం మరువలేనిదని ఆమె వ్యాఖ్యానించారు. క్రికెట్, షటిల్ వంటి క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహం ఇతర క్రీడలకు ఉండటం లేదనేది బహిరంగ రహస్యమే. ఇటీవల ప్రపంచ ఆర్చరీలో దేశం తరపున రజతం సాధించి తెచ్చిన సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో ఆమెకు స్వాగతం పలికేందుకు కేవలం కొద్ది మంది తప్ప సంబంధిత అధికారులు కూడా అక్కడకు రాకపోవడంపై గతంలో విమర్శలు కూడా వచ్చాయి.

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘ డైరీ ఆవిష్కరణ


డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి లోకేష్

తెనాలి అర్బన్, జనవరి 4 : రాష్ట్ర తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్‌ను పంచాయతీరాజ్ శాఖమంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. గురువారం అత్తోట వచ్చిన ఆయనను కలిసిన సంఘ నాయకులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేశారు. సీపీఎస్ రద్దుపై కూడా దృష్టి సారించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగండ్ల శేషగిరిరావు, ఆర్థిక కార్యదర్శి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

అశ్వమేధ యాగ కలశ యాత్రకు ఆహ్వానం

మంగళగిరి, జనవరి 4: మంగళగిరి ఎన్నారై వైద్యకళాశాల ఆవరణలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న అశ్వమేధ మహాయజ్ఞాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న కలశయాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరుతూ గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో మహిళలు పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ ఆహ్వానాలను అందజేశారు. స్థానిక శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం వద్ద నుంచి మహిళా భక్తులు యాగం తాలూకు ఆహ్వానాలతో నాలుగు బృందాలుగా విడిపోయి పట్టణంలోని వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్లు పెట్టి ఆహ్వాన పత్రికలను అందజేశారు. పట్టణంలో కలశయాత్ర శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం కానుందని నిర్వాహకులు తెలిపారు.


ఆహ్వాన పత్రికలను పంపిణీ చేస్తున్న మహిళలు

వార్తలు



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న స్టేట్ ఎడిటర్ పి.లోకేశ్వరి

జిల్లా గెజిటర్ల శాఖ కార్యాలయం ప్రారంభం

కబేళా, జనవరి 4: నూతన రాజధానిగా అమరావతి నగరం అభివృద్ధి చెందుతుండటంతో హైదరాబాద్‌లోని అనేక శాఖలు, నగరానికి తరలివస్తున్నాయి. గురువారం జిల్లా గెజిటర్ల శాఖ కార్యాలయం ఊర్మిళానగర్‌లో ప్రారంభమైంది. జిల్లా గెజిటర్ల శాఖ స్టేట్ ఎడిటర్ పి.లోకేశ్వరి ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవ సమాజానికి చరిత్ర గురించి తెలియజేయటానికి జిల్లా గెజిటర్ల శాఖ ఉంది. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి చరిత్రను క్రోడీకరించి, రీసెర్చ్ చేస్తున్నామన్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నగరానికి తరలిరావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సత్య నారాయణ, రీసెర్చ్ అసిస్టెంట్ అన్నపూర్ణ, క్లర్కులు, అటెండర్లు హాజరయ్యారు.

గ్లోబల్ శాటిలైట్ ఫోన్ సర్వీస్ విస్తరణ

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): గ్లోబల్ శాటిలైట్ ఫోన్ సర్వీస్‌ను విస్తరించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని బీఎస్ఎన్ఎల్ సీజీఎం ఏపీ రావు చెప్పారు. గురువారం విజయవాడలోని బీఎస్ఎన్ఎల్ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఎస్ఎన్ఎల్ అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్లోబల్ శాటిలైట్ ఫోన్ సర్వీస్ (జీఎస్‌పీఎస్) ద్వారా ప్రపంచంలోని ఏ మూల నుంచైనా వాయిస్ కాల్స్, మెస్సేజ్‌ల సౌకర్యాన్ని పొందవచ్చని అన్నారు. దీనిని త్వరలో విస్తరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు 6,14,780 ల్యాండ్ లైన్లు, 2,14,497 బ్రాడ్ బ్యాండ్ల కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ ఉత్తమ వైఫై సంస్థగా గుర్తింపు పొందిందని తెలిపారు.

15 నుంచి ముస్లిం గౌరవ యాత్ర

గాంధీనగర్, జనవరి 4: రాష్ట్రంలో ఉన్న ముస్లింలంతా ఐక్యంగా ఉండి, రాజకీయ శక్తిగా ఎదగటానికి జనవరి 15నుంచి ముస్లింల ఆత్మగౌరవ చైతన్య యాత్రను చేపట్టనున్నట్టు ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు షేక్ జలీల్ తెలిపారు. గాంధీనగర్‌లో తమ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో జలీల్ మాట్లాడుతూ 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించి, అసెంబ్లీ స్థానాలను 225కు పెంచాలని, ముస్లింలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ముస్లిం ఐక్యవేదిక నాయకులు ఎస్‌కెషాజా, ఎస్‌కె రషీద్ పాల్గొన్నారు.

జ్ఞాననేత్రమే.. ఆసరా

» చేతి వేళ్లతో బ్రెయిలీ లిపిని తాకుతూ, వివరాలు చెప్పే పరిజ్ఞానం

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): బహిరంగంగా లోకాన్ని చూడలేరు.. జ్ఞాన నేత్రం ఆసరాతో అంతర్లోకాలను సైతం చూడగలుగుతున్నారు. చేతి వేళ్లతో ప్రత్యేక బ్రెయిలీ లిపిని తాకుతూ ఏ విషయాన్నైనా ఇట్టే చెప్పేయగలుగుతున్నారు. బ్రెయిలీ దినోత్సవం సందర్భంగా విజయవాడ ఎంబీవీకేలో జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నం బీచ్‌రోడ్డులో ఉన్న ఏకైక దివ్యాంగుల బాలికల పాఠశాలకు చెందిన కృష్ణవేణి, ఆ స్కూల్ ఉపాధ్యాయుడు తిరుమల ప్రసాద్ (దివ్యాంగుడు)లు అంధులకు అవగాహన కల్పించేందుకు ప్రదర్శన ఏర్పాటు చేశారు. బ్రెయిలీ లిపితో ఏ విషయాన్నయినా చక్కగా చదువుకోవచ్చని ఆ స్కూల్లో పదో తరగతి చదువుతున్న బి.కృష్ణవేణి చెప్పారు. ఏపీ మ్యాప్‌లోని జిల్లాలు, మానవ శరీరంలోని అవయవాలను విపులంగా వివరించారు. జ్ఞాన నేత్రం తెరచి, చేతి వేళ్లతో బ్రెయిలీ లిపిని తాకుతూ ఎన్ని పేజీలయినా చదవవచ్చని ఆమె తెలిపారు. పక్కనే ఉన్న ఉపాధ్యాయుడు తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ, డిజిటల్ యాక్సస్ బుల్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్ (డైసీ) ద్వారా కావాల్సిన సమాచారాన్ని చెవులతో వినవచ్చునని, కమాండింగ్‌లు కూడా వినపడతాయని తెలిపారు. ఇదే తీరులో ప్రత్యేకమైన బ్రెయిలీ టైప్ మిషన్, ల్యాప్‌టాప్‌లను కూడా దివ్యాంగులు ఎలా ఆపరేట్ చేయవచ్చునో తెలిపారు.



బ్రెయిలీ లిపితో మనిషిలోని అవయవాల తీరును వివరిస్తున్న కృష్ణవేణి

దివ్యాంగురాలినన్న బాధ లేదు

కృష్ణవేణి దివ్యాంగురాలైనా చదువులో అందవేసిన చేయి. తాను దివ్యాంగురాలునని ఏమాత్రం బాధలేదని, నాకు బ్రెయిలీ లిపి వరంగా ఉందని, ఇంట్లో కూడా అందరు తనను బాగా చూసుకుంటారని 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు. చెల్లెలు ఏడో తరగతి, తమ్ముడు ఐదో తరగతి చదువుతున్నారు. నాన్న, అమ్మ ఉన్నారు. మంచి ఉపాధ్యాయులు ఉన్నారు, చిన్నప్పుడే రెండు కళ్లకు చూపు లేదు. వైద్యులకు చూపించినా ఫలితం లేకపోయింది. ఏమాత్రం దిగులు పడకుండా, చదువుకోమని నన్ను అందరు ప్రోత్సహించారని చెప్పింది. ప్రత్యేక టైప్ మిషన్ 36,000, డైసీ 7000. ల్యాప్ టాప్ అంధులకు చాలా ఉపయోగమని కృష్ణవేణి వివరించింది. బ్రెయిలీ జయంతి సందర్భంగా వేదికపై జరిగిన సభలో విజయవాడ విజయమేరీ అంధుల పాఠశాల విద్యార్థిని చాతుర్య బ్రెయిలీ లిపిలో ఉన్న బ్రెయిలీ చరిత్రను నాన్‌స్టాప్‌గా చదవడం ఆకట్టుకుంది.



విజయవాడ ఎంబీవీకేలో గురువారం జరిగిన అధికారిక కార్యక్రమంలో దివ్యాంగ బాలికలు కూచిపూడి, జానపద నృత్యాలను చేసి అలరించారు

జగన్ పాదయాత్ర అట్టర్ ఫ్లాప్

» వైసీపీ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి

» టీడీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి పి.అనురాధ

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): జగన్ పాదయాత్ర ఎందుకు అట్టర్ ప్లాప్ అయిందో వైసీపీ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రతి విషయానికి మంత్రి లోకేష్‌ను నిందిస్తూ మాట్లాడడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని టీడీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి పంచుమర్తి అనురాధ అన్నారు. విజయవాడలోని టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని తెలుసుకున్న వైసీపీ నాయకులు పిచ్చిపట్టి మాట్లాడుతున్నారన్నారు. ప్రతిపక్ష నాయకుడు జగన్, వారి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ఎందుకు రాలేక పోతున్నారు? ఎమ్మెల్సీగా ఎందుకు పోటీ పెట్టలేకపోతున్నారు? నంద్యాల ఉప ఎన్నికల్లో ఎందుకు ఘోర పరాజయం పొందారు? పులివెందులకు ఇన్నేళ్లు ఎందుకు నీళ్లు ఇవ్వలేకపోయారు? వంటి విషయాలపై ఆత్మపరిశీలను చేసుకోవాలని సూచించారు. ఈ విషయంలో జగన్, విజయసాయిరెడ్డిని కూర్చోబెట్టి సమావేశమై రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందన్నారు. అనవసరంగా లేనిపోని విషయాలకు మంత్రి లోకేష్‌ను అడ్డం పెట్టి విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్ కూడా రాదన్నారు.

వృత్తి పన్ను వీఎంసీకే చెల్లించాలి

» రెవెన్యూ ఛాంబరులో కేంద్రీయ ప్రొఫెషనల్ ట్యాక్సు సెల్ ఏర్పాటు

విజయవాడ, జనవరి4, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్ధేశించిన సంస్థలు, వ్యాపారులు, ఉద్యోగులు మినహా తక్కిన వ్యాపారులు తదితరులు వారి వృత్తి పన్నులను వీఎంసీకే చెల్లించాలని కార్పొరేషన్ ప్రకటించింది. దీనికోసం వీఎంసీ డిప్యూటీ కమిషనర్(రెవెన్యూ) సుబ్బారావును వృత్తి పన్ను వసూలు అధికారిగా నియమించినట్లుగా కమిషనర్ జె.నివాస్ చెప్పారు. డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) ఛాంబరులో కేంద్రీయ ప్రొఫెషనల్ ట్యాక్స్ సెల్‌ను ఏర్పాటు చేశారు. వృత్తి పన్నును ఆన్‌లైన్ విధానంలో మునిసిపల్ కార్పొరేషన్ వసూలు చేయడానికి ప్రభుత్వం నిర్ధేశించిన రవాణా సంస్థలు, కాంట్రాక్టర్లు, వాణిజ్య వాహనాల డ్రైవర్లు, రిటైల్ మద్యం వ్యాపారులు, డిస్టలరీ వ్యాపారులందరూ ఈ సెల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. వారి పూర్తి వివరాలు, ఫోన్ నెంబర్లు, మెయిల్ ఐడీలతో సహా అందజేయాలని తెలియజేస్తున్నారు.

రిజిస్ట్రేషన్‌కు అందించాల్సిన పత్రాలు

1. సంబంధిత వ్యక్తి సంతకం చేసిన ప్రొఫెషనల్ టాక్స్ సెల్ రిజిస్ట్రేషన్ దరఖాస్తు ఫారం. 2. ఎంటర్‌ప్రైజెస్ పేరు, చిరునామా 3. ఎంటర్‌ప్రైజెస్ ఈ-మెయినల్, మొబైల్ నెంబరు 4. ప్రధాన వ్యాపారం 5. ప్రధాన వస్తువులు 6. గత ఏడాది టర్నోవర్ 7. బ్యాంకు ఖాతా పుస్తకం 8. వ్యాట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ 9. సేల్ డీడ్ లేదా అద్దె అగ్రిమెంట్ లేదా లీజు డీడ్ లేదా వ్యాపారం జరిగే అదనపు ప్రదేశాలకు అద్దె లేనట్లయితే (బ్రాంచిలకు) 10. నో అబ్జక్షన్ సర్టిఫికెట్ 11 గత ఏడాది ప్రొఫెషనల్ పన్నుల వివరాలు 12. ఉద్యోగుల జాబితా

ప్రొప్రయిటర్ షిప్ సంస్థలు

1. బాధ్యుడయిన వ్యక్తి పేరు, చిరునామా 2. రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు 3. ఆధార్ కార్డు 4. బాధ్యుడయిన వ్యక్తి పాన్ కార్డు 5. ప్రొప్రయిటర్ నివాస ధ్రువీకరణ పత్రం

కంపెనీలు:1. మెమొరాండమ్ ఆఫ్ అసోసియేషన్ 2. అసోసియేషన్ ఆర్టికల్స్ 3. కంపెనీల రిజిస్ట్రార్ జారీ చేసిన ఇన్ కార్పొరేషన్ సర్టిఫికేట్ 4. డైరెక్టర్ల వివరాలు 5. కంపెనీ పాన్

పార్ట్‌నర్ షిప్ సంస్థలు: 1. పార్ట్‌నర్ షిప్ డిడ్ 2. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ 3. భాగస్వాముల వివరాలు 4. సంస్థ పాన్. వివరాలకు కార్పొరేషన్‌లోని ప్రొఫెషనల్ ట్యాక్సు సెల్‌ను సంప్రదించవచ్చు. ఫోన్ నంబర్ 9866514170.

శుద్ధి కథ అడ్డం తిరిగింది

» 'ఆంధ్రజ్యోతి'కి చిక్కిన తాంత్రిక పూజల ఘటన తాజా విజువల్స్ » 26 అర్ధరాత్రి గుడిలోకి గుమ్మడికాయ, ఇతర పూజా సామాగ్రి » కథలల్లి... అల్లాడుతున్న వైనం » బలిహరణ పూజల్లో పార్థసారథి దిట్ట అంటున్న అర్చక వర్గాలు

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : దుర్గ గుడిలో 26వతేదీ రాత్రి జరిగిన తంతుపై అధికారులు కట్టుకథలు అల్లారు. దాని నుంచి తప్పించుకోలేక అల్లాడుతున్నారు. ఆ రోజు వచ్చిన అర్చకుడు పార్థసారథి దసరా అలంకారాల సమయంలో మహిషాసుర మర్ధిని అవతారం రోజే ప్రత్యేకంగా వస్తుంటాడని, ఆ రోజు ప్రత్యేక బలిహరణలు వంటివి ఆయన ద్వారానే జరుగుతాయని అలయ అర్చక వర్గాలు చెబుతున్నారు. 26వ తేదీ రాత్రి కూడా ఆయన గుడికి రావడంతో నిజంగానే ఏదో తంతు జరిగిందన్నది స్పష్టమవుతున్నదని అనుమానించారు. అయితే అధికారులు ఏ పూజ జరగలేదని చెప్పినా తాజా వీడియో ఫుటేజీ మాత్రం పూజలు నిజమేనని స్పష్టమవుతున్నది. పైగా పార్థసారథి ఎలియాస్ రాజా తన ఊరిలో గ్రామ దేవతకు గత కొన్ని సంవత్సరాలుగా పూజలు చేస్తున్నారు. ఆయనకు మాత్రమే ఆ పూజా ప్రక్రియ ఎలా చేయాలో తెలుసు గనుకనే ఆయనను ప్రత్యేకంగా రప్పించారని చెబుతున్నారు. మరోవైపు ఆలయంలో 70 మంది అర్చకులు పనిచేస్తుంటే, గుంటూరు జిల్లా నుంచి, కృష్ణా జిల్లా నుంచి ప్రత్యేక అలంకారంపేరిట రప్పించి డబ్బు చెల్లించమేమిటని ప్రశ్నిస్తున్నారు. సూత్రధారి బదరీనాథ్ బాబుకు అలంకార బ్రహ్మ అని పేరు ఉందని కూడా ఈవో చెప్పడం విశేషం.

దుర్గగుడి ఘాట్‌రోడ్డులో ఒకసారి, నటరాజ స్వామి గుడి వద్ద ఇంకొకసారి ఈ తరహా కార్యక్రమాలు జరిగినట్లు చెబుతున్నారు. ఈ కార్యక్రమాలకు వేరే ఉద్దేశ్యాలున్నా, బయటికి మాత్రం భక్తులతో కూడా పూజలు చేయించినట్లుగా చెబుతున్నారు. ఆలయ విధానాలకు విరుద్ధంగా పూజలు చేయడం ఇంతకు ముందెన్నడూ జరగలేదని, ఇదే ప్రథమమని కూడా అర్చక వర్గాలు చెబుతున్నాయి. పోలీసుల విచారణలో పూజలు జరిగినట్లు తేలితే దుర్గగుడి ఈవో మాత్రం పూజలు జరగలేదని నివేదిక ఇవ్వడంపై కూడా విస్మయం వ్యక్తమవుతున్నది.

సీఎం ఆదేశాల మేరకు ట్రస్ట్‌బోర్డు సభ్యులతో శాసనమండలిలో ప్రభుత్వ విప్ బుద్దా వెంకన్న గురువారం సమావేశమయ్యారు. ఆలయంలో ట్రస్ట్ బోర్డు సభ్యుల పనితీరు బాగాలేదని ఆయన వార్నింగ్ ఇచ్చినట్లుగా సమాచారం. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువెళితే, దానిని సీఎం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని, వ్యక్తిగతంగా ఎవరూ ఆలయ వివరాలను వెల్లడించవద్దని కూడా సూచించినట్లుగా తెలుస్తోంది. మరోవైపు ట్రస్ట్‌బోర్డు సభ్యులు ఈవోపై ఫిర్యాదుల చిట్టా విప్పినట్టు తెలుస్తోంది.

దుర్గగుడిలో 26 వతేదీ రాత్రి జరిగిన సంఘటనలపై గుడిలో అర్చకులు ఎవరైనా మీడియాకుగాని, ఇతరత్రా వ్యక్తులకు గాని, నేరుగా ఛానల్స్‌లో మాట్లాడడం గాని జరిగితే, మీపై కేసులు బనాయిస్తామని బెదిరింపులు జరిగినట్లుగా తెలుస్తోంది., అర్చకులకు గదిలో మూడున్నర గంటల పాటు క్లాస్ తీసుకున్నట్లుగా తెలుస్తోంది. దీంతో ఏ అర్చకుడు కూడా నోరు విప్పడం లేదు. ప్రభుత్వానికి నివేదిక అందడంతో తదుపరి ఏమి జరగనున్నదన్నదానిపై వేచి చూడాలి.


పుస్తక మహోత్సవంలో నేడు

● సీవీ సాహిత్యవేదికపై..
- సా.. 3 - 5.45 గంటల మధ్య : 'కథ' అంశంపై సదస్సు
- 6-7గం. మధ్య : రసాయన మూలకాల రహస్యాలు, కుప్పిలి పద్మ కథలు, అభయారణ్యం, ప్రేమ్‌చంద్ కథలు పుస్తకావిష్కరణలు
- రాత్రి 7-8 మధ్య : సాహితీమిత్రులు, విజయవాడ వారి 'ఇంటిపేరు ఇంద్రగంటి' పుస్తకావిష్కరణ
- 8-9 మధ్య : 'లాకర్ నెం. 369' పుస్తకావిష్కరణ.

● అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై..
- సా. 6 గంటలకు : విద్యార్థులకు క్విజ్ పోటీలు

అమ్మకి ఆదివారం లేదా?

అందరి కోసం కష్టపడుతూ ఉండే అమ్మకు ఆదివారం ఎందుకు సెలవు ఇవ్వాలి? ఇప్పటి సమాజం అమ్మను ఏ విధంగా చిత్రీకరిస్తోంది? వంటి అనేక అంశాలతో ప్రముఖ హేతువాద రచయిత్రి రంగనాయకమ్మ రచించిన పుస్తకం 'అమ్మకు ఆదివారం లేదా?'.. ఈ పుస్తకంలో మొత్తం 50 కథలు పలు అంశాలను స్పృజియిస్తూ సాగుతాయి. రంగనాయకమ్మ తనదైన శైలిలో విశ్లేషణాత్మకంగా రచించారు.





స్వయం ఉపాధి

ఈ పుస్తకాన్ని బిజనెస్ కన్సల్‌టెంట్ సీఈఓ మైనంపాటి శ్రీనివాసరావు రచించారు. స్వయం ఉపాధి ద్వారా ఎదగాలనుకునే వారికి ఇదొక మంచి పుస్తకం. ప్రాజెక్టు ప్రొఫైల్స్, ప్రారంభం - నిర్వహణ, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, విజయగాథలు వంటి విలువైన సమాచారాన్ని ఈ పుస్తకంలో కేటగిరీల వారీగా రచయిత పొందుపరిచారు. స్వయం ఉపాధికి ఎలాంటి పరిశ్రమలను ఎంపిక చేసుకోవచ్చు? వాటికి పెట్టుబడి ఎంత అవుతుంది? మార్కెటింగ్ ఎలా చేసుకోవచ్చు? వంటి అనేక అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఇందులో పొందుపరిచారు.



మనసులో మాట

ఒకే చోట అందరినీ కలుసుకోవడం అదృష్టం

» శ్రీశ్రీ విశ్వేశ్వరరావు, సాహితీ మిత్రులు



సాహితీ మిత్రులు పేరుతో 15 సంవత్సరాలుగా స్టాల్ ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ పుస్తకాలు అమ్మడం కంటే రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర ప్రదేశాల నుంచి వచ్చే కవులు, రచయితలు, స్నేహితులను కలుసుకోవడం అదృష్టం. ఈ పుస్తక ప్రదర్శన నాకు బాగా ఉపయోగపడతుంది. పాఠకులు స్టాల్స్‌కు వచ్చి మూడు, నాలుగు గంటలు ఉండి, ప్రతి పుస్తకం చూడడం, అందులో మంచి పుస్తకాన్ని కొనడం ప్రత్యేకత. కొందరైతే ఏకంగా నాలుగు నుంచి ఐదు వేల రూపాయల వరకు పుస్తకాలకు వెచ్చిస్తున్నారు. ఇది పుస్తకాలకున్న గొప్పతనం. ఎన్ని యుగాలు, తరాలు మారినా పుస్తకాలకు ఉన్న ఆదరణ తగ్గదు. మేము పుస్తకాలను ప్రదర్శిస్తే పాఠకులు వచ్చి దర్శిస్తున్నారు. చిన్న పిల్లల అభిరుచికి అనుగుణంగా తల్లిదండ్రులు పుస్తకాలు కొనివ్వడంలేదు. బజ్జీలకు ఖర్చుచేసే డబ్బును పుస్తకాలకు వెచ్చించి, జ్ఞానం సముపార్జించే విధంగా వారిని ప్రోత్సహించాలి.

మాదిరెడ్డి పుస్తకాలకు అదే డిమాండ్

» కె.పతంజలి, క్వాలిటీ పబ్లిషర్స్



30 సంవత్సరాల క్రితం మాదిరెడ్డి సులోచన రచనలకు మంచి ఆదరణ ఉండేది. 30 ఏళ్ల తరువాత వారి కుమారుని ద్వారా 40 పుస్తకాలు రీ ప్రింట్ చేసి మార్కెట్‌లోకి తీసుకువచ్చాం. మరో 30 నవలలు ప్రచురణకు సిద్ధంగా ఉన్నాయి. మాదిరెడ్డితో పాటు యద్దనపూడి సులోచనారాణి, మాలతి చందూర్, వేదుల సూర్యనారాయణ శర్మ పుస్తకాలకు సీనియర్ సిటిజన్లు, మహిళల్లో మంచి ఆదరణ కనిపిస్తోంది. అడిగి మరీ కొంటున్నారు. నవలలు, పిల్లల సాహిత్యం, ఆధ్యాత్మిక పుస్తకాలకు మంచి ఆదరణ కనిపిస్తోంది.

భాషకు భరోసా ఇవ్వండి

» జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జీవి పూర్ణచంద్



భాషకు భరోసా ఇవ్వాలి. మన రాష్ట్రంలో అటువంటి విధానాలు అమలు కావడం లేదు. కర్నాటక, తమిళనాడుల్లో భాషను కాపాడుకుంటున్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వమే చొరవ తీసుకుని రచయితల పుస్తకాలను కొనుగోలు చేసి విక్రయాలు జరిపే విధంగా చర్యలు తీసుకోవాలి. దీనివల్ల పుస్తక ప్రేమికులను పెంచే అవకాశం కలుగుతుంది. మా స్టాల్‌లో దాదాపు 120 మంది రచయితలు రచించిన పుస్తకాలు అమ్మకాలకు పెట్టాము. ప్రభుత్వం చేయాల్సిన పని మేము చేస్తున్నాం. జిల్లా రచయితల సంఘం కొన్ని సంవత్సరాలుగా స్వచ్ఛందంగా ఈ సేవ చేస్తోంది. ప్రజల నుంచి అదే ఆదరణ కనిపిస్తోంది. కథలు, కవిత్వంతో పాటు విమర్శల మీద ఎక్కువ పుస్తకాలు ఉన్నాయి.

మీక్కావలసింది...

● అక్షర దాహం తీర్చే పుస్తక ప్రదర్శన
● సమస్త పుస్తకాలూ ఇక్కడే

ఇక్కడే ఉంది!

ఎవరికి ఏ పుస్తకం కావాలన్నా విజయవాడ పుస్తక మహోత్సవంలోనే. ఇది ఉంది.. అది లేదనే మాటే లేదు. సమస్త పుస్తకాలూ ఇక్కడే కొలువు తీరాయి. అందుకే ఎందరో పుస్తక ప్రియులు, విద్యార్థులు తమకు కావలసిన పుస్తకం ఏదైనా ఈ మహోత్సవం కోసమే ఏడాదంతా ఎదురుచూస్తుంటారు. కొందరిది అవసరం.. మరికొందరిది జిజ్ఞాస. అవసరం కోసం వచ్చే వారు అకడమిక్ స్టాల్స్ ఎక్కడున్నాయో వెదుక్కుంటారు. జిజ్ఞాసతో వచ్చేవారు.. ఆంగ్ల, తెలుగు సాహిత్యం కోసం అన్వేషిస్తారు. వంటలు, ఆధ్యాత్మికం ఇలాంటి స్టాల్స్‌కు వచ్చేవారు అవి ఎక్కడున్నాయో ఆరా తీస్తారు. అందుకే పుస్తక మహోత్సవంలో ఎవరికి కావలసినవి ఏ స్టాల్స్‌లో లభ్యమవుతాయో తెలుసుకుందాం...

- ఆంధ్రజ్యోతి, విజయవాడ)

● విద్యార్థులకు ఏది కావాలన్నా ఇక్కడే..



ఉన్నత విద్య కెరీర్‌కు గీటురాయి. ఉన్నత విద్యలో రాణించాలంటే పోటీ పడాల్సిందే. మంచి భవిష్యత్తు కోసం పోటీ పరీక్షలకు సిద్ధం కావాల్సిందే. ఉన్నత విద్యలో రాణించేందుకు అవసరమైన పాఠ్యాంశాల పుస్తకాలకు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు అవసరమైన పుస్తకాలు ఇక్కడ కొలువు తీరాయి. దిశ పబ్లికేషన్స్ (స్టాల్ నెంబర్ 67, 68) ఒలింపియాడ్ ఎగ్జామ్స్, పీఎంటీ / ఐఐటీ ఫౌండేషన్, సీబీఎస్ఈ బోర్డుకు చెందిన ప్రాథమికోన్నత పుస్తకాలే కాకుండా ఇంజనీరింగ్ పాఠ్య పస్తకాలు, జీ మెయిన్ అండ్ అడ్వాన్స్‌డ్, బిట్‌శాట్, విట్, నీట్, ఏఐఐఎంఎస్, జిప్‌మర్, గేట్ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచింది. సినగేజ్ సంస్థ (76) ఎన్‌టీఎస్ఈ ఫౌండేషన్, సీబీఎస్ఈ / ఎన్‌సీఈఆర్‌టీ, నీట్, జీ - బిట్‌శాట్ వంటి పుస్తకాలను, అతీవీర్ పబ్లికేషన్స్ వారు (77) జీ మెయిన్ అండ్ అడ్వాన్స్‌డ్ పుస్తకాలను, ఏసీఈ ఇంజనీరింగ్ పబ్లికేషన్స్ వారు (80) కెరీర్ గైడెన్స్ ఫర్ ఇంజనీర్స్ పేరుతో ఈఎస్ఈ, గేట్, పీఎస్‌యూఎస్‌లకు సంబంధించిన అకడమిక్ పుస్తకాలను అందుబాటులో ఉంచారు.



చిరు మువ్వల సవ్వడి

భావి పౌరులను అత్యుత్తమంగా తీర్చిదిద్దటానికి, మంచి వ్యక్తిత్వాన్ని బాల్యం నుంచే అలవరచుకునేలా చేయటానికి సాహిత్యం ఎంతో దోహదం చేస్తుంది. బాల సాహిత్యం ఈ సారి పెద్ద ఎత్తున కొలువుతీరింది. పిల్లలు ఆసక్తిగా చదివే కథల పుస్తకాలు ఎన్నో కొత్తపల్లి ప్రచురణలు (స్టాల్‌నెం. 46, 47లో) లభ్యమవుతున్నాయి, బొమ్మలతో కథలు, గుణింతాలు, ద్విత్వాక్షరాలతో బొమ్మల కథలు, సంయుక్తాక్షరాలతో కథలు, బొమ్మలు-కథకథనం, బొమ్మలతో గేయాలు, పద్యాలపుస్తకాలు విజయవాణి ప్రింటర్స్ (స్టాల్ 64) అందుబాటులో ఉంచింది. బొమ్మల నిఘంటువు, సచిత్ర నిఘంటువు, విద్యార్థి నిఘంటువులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. మాబడి పాఠశాల మాస పత్రికలు కూడా అందుబాటులో ఉన్నాయి. లీప్ ఫ్రాగ్ సంస్థ (స్టాల్-79) అనేక విజ్ఞానదాయక బొమ్మలు, మ్యాపులు, డ్రాయింగ్ బుక్స్ అందుబాటులో ఉంచింది.



● ఘుమఘుమల పుస్తకం..

ఘుమఘుమలాడే వంటకాలంటే ఎవరికి ఇష్టం ఉండదు? అయితే రుచికరమైన అన్ని వంటలనూ అందరూ చేసుకోలేరు కదా. స్వయంగా తెలుసుకుని చేసుకోవాలనుకునే వారు పుస్తక మహోత్సవంలో కొలువు తీరిన వంటల పుస్తకాల కోసం వస్తున్నారు. వివిధ రకాల వెరైటీ వంటలు ఎలా తయారు చేసుకోవచ్చో వివరించే పుస్తకాలను కొండవీటి మురళీ సంస్థ (స్టాల్ నెం.48)లో అందుబాటులో ఉంచింది. నాన్‌వెజ్ కర్రీస్, బ్రేక్‌ఫాస్ట్ స్పెషల్, బ్రేక్‌ఫాస్ట్ రెగ్యులర్, వెజ్ కర్రీస్, వెజ్ రైస్ అండ్ బిర్యానీస్, నాన్‌వెజ్ రైస్ అండ్ బిర్యానీస్, వెజ్ కర్రీస్ (స్పెషల్), నాన్ వెజ్ కర్రీస్ (స్పెషల్) వంటి వంటల పుస్తకాలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. ఇక్కడ ఫ్రూట్ జ్యూస్ థెరపీ పుస్తకం ఆకట్టుకుంటోంది. మరుగున పడిపోయిన రోటిపచ్చళ్లకు సోషల్ మీడియాలో ప్రచారం కల్పించి, ఏకంగా వివిధ రకాల





పచ్చళ్లను ఎలా చేసుకోవాలో వివరిస్తూ వాసిరెడ్డి పబ్లికేషన్స్ ప్రచురించిన 'రోటి పచ్చళ్లు' (స్టాల్ నెంబర్ 70లో) సందర్శకులను ఆకట్టుకుంటోంది. స్వీట్లు తయారీపై ప్రత్యేక పుస్తకాలు కూడా (స్టాల్ నెం.126, 127ల్లో) అందుబాటులో ఉన్నాయి.



● ఆధ్యాత్మికం

ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెరుగుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని కొంతమంది రచయితలు వివిధ రకాల పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. మంత్రోచ్చరణ ఎలా? ఏ మంత్రం ఏ రోజు జపించాలి? వంటి అంశాలతో పాటు శ్లోకాలు, పురాణ పుస్తకాలు, శ్రీరామానుజ వాణి భక్తి నివేదన, శ్రీపతి స్తుతిమాల, ధనుర్మాస వ్రతకల్పన, తిరుప్పావై పుస్తకాలు ఇక్కడ (స్టాల్ నెం.5లో) ఉన్నాయి. అష్టాదశ పురాణాలు, వస్తుగుణ ప్రకాశిక, వాస్తు, జ్యోతిష్యాలు, ఆధ్యాత్మికం, లలితా విష్ణు సహస్ర నామములు, కార్తీక పురాణములు, మహాభారతం వంటి పుస్తకాలు గొల్లపూడి వీరాస్వామి సన్స్ (స్టాల్ నెం.59, 60,61.)లో లభ్యమవుతున్నాయి. శక్తి రహస్యం, శివ సహస్ర నామస్తోత్రం వంటి పుస్తకాలు శ్రీ రమణానంద మహర్షి పబ్లికేషన్స్ (63)లో అందుబాటులో ఉన్నాయి.





ప్రదర్శనలో పాల్గొన్న 'కథ'ల చిన్నారులు



పుస్తక ప్రియుల పాదయాత్రలో పాల్గొన్న విద్యార్థినులు

జీవితం బోధపడేది పఠనంతోనే

» పొగాకు బోర్డు కార్యదర్శి శ్రీధర్

విజయవాడ కల్చరల్, జనవరి 4 : పుస్తకాలు చదివితే జీవితం అర్థమవుతుందని పొగాకు బోర్డు కార్యదర్శి, ఐఏఎస్ అధికారి శ్రీధర్ అన్నారు. పుస్తక మహోత్సవం ప్రాంగణంలోని సీవీ సాహిత్య వేదికపై గురువారం డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ రచించిన చాణక్య తంత్రం పుస్తకాన్ని మాజీ ఐఏఎస్ అధికారి ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీధర్ మాట్లాడుతూ ఎన్ని సమస్యలు ఎదురైనా లక్ష్య సాధనను విడనాడకూడదన్నారు. జీవిత లక్ష్యం పెద్దదిగా ఉండాలని దానిని సాధించేందుకు నిరంతరం శ్రమించాలని అన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ చాణక్యుడు రెండు వేల సంవత్సరాలకు పూర్వమే మానవ స్వభావాన్ని, వ్యవస్థ స్వభావాలను అర్థం చేసుకున్నాడన్నారు. ఎమ్మెస్కో అధినేత విజయకుమార్ మాట్లాడుతూ చాణక్యుడి సూత్రాలను అన్వయింపజేస్తూ పట్టాభిరామ్ చాణక్య తంత్రం గ్రంథ రచన చేసిన విధానం అభినందనీయమన్నారు. డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, రాజకీయ నాయకులకు ప్రతి ఒక్కరికి చాణక్య తంత్రం చక్కని మార్గదర్శిగా నిలుస్తుందన్నారు.



చాణక్య తంత్రం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఐఏఎస్ అధికారి ప్రభాకర్ రెడ్డి, పొగాకు బోర్డు కార్యదర్శి శ్రీధర్, డాక్టర్ పట్టాభిరామ్ తదితరులు

చరిత్రను విస్మరిస్తే భవిష్యత్తు శూన్యం

» ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

విజయవాడ కల్చరల్, జనవరి 4 : జాత్యాభిమానం లేని ఏ జాతీ పురోగమించదని, చరిత్రను పట్టించుకోని ఏ జాతికీ భవిష్యత్తు ఉండదని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ సహకారంతో చరిత్ర కారులు వకుళాభరణం రామకృష్ణ రచించిన సోర్స్ హిస్టరీ అండ్ కల్చరల్ ఆఫ్ తెలుగు స్పీకింగ్ పీపుల్ ఆంగ్ల గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ చరిత్రలో నిలిచే గ్రంథం ఇదని, క్రీస్తు పూర్వం ఐదు వేల నుంచి క్రీస్తుశకం 2016 వరకు తెలుగు జాతి చరిత్రను వకుళాభరణం తొమ్మిది సంకలనాలుగా తీసుకువచ్చేందుకు చేసిన కృషి అభినందనీయమన్నారు. ఎమెస్కో సంపాదకులు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం, ఆచార్య సోమసుందర్, రచయిత వకుళాభరణం రామకృష్ణ, వ్యాపారవేత్త బొమ్మిడాల కృష్ణమూర్తి, ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కార్యదర్శి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్, కార్యక్రమంలో ఎడిటర్ కె.శ్రీనివాస్, ఎల్.వి.సుబ్రహ్మణ్యం, వకుళాభరణం రామకృష్ణ తదితరులు





పుస్తక మహోత్సవ ప్రాంగణంలో విద్యార్థులు



పుస్తక భవితకు 'చిన్ని' ఆశ

పోర్టు శంకుస్థాపన ఖాయం

- అందనంత ఎత్తుకు జిల్లా ప్రగతి
- అంతర్జాతీయ ప్రమాణాలు అమలు
- పక్కా ప్రణాళికతో పని విధానం
- హ్యాపీనెస్సే లక్ష్యం
- మీట్ ది ప్రెస్‌లో కలెక్టర్ లక్ష్మీకాంతం

మచిలీపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : బందరు పోర్టు నిర్మాణ పనులకు త్వరలో శంకుస్థాపన జరగడం ఖాయమని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మచిలీపట్నం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్‌తో మీట్ ది ప్రెస్ జరిగింది. ఆయన మాట్లాడుతూ పోర్టుతో మచిలీపట్నం అభివృద్ధి జరిగి తీరుతుందన్నారు. స్టేట్ కాపిటల్‌గా ఉన్న విజయవాడకు దీటుగా జిల్లా కేంద్రంగా ఉన్న మచిలీపట్నాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. భూ సమీకరణ సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసి పోర్టు పనులకు శంకు స్థాపన చేసేందుకు రంగం సిద్దమవుతోందని తెలిపారు. జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి వ్యక్తిగా కాకుండా వ్యవస్థగా పనిచేస్తేనే సాధ్యమవుతుందని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. , జిల్లా ప్రగతి అందనంత ఎత్తుకు ఎదిగిందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాల అమలుతో జిల్లా వైపు ప్రపంచం చూస్తోందన్నారు. జిల్లాలో అమలు జరుగుతున్న పైలెట్ ప్రాజెక్టులను సోమాలియా, మొరాకో, అమెరికా వంటి దేశాలు ఆసక్తిగా పరిశీలించి ప్రశంసిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రం, దేశం కంటే వృద్ధి రేటులో జిల్లా ముందంజలో ఉందని పేర్కొన్నారు. 13 జిల్లాల్లో కృష్ణాను అన్ని రంగాల్లో అగ్రగామిగా చేయడమే తన లక్ష్యమన్నారు. ఇప్పటికే ఆ దిశగా జిల్లా పయనిస్తోందని తెలిపారు మనదేశ వృద్ధి రేటు 5.61 శాతం కాగా, రాష్ట్ర వృద్ధి రేటు 11.07 శాతంగా ఉండగా, జిల్లా వృద్ధి రేటు 20 శాతంగా ఉండటం ఇందుకు నిదర్శనమని చెప్పారు. ఆధార్ ఆధారిత ఎరువుల పంపిణీలో జిల్లా దేశంలోనే నెంబరు వన్ స్థానంలో ఉందని వివరించారు. చేయూత. అభ్యున్నతి, ఆత్మగౌరవ దీక్ష వంటి వినూత్న కార్యక్రమాలు జిల్లాకే సొంతమయయ్యాన్నారు. పట్టిసీమ ద్వారా 32 వేల హెక్టార్ల అదనపు భూమిని సాగులోకి తెచ్చామన్నారు. మూడు వేల ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాల ద్వారా పాడి పరిశ్రమాభివృద్ధి జరుగుతోందన్నారు. మత్స్యశాఖ లక్ష్యానికి మించి ఫలితాలు సాధిస్తోందనీ, వ్యవసాయం, పరిశ్రమలు, నిర్మాణ రంగంలో అధిక వృద్ధి సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో 20 శాతం వృద్ధి రేటుకు ఈ చర్యలు దోహదపడుతున్నాయని తెలిపారు. గనులు, భూగర్భశాఖలో గణనీయ వృద్ధి రేటుతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. 54 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు ఆదా చేసి ప్రకృతి వ్యవసాయం పట్ల ఆసక్తి పెంచామన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా ఆత్మగౌరవ దీక్షలు దోహదపడ్డాయని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒక్క రోజులో దసరా పండుగలో మూలవిరాట్‌ను 3లక్షల 20 వేల మంది భక్తులు దర్శించుకోవడం విశేషమన్నారు. ఇది గిన్నీస్ బుక్‌లో రికార్డయిందన్నారు. జిల్లాలో ప్రతి కుటుంబం రూ.10వేల ఆదాయం పొందే విధంగా లక్షా 27 వేల మందిని గుర్తించి వారి ఆదాయం పెంపునకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఫిబ్రవరిలో విజయవాడలో బుద్ధం శరణం గచ్చామి, ఆటపాకలో ఫెలికాన్ ఫెస్టివల్, నాగాయలంకలో పడవల పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.



కలెక్టర్ లక్ష్మీకాంతాన్ని సన్మానిస్తున్న మచిలీపట్నం ప్రెస్‌క్లబ్ సభ్యులు

అందమైన నగరంగా బెజవాడ

దేశంలోనే బ్యూటిఫుల్ సిటీగా విజయవాడ రూపాంతరం చెందబోతోందని కలెక్టర్ లక్ష్మీకాంతం చెప్పారు. ఇప్పటికే పర్యాటక తదితర అభివృద్ధి, అందుకు నాంది పలుకుతుండగా, కాలువల సుందరీకరణతో మరింత ఆకట్టుకునే విధంగా విజయవాడను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 18 కిలోమీటర్ల పొడవున విజయవాడ సిటీలో పంట కాలువలు ప్రవహిస్తున్నాయన్నారు. రూ. 61 కోట్లతో వీటిని అభివృద్ధి చేయనున్నామన్నారు. ఫ్లైఓవర్ల నిర్మాణం, నదీ తీరాన కొత్త అందాలు, కొండపల్లి గుహలను పర్యాటకంగా అభివృద్ధి చేసి విజయవాడను బ్యూటిఫుల్ సిటీగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు.. అనంతరం కలెక్టర్ లక్ష్మీకాంతంను ప్రెస్‌క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో అంబేద్కర్, ఆర్డీవో ఉదయభాస్కర్, క్లబ్ అధ్యక్షుడు శేషబాబు, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో కోర్టు హాలు ప్రారంభం అభినందనీయం

- జస్టిస్ రామ సుబ్రహ్మణ్యం



డిజిటల్ ఆన్‌లైన్ ద్వారా కోర్టు హాల్‌ను ప్రారంభిస్తున్న రామసుబ్రహ్మణ్యం. వేదికపై జిల్లా జడ్జి లక్ష్మణరావు, అదనపు న్యాయ మూర్తులు రామకృష్ణ, రజని

మచిలీపట్నం-లీగల్, జనవరి 4 : న్యాయశాఖ కూడా డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించుకుని కోర్టు హాలు ప్రారంభించడం అభినందించతగ్గ విషయమని జస్టిస్ రామ సుబ్రహ్మణ్యం అన్నారు. న్యాయశాఖలో మొట్ట మొదటి సారిగా డిజిటల్ ఆన్‌లైన్ ద్వారా తిరువూరు అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ కోర్టు హాలును గురువారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి జస్టిస్ విరామసుబ్రహ్మణ్యం ప్రారంభించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర హైకోర్టు ప్రాంగణం నుంచి ఆయన ప్రారంభించారు. తిరువూరు న్యాయవాదుల సంఘం డిజిటల్ ఆన్‌లైన్ ప్రారంభోత్సవానికి అంగీకరించడం అభినందనీయమన్నారు. జస్టిస్ రామసుబ్రహ్మణ్యంకు జిల్లా జడ్జి తిరువూరు కోర్టు వివరాలు తెలియజేశారు. 12వ అదనపు జిల్లా జడ్జి వేణుగోపాలరావు, నూజివీడు 15వ అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరావు తిరువూరులో డిజిటల్ కోర్టు హాలు ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తోడ్పడిన తిరువూరు వాహిని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు, సిబ్బందికి, జడ్జి లక్ష్మణరావు అభినందనలు తెలియజేశారు.

దళితుల ఆందోళన

- రొయ్యూరులో బుసక తవ్వకాలకు నిరసనగా ధర్నా
- కొనసాగుతున్న ఆందోళన
- తవ్వకాలు జరిపితే వరద ప్రమాదం : దళితులు



టెంట్‌వేసి ధర్నా చేస్తున్న దళితులు

తోట్లవల్లూరు జనవరి 4 రొయ్యూరు లంకలో దిలీప్ బిల్డికన్ చేపట్టిన బుసక తవ్వకాలను గురువారం 200 మంది దళితులు అడ్డుకున్నారు. ఎక్స్‌కవేటర్‌ల ముందే వారు టెంట్ వేసి ధర్నా చేశారు. బుధవారమే తవ్వకాలు అడ్డుకున్న దళితులు గురువారం ఆందోళన తీవ్రం చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ దాసరి సుందర్ కుమార్, ఎస్సీ ఫీల్డ్ లేబర్ సొసైటీ అధ్యక్షుడు కవిలికట్ట రామారావు, మాజీ అధ్యక్షుడు మదిరి యలమందయ్య, మద్దాలి వెంకటపతి, మాత్రపు శ్రీనివాసరావు, పల్లికొండ చిన్నప్ప, గుర్విందల రజిని, మద్దాలి రాణి, మాత్రపు మరియమ్మ, కొంగల యేసుదీనమ్మ తదితరుల ఆధ్వర్యంలో గురువారం 200 మంది పెద్దఎత్తున ధర్నా చేశారు.

రొయ్యూరు లంకలో సర్వే నెంబర్ 338/1సిలో దళితులకు ప్రభుత్వం 60 ఎకరాల భూమి ఇచ్చింది. కొంత భూమి వ్యవసాయానికి అనుకూలంగా ఉండటంతో దళితులు పంటలు పండిస్తున్నారు. కొంత భూమి కృష్ణా నదిపాయ పక్కన బుసకతో ఉందని సొసైటీ అధ్యక్షుడు రామారావు చెప్పారు. అయితే పాయ పక్కన బుసక భూమిని ఓ రైతు పట్టాభూమిగా సృష్టించి మైనింగ్ అనుమతులు ఇచ్చి దిలీప్ కంపెనీతో మంగళవారం రాత్రే బుసక తవ్వకాలు ప్రారంభించారని ఆయన ఆరోపించారు. ఈ విషయం తెలుసుకుని బుధవారం ఉదయం బుసక తవ్వకాలను అడ్డుకుని నిరంతరంగా ఆందోళన చేస్తున్నామని చెప్పారు.. బుసక తవ్వకాల వల్ల ఎస్సీ సొసైటీ భూములకు వరద ప్రమాదం ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు..

ఇక్కడ భూమి లేదు



వల్లూరుపాలెంకు చెందిన ఓ రైతుకి ఎస్సీ సొసైటీ ఎక్కన భూమి ఉందని అధికారులు చెపుతున్నారు. కానీ అక్కడ ఏ రైతుకి భూమి లేదు ఆ రైతుకి కృష్ణానదిపాయ అవతల వ్యసాయ భూమి ఉంది. ఎస్సీ సొసైటీ లేదు. బుసక అనుమతులు పూర్తిగా అక్రమమన్నారు. పెద్దలందరు కలిసి కుట్రతో బుసక తవ్వకాలు చేపట్టారు.

యలమందయ్య, (ఎస్సీ సొసైటీ మాజీ అధ్యక్షుడు)

కవిలికట్ట కోటేశ్వరమ్మ (వృద్ధురాలు)



బుసక తవ్విన ప్రాంతంలో మహిళలు

అనుమతి రద్దు చేయాలి



బుసక తవ్వకాల అనుమతి రద్దు చేయాలి : బుసక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేసే వరకు ఆందోళన కొనసాగిస్తాం

- రామారావు
ఎస్సీ ఫీల్డు సొసైటీ అధ్యక్షుడు

సొసైటీ భూముల పక్కనే పట్టా భూమి ఉంది

ఎస్సీ సొసైటీ భూముల పక్కనే రైతులకు 11 ఎకరాల పట్టా భూమి ఉంది. అందులో 6.10 ఎకరాల్లో బుసక తవ్వకాలకు అనుమతి ఇచ్చాం. ఈ 6.10 ఎకరాలతో దళితులకు సంబంధం లేదు. రికార్డుల ప్రకారం సర్వే జరిగింది. అన్ని వివరాలు దళితులకు ఇచ్చాం.

జి భద్రు (తహసీల్దార్)

సంక్షిప్తం

జూన్‌లో కేయూ భవనాలు ప్రారంభం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కేయూ వీసీ రామకృష్ణారావు, చిత్రంలో రిజిస్ట్రార్ సూర్యచంద్రరావు, ప్రిన్సిపాల్ సుందర కృష్ణ

మచిలీపట్నం-టౌన్, జనవరి 4 : రుద్రవరంలో నిర్మిస్తున్న కృష్ణా విశ్వవిద్యాలయం భవనాలను జూన్ లో సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని ఉప కులపతి ఆచార్య ఎస్ రామకృష్ణారావు తెలిపారు వీసీ చాంబర్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వీసీ మాట్లాడారు. విశ్వవిద్యాలకు ప్రహరీ , బాలికల హాస్టల్ నిర్మించేందుకు ఇంకా నిధులు అందలేదన్నారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా మంజూరైన 40 అధ్యాపక పోస్టులను భర్తీచేస్తామని తెలిపారు. బ్రిటిష్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లీషు స్పీకింగ్‌పై శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో రానున్న విద్యా సంవత్సరంలో ఐటి, ఎలక్ట్రికల్ కోర్సులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య సూర్యచంద్రరావు, ప్రిన్సిపాల్ ఆచార్య సుందరకృష్ణ పాల్గొన్నారు.

మండలాలపై సూచనలు ఇవ్వండి

ఆటోనగర్, జనవరి 4 : విజయవాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రతిపాదిత కొత్త మండలాలపై ఆక్షేపణలు, సూచనలను ఈ నెల 30వ తేదీ లోపు తెలియజేయాల్సిందిగా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభివృద్ధి, ఉత్తమ పరిపాలన దృష్ట్యా విజయవాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో వున్న నగరాన్ని పునర్ వ్యస్థీకరణలో భాగంగా విజయవాడ తూర్పు, పడమర, సెంట్రల్, ఉత్తర మండలాలుగా ప్రతిపాదనలను ప్రభుత్వం చేసిందని తెలిపారు. వీటిలో తూర్పు మండలంలో మొగల్రాజపురం, గుణదల, పటమట, పశ్చిమ మండలంలో భవానీపురం, విద్యాధరపురం, ఉత్తర మండలంలో ముత్యాలంపాడు, పాయకాపురం, మాచవరం మధ్యమండలంలో నగరభాగం వున్నాయని తెలియజేశారు.

సమయం : 9.34

గజల్ శ్రీనివాస్‌ను స్వచ్ఛ ఆంధ్ర బ్రాండ్ అంబాసిడర్ పదవి నుంచి తొలగించాలి

గాంధీనగర్ : సమసమాజం, నైతిక విలువల గురించి అనర్గళంగా మాట్లాడుతూ, పాటలు పాడే గజల్ శ్రీనివాస్ నిజస్వరూపం బయటపడిందని, ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న గజల్ శ్రీనివాస్‌ను వెంటనే తొలగించాలని బిజేవైఎం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తుమ్మలపద్మ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో

ఆధ్యాత్మికతతో జీవన విధానంలో మార్పు

- సమాజానికి సందేశం ఇవ్వడమే కర్తవ్యం
- ప్రతి ఒక్కరూ కళాసేవకు అంకితం కావాలి
- దర్శకుడు విశ్వనాథ్

నందిగామ, డిసెంబర్ 4: ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల జీవన విధానంలో మార్పులు తీసుకువస్తాయని దాదాసాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత, దర్శకుడు, నటుడు కె. విశ్వనాథ్ అన్నారు. పట్టణంలోని ముక్కోటి మహామండపం 118 వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో భాగంగా విశ్వనాథ్‌తో పాటు హరికథా గాయకుడు కోట సత్యనందన శాస్త్రిని ఘనంగా సన్మానించారు. మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విశ్వనాథ్ మాట్లాడుతూ, ఎంతో మంది కళాకారులను సన్మానించిన ముక్కోటి మహా మండపంలో సన్మానం చేయించుకోవడం గర్వంగా ఉందన్నారు. ఏరంగంలో ఉన్నా సమాజానికి సందేశం ఇవ్వడమే ప్రధాన కర్తవ్యమన్నారు. ప్రతి ఒక్కరూ కళాసేవకు అంకితం కావాలన్నారు. వసంత నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఉభయ తెలుగు రాష్ట్రాలు గర్వించదగిన కళాకారుడు విశ్వనాథ్ అని అన్నారు. ఆయన తీసిన చిత్రాలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. అంతరించి పోతున్న తెలుగు సంస్కృతికి ఆయన చిత్రాల ద్వారా కాపాడుతున్నారన్నారు. ఆధునిక యుగంలో సైతం ఆయన చిత్రాలు ఆదరణకు నోచుకోవడం ఆయన గొప్పత నానికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, కళారంగంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించిన విశ్వనాథ్‌కు నందిగామలో సన్మానం జరగడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజయవాడకు చెందిన సుధా శ్రీనివాస్ బృందం ఆలపించిన గేయాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గేయాలను విశ్వనాథ్ శ్రద్ధగా విని వారికి శుభాకాంక్షలు తెలిపారు. మహామండపం నిర్వాహకులు దివి మంగనాథాచార్యులు, వెంకట రత్నమాచార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ విశ్వనాథ్, సచిదానందశాస్త్రిలను ఘనంగా సన్మానించారు. నందిగామ డీఎస్పీ రాధేష్‌మురళి, మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, తిరుప్పావై కోకిల మంజుశ్రీ, బొబ్బిళ్లపాటి గోపాలకృష్ణసాయి, ఉప్పుటూరి వాసుదేవరావు, రామిరెడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


సన్మాన సభలో మాట్లాడుతున్న దర్శకుడు విశ్వనాథ్


భక్తి గేయాలు ఆలపిస్తున్న సుధాశ్రీనివాస్ బృందం

జిల్లా అభివృద్ధిలో రెవెన్యూ ఉద్యోగులదే కీలకపాత్ర

● డైరీ ఆవిష్కరణ సభలో కలెక్టర్ లక్ష్మీకాంతం


రెవెన్యూ అసోసియేషన్ డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం. చిత్రంలో జేసీ విజయకృష్ణన్, సంఘ నాయకులు

మచిలీపట్నం-టౌన్, జనవరి 4 : జిల్లా అభివృద్ధిలో రెవెన్యూ ఉద్యోగులు కీలకపాత్ర వహిస్తున్నారని కలెక్టర్ బి. లక్ష్మీకాంతం అన్నారు. కలెక్టరేట్ సమావేశపు హాలులో గురువారం రెవెన్యూ ఉద్యోగుల సంఘం డైరీని కలెక్టర్ ఆవిష్కరించి ప్రసంగించారు. బ్రిటీషు కాలంలో రెవెన్యూ, పోలీసుశాఖలు మాత్రమే ఉండేవన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వివిధ శాఖలు ఆవిర్భవించాయన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ఉద్యోగులు చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించారు. 13 జిల్లాల్లో కృష్ణాజిల్లా వివిధ రంగాలలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. 2018లో జిల్లాను జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు రెవెన్యూ ఉద్యోగులతో పాటు వివిధ శాఖల ఉద్యోగులు ముందుకు రావాలన్నారు. రెవెన్యూ ఉద్యోగులు ఫైళ్లను వేగవంతం చేస్తున్నారని, మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ఎప్పటికప్పుడు గణాంక వివరాలు సేకరించాలన్నారు. జన్మభూమి కార్యక్రమంలో ఉత్తమ మండలాలుగా ఎంపిక చేసిన కంచికచర్ల, రెడ్డిగూడెం, గంపలగూడెం మండలాల అధికారులను ఈ నెల 11న సత్కరిస్తున్నామన్నారు. జన్మభూమి కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించాలన్నారు. ఆటలు, పాటలు, ముగ్గుల పోటీలు నిర్వహించాలన్నారు. కొన్ని మండలాల్లో మహిళలు వంటల పోటీలు కూడా నిర్వహిస్తున్నారన్నారు. సంస్కృతిని కాపాడే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రెవెన్యూ ఉద్యోగులు నిర్వహించే పోటీలకు ఉన్నతాధికారులు ఎల్‌వి సుబ్రహ్మణ్యంను ఆహ్వానించామన్నారు. డీఆర్వో అంబేద్కర్, ఆర్డీవో ఉదయభాస్కర్, చంద్రశేఖర్, పాల్ తదితరులు పాల్గొన్నారు.

అత్తను నరికిచంపిన అల్లుడి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాయుడు, ఎస్సై లక్ష్మణ్

ఆగిరిపల్లి, జనవరి 4: భార్యను తనతో కాపురానికి రానివ్వడం లేదన్న అక్కసుతో అత్తను నరికిచంపిన అల్లుడు జక్కుల ఏసుబాబు (28)ను హనుమాన్‌జంక్షన్ సీఐ వై.వి.వి.ఎల్ నాయుడు గురువారం అరెస్టు చేశారు. ముసునూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన చాటరాతి లక్ష్మి (40)ని ఈనెల ఒకటో తేదీ సాయంత్రం కొమ్మూరు గ్రామానికి సమీపంలో నిందితుడు కత్తితో నరికిచంపిన సంగతి తెలిసిందే. సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం.. భర్త ఏసుబాబుతోవున్న మనస్పర్థల కారణంగా భార్య పోతవరం గ్రామంలో పుట్టింటి వద్ద ఉంటోంది. భార్య వద్ద ఉంటున్న తన కుమారుడికి బండారుగూడెం చర్చిలో మొక్కుబడి తీర్చాలని పెద్దమనుషుల ద్వారా పిలిపించి భార్య, తన తల్లి లక్ష్మి, బాబాయ్ శెట్టిరంగారావుతో కలిసి బైక్‌పై తిరిగి వెళుతుండగా అత్త లక్ష్మిని నిందితుడు అమానుషంగా కత్తితో నరికి చంపాడు. తన కుమారుడిని తనవద్ద ఉంచేందుకు నిరాకరించి తన కుమారుడిని భార్య, అత్తలు తీసుకువెళ్ళిపోతున్నారన్న కోపంతో ఈ ఘటనకు పాల్పడ్డాడన్నారు. మృతురాలి మరిది శెట్టి రంగారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసుబాబు, కుటుంబ సభ్యులు, 11 మంది పెద్దమనుషుల పై కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. హత్యకు ఉపయోగించిన బైక్‌ను, కత్తిని స్వాధీనపరచుకుని నిందితుడిని నూజివీడు కోర్టులో హాజరుపరిచామన్నారు. ఈ కేసులో కుటుంబసభ్యులు, పెద్దమనుషులపాత్రపై విచారించి తదుపరి చర్యలు చేపడతామన్నారు.

కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే చర్యలు

కంచికచర్ల రూరల్, జనవరి 4: నందిగామ సర్కిల్ పరిధిలో కోడిపందేలు, జూదాలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ ఎ.వి.ఎన్. నరసింహామూర్తి హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సంక్రాంతి పండగ సందర్భంగా కోడిపందేలు, పేకాట నిర్వహించడం నేరమన్నారు. అసాంఘికశక్తుల సమాచారాన్ని 9440796460, 08678-274333లకు ఫోన్ చేసి అందించాలన్నారు. మారుమూల గ్రామాల్లో సైతం సమాచారాన్ని సేకరించేందుకు పోలీసులతోపాటు ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు. దాడుల్లో పట్టుబడితే అరెస్టు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా గోడపత్రికలను ఆటోలకు అంటించి ప్రదర్శన చేశారు. ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

జర్నలిజంలో జనార్దన్‌కు పీహెచ్‌డీ

మచిలీపట్నం-టౌన్, డిసెంబరు4: కృష్ణా విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగంలో గురువారం మొట్టమొదటగా పరిశోధకుడు జె జనార్దన్ పీహెచ్‌డీ అందుకున్నారు. జర్నలిజం హెడ్ ఆచార్య సి వినయ్‌కుమార్ మార్గదర్శకంలో జనార్దన్ పీహెచ్‌డీ చేశారు. తెలుగు సినిమాలను దృష్టిలో ఉంచుకుని 'గ్లోబలైజేషన్ ప్రభావం' అనే అంశంపై జనార్దన్ పరిశోధన చేశారు. ఈ సందర్భంగా ఆయన పబ్లిక్ వైవా ప్రదర్శించారు. పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఆచార్య వి.సత్తిరెడ్డి, డివిఆర్ మూర్తి, ఉపకులపతి ఆచార్య ఎస్ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనచురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



డీజే బుడతడు!

ఒరటిల్వీ ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

ఒరటిల్వీ(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వీ తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!


- చార్లీ చాప్లిన్



చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.

పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.


జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి



వార్తలు


వి.కొత్తపాలెం సమీపంలో చెట్టును ఢీకొన్న ఆటో

చెట్టును ఢీకొన్న ఆటో ఇద్దరికి గాయాలు

కోడూరు, జనవరి 4: కోడూరు నుంచి అవనిగడ్డ వెళుతున్న ప్యాసింజర్ ఆటో ప్రధాన పంట కాలువ వైపు దూసుకెళ్లి చెట్టును ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గురువారం కోడూరు నుంచి అవనిగడ్డ వెళ్తున్న ఆటో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి సడన్ బ్రేక్ వేయటంతో ఒక్కసారిగా పంటకాలువలోకి దూసుకెళ్లి చెట్టును ఢీకొంది. ఈ ఘటనలో డ్రైవర్‌తో పాటు ఆటోలో ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు స్థానికులు తెలిపారు.


ఆత్మహత్య చేసుకొన్న సంపత్‌కుమార్ యాదవ్

బీహార్ యువకుడి ఆత్మహత్య

పమిడిముక్కల, జనవరి 4: ఉయ్యూరు బైపాస్ రోడ్డు ఆర్టీవో ఆఫీస్ సమీపంలోని పొలాల్లో ఒక యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు, బీహారుకు చెందిన ఇద్దరు యువకులు ఉయ్యూరు బైపాస్ రోడ్డులోని ఆర్టీవో కార్యాలయం భవనం పైఅంతస్తులోని ఒక గదిలో గత 10 రోజుల నుంచి ఉంటున్నారు. వారు స్థానిక కేసీపీలో ఆపరేటర్‌గా పనిచేసేందుకు వచ్చారు. వీరిలో సంపత్‌కుమార్ యాదవ్ బుధవారం రాత్రి ఆర్టీవో ఆఫీస్ సమీపంలోని లింగమూర్తి పొలాల్లో ఉన్న చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు. ఫోనులో రెండు రోజుల నుంచి తన ప్రియురాలితో మాట్లాడుతున్నాడని, ఏదో మనస్పర్థల కారణంగా మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై రమేష్‌కుమార్ తెలిపారు. బీహార్‌లోని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామని చెప్పారు.



'షీ టీమ్' నిఘా

- గుడివాడ ప్రధాన సెంటర్లలో మాటు వేస్తున్న షీ టీమ్
- ఆడ పిల్లలను వేధించే ఈవ్‌టీజర్ల ఆటకట్టింపు
- వేధింపులు తగ్గాయంటున్న పోలీసులు, ప్రజలు

గుడివాడ (రాజేంద్రనగర్), జనవరి 4: సమాజంలో రోజు రోజుకీ ఆడపిల్లలపై పెరుగుతున్న వేధింపులను అరికట్టడానికి, ఈవ్‌టీజర్ల ఆటకట్టించడానికి గుడివాడ పట్టణంలో షీ టీమ్ సభ్యులు రంగంలోకి దిగారు. వీరు చాటుమాటుగా ఉంటూ పట్టణంలోని ప్రధాన కూడళ్లు, వీధులలో నిఘా ప్రారంభించారు. అనుమానం వస్తే చాలు ఆకతాయిలను పట్టేస్తున్నారు. పట్టణంలోని కళాశాలలు, పాఠశాలల జంక్షన్‌ల వద్ద రద్దీగా ఉండే ప్రాంతాలు, బస్టాండ్, మార్కెట్ సెంటర్, ఏలూరు రోడ్డు, బైపాస్‌రోడ్డు, రాజేంద్ర నగర్‌లోని విద్యా సంస్థల కూడళ్లలో షీ టీమ్ బృందాలు మాటువేస్తున్నాయి. పట్టణంలోని వన్‌టౌన్ పరిధిలో నలుగురు షీ టీమ్ సభ్యులు రెండు బృందాలుగా, టూటౌన్ పరిధిలో నలుగురు సభ్యులు రెండు బృందాలుగా ఏర్పడి పట్టణమంతా కలియ తిరుగుతున్నారు.

షీ టీమ్ సభ్యులు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యాసంస్థల వద్ద, అలాగే సాయంత్రం 4 నుంచి 9 గంటల వరకు పట్టణంలోని ప్రధాన రహదారులు, పార్కులు, స్టేడియం, యువత ఫాస్ట్‌ఫుడ్స్ తినే ప్రాంతాల్లో నిఘా వేస్తున్నారు. గతంలో దనియాలపేట, చెంచుపేట తదితర ప్రాంతాల్లో విద్యా సంస్థల వద్ద ఈవ్‌టీజర్లు యువతులను వేధించేవారు. అందువల్ల ఎక్కడయితే టీజింగ్‌కు అవకాశం ఉందో ఆ ప్రాంతంలో నిఘా అధికం చేస్తారు. ముఖ్యంగా గౌరీశంకర్‌సెంటర్, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు అధికంగా వచ్చిపోయే చిన్న శివాలయం వీధులు, కె.టి.ఆర్ మహిళా కళాశాల రోడ్డులో షీ బృందాలు తిరుగుతూ నిఘా పెట్టారు. గ్యాంగ్‌లుగా అరుగులపై కూర్చొని వచ్చిపోయే వార్ని కామెంట్లు చేసే ఆకతాయిలను ఇప్పటికే అరికట్టారు. రెండు స్టేషన్ల పరిధిలో షీ టీమ్‌లు ఏర్పాటైన రెండు నెలల్లోనే 30 మందికి పైగా ఆకతాయిలను అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు సైతం హెచ్చరించి వదిలారు. అయితే బైపాస్ రోడ్డులో మాత్రం నిఘా మరింత పెంచవలసిన అవసరం ఉంది.

వేధింపులు తగ్గాయి: సీఐ రమణ



రెండు నెలల్లో షీ బృందాలతో దాదాపుగా వేధింపులు అరికట్టాం. ఈవ్‌టీజర్లు చాలా మంది చదువుకునే యువకులు కావడం వల్ల మొదటిసారి కౌన్సెలింగ్‌తో వదిలేస్తున్నాం. దాతలు ముందుకు వస్తే పట్టణంలోని ప్రధాన సెంటర్లలో నేరాల అదుపుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం.

ప్రస్తుతం ధైర్యంగా ఉంది: గోళ్ల రమేష్



ప్రస్తుతం షీ బృందాలు ఉన్నాయని తెలిసి ఆకతాయిలు తగ్గారు. అందువల్ల ఆడపిల్లల్ని ఒంటరిగా పంపడానికి భయపడట్లేదు. కళాశాలలకు వెళ్లి దింపి, మళ్లీ తీసుకురావాల్సిన అవసరం తగ్గింది.

రాత్రిపూట భయం వేసేది: కె.తేజ, డిగ్రీ విద్యార్థిని



రాత్రివేళల్లో ఇంట్లో నుంచి ఏదైనా కొనక్కోవడానికి వెళ్లాలంటే భయం వేసేది. షీ బృందాలు వచ్చాక అల్లరిమూకలు తగ్గాయి. ప్రస్తుతం ధైర్యంగా ఉంది.

ఇంకా చాలా మందికి తెలీదు: ఎస్‌కె.రేష్మ, విద్యార్థిని



షీ టీం విధులు చాలా మంది ఆడపిల్లలకు తెలీదు. షీ టీం గూర్చి అందరికీ అవగాహన కల్పించాలి. అప్పుడు ఆడపిల్లలు స్వేచ్ఛ తమ పని చేసుకొని అవసరం అయితే షీ బృందాలకు ఫిర్యాదు చేస్తారు.


పల్లిపాలెంలో అధికారులతో వాదులాడుతున్న డ్వాక్రా మహిళలు, లక్ష్మీపురంలో అధికారులపై మండిపడుతున్న గ్రామస్థులు

గత జన్మభూమి దరఖాస్తులే పరిష్కరించలేదు..

- అధికారులపై గ్రామస్థుల మండిపాటు
- పల్లిపాలెం, లక్ష్మీపురం గ్రామాల్లో జన్మభూమి సభలు రసాభాస

కృత్తివెన్ను, జనవరి 4: నాలుగో విడత జన్మభూమిలో ఇచ్చిన దరఖాస్తులే పరిష్కారం కాలేదు.. మళ్లీ ఐదో విడత జన్మభూమిలో మేం అది చేశాం, ఇది చేశామంటూ చెప్పుకోవటానికి వచ్చారా.. అంటూ లక్ష్మీపురం గ్రామస్థులు అధికారులపై మండిపడ్డారు. గురువారం పల్లిపాలెం, లక్ష్మీపురం గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం రసాభాసగా సాగింది. అధికారులతో గ్రామస్థులు వాగ్వాదానికి దిగడంతో సభ వాడివేడిగా జరిగింది. తొలిత పల్లిపాలెం పంచాయతీలో డ్వాక్రా మహిళలు తమకు వడ్డీలేని రుణాల పేరుతో ఇస్తున్న అప్పులకు ఏవేవో సాకులతో వేలాది రూపాయిల ఖర్చులతో పాటు లక్షల రూపాయిల వడ్డీలను పిండేస్తున్నారంటూ మండిపడ్డారు. గ్రామంలో మత్స్యకార సంఘానికి ఎన్నికలు నిర్వహించకుండా ఓ వ్యక్తిని ప్రెసిడెంట్‌గా కొనసాగిస్తూ, మత్స్యశాఖ అధికారులు లక్షలాది రూపాయిలను దండుకుంటున్నారంటూ వాగ్వాదానికి దిగారు. దీంతో రచ్చరచ్చ జరగటంతో అధికారులు అర్ధంతరంగా సభను ముగించేశారు.

లక్ష్మీపురంలో జరిగిన సభ ప్రారంభంలోనే గ్రామస్థులు అధికారుల తీరును తప్పుబట్టారు. గడిచిన నాలుగు జన్మభూమిల్లో ఇచ్చిన దరఖాస్తులు నేటికీ పరిష్కారం కాలేదని, ఇక జన్మభూమి ఎందుకంటూ అధికారులను నిలదీశారు. అర్హులైన వృద్ధులకు పింఛన్లు ఎందుకివ్వటం లేదని ప్రశ్నించారు.

జన్మభూమి కార్యక్రమంలో మీరు ప్రసంగాలు చేయటానికే సరిపోతుందని, ప్రజాసమస్యలు మీకు పట్టావా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, ఎంపీపీ వలవల సత్యనారాయణ, జడ్పీటీసీ ఒడుగు తులసిరావు, తహసీల్దారు భరత్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలతో సరి

జన్మభూమి - మాఊరు కార్యక్రమం పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో సాగిపోతుందే తప్ప ప్రజాసమస్యలు అధికారులకు పట్టటం లేదని పలువురు తప్పుబట్టారు. కొంత సేపు ప్రసంగం తరువాత నుంచి పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలే తప్ప, కనీసం ఏఒక్క అధికారి కూడ మీ సమస్యలేంటని ప్రశ్నించిన దాఖాలాలే లేవని ప్రజలు విమర్శిస్తున్నారు.

చీరల దొంగల ముఠా అరెస్టు

విజయవాడ క్రైం, జనవరి 4: చీరలు కొనటానికి వచ్చినట్లు నటించి విలువైన చీరలను దొంగలించే ముఠాను గురువారం సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. విజయవాడ యనమలకుదురుకు చెందిన కంపా రత్నాలు, రామలింగేశ్వరనగర్‌కు చెందిన దేవరకొండ సుభాషిణి, దేవరకొండ శారద, కట్టా యశోద, సాదుపాటి వెంకటేశ్వరమ్మ, సాదుపాటి తిరుపతమ్మ, జి.కొండూరు మండలం చెవిటూరుకు చెందిన పొన్నూరు మల్లి, చిలుకూరి నాగమణి అలియాస్ బుజ్జి, గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన చదల కనకదుర్గ వరుసకు బంధువులు. వీరందరూ విజయవాడ పరిసర ప్రాంతాల్లో ఇళ్ళను అద్దెకు తీసుకున్నారు. డబ్బున్న వ్యక్తుల్లాగా వేషధారణ చేసి విజయవాడ, ఇతర రాష్ట్రాల్లోని చీరల షాపులకు వెళ్లి ఖరీదైన చీరలను చూపించమని అడిగి షాపువారిని మాటల్లో పెట్టి చీరలను కొంగులలో దోపుకుని జారుకుంటారు. ఈ నెల 2న తాడిగడప సెంటర్‌లోని చీరల షాపులో ఏడు చీరలను దొంగలించారు. షాపు యజమాని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.

రేషన్‌షాపుల తనిఖీ

గంపలగూడెం, జనవరి 4: మండలంలోని వినగడప, అనుముల్లంక గ్రామాల్లో గల రేషన్‌షాపులను విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీ చేశారు. వినగడప రేషన్‌షాపు నెంబర్ 6లో 14 క్వింటాళ్ల బియ్యం, అనుముల్లంక రేషన్‌షాపులో బియ్యం ఉండవలసిన వాటికంటే తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో సంబంధిత రేషన్‌షాపు యజమానులపై 6ఎ కింద కేసు నమోదుచేసి ఆ షాపుల నిర్వహణను సమీపంలో ఉన్న రేషన్‌షాపుల యజమానులకు అప్పగించారు. ఈ తనిఖీలో విజిలెన్స్ డీఎస్పీ సత్యానందం, తిరువూరు సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దారు రామచంద్రరాజు, వీఆర్వోలు మహేశ్వరరావు, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అనధికార లే అవుట్‌లకు అనుమతిచ్చిన ఆరుగురి సస్పెన్షన్

ఇద్దరు కమిషనర్లు, ఇద్దరు టీపీఎస్‌లు, టీపీడీవో, జూనియర్ అసిస్టెంట్‌పై వేటు

పెడన, జనవరి 4: పట్టణంలో అనధికార లే అవుట్‌లకు అనుమతి ఇచ్చారన్న కారణంగా గతంలో పెడన మునిసిపాలిటీలో పనిచేసిన ఐదుగురిని, ప్రస్తుతం పనిచేస్తున్న ఒకరిని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కరికాల వల్లవన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెండ్ అయిన వారిలో ఇద్దరు కమిషనర్లు, ఇద్దరు టీపీఎస్‌లు, ఒక టీపీడీవో, ఒక జూనియర్ అసిస్టెంట్ ఉన్నారు. పట్టణంలో 353, 28/166, 301/1, 479/3,4,5 , 482/1 బి తదితర సర్వే నెంబర్లలో గల భూములలో గతంలో లే అవుట్లు ఏర్పడ్డాయి. అనధికారికంగా ఈ లే అవుట్లను ఏర్పాటు చేశారన్న ఫిర్యాదులు అందడంతో విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు విచారణ నిర్వహించారు. ఈ విచారణలో రియల్టర్లతో కుమ్మక్కై డెవలప్‌మెంట్ చార్జీలు, 10 శాతం ఓపెన్ స్పేస్ చార్జీలు వసూలు చేయకుండానే లే అవుట్లకు అనుమతులు ఇచ్చినట్టు నిర్ధారణ అయింది.

దీంతో గతంలో ఇక్కడ కమిషనర్లుగా పనిచేసిన బి.సంగీతరావు, ఎం.గోపాలరావు, జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన ఎం.వినోద్‌కుమార్, టీపీడీవోగా పనిచేసిన పడమట వెంకటేశ్వరరావు, టీపీఎస్ గా పనిచేసిన కె.హరిప్రసాద్, ప్రస్తుతం టీపీఎస్‌గా పనిచేస్తున్న బళ్ల గోవిందకుమారిని సస్పెండ్ చేశారు.

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. **Recently Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above

19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/ common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these



24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్‌సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
1) రుగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. సెక్స్‌టెంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
1) ల్యాటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టెట్ / డిఎస్సీ

ప్రత్యేకం



4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
1) పోస్టర్ 2) డయేరియా
3) మాక్ అఫ్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
3) అయస్కాంత ధృవాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
1) యురేకా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్ధిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. పరిపృచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) ------------తరగని శక్తి వనరు
3) -----------గ్యాస్------శక్తి------
4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
1) సాకెట్ 2) జాక్సన్
3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ


40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

సినిమాలు

నటరాజ్	: 10	సిరికృష్ణ	: ఒక్కక్షణం
రేవతి	: మళ్ళీరావా	సిరి వెంకట్	: ఎంసీఏ
మినీ రేవతి	: జూలియట్ లవర్‌ఆఫ్ ఇడియట్	వెంకటేశ్వర	: టైగర్ జిందాహై
వినాయక్	: టు కంట్రీస్	రామ్‌శాంతి	: సీతరామునికోసం
		బృందావన్	: తొలిపరిచయం
		రామరాజు	: హలో

సంక్షిప్తం



సావిత్రిబాయ్‌పూలే జయంతి ఉత్సవాల్లో కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులపై గురుతర బాధ్యత

మచిలీపట్నం-కల్చరల్, జనవరి 4: ఈ ఏడాది విద్యారంగం అభివృద్ధికి ఉపాధ్యాయులపై గురుతర బాధ్యత ఉందని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఎం.వి.రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక షార్కీ బాలికల వసతి గృహంలో గురువారం సావిత్రీబాయ్‌పూలే జయంతి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులను కన్నబిడ్డలుగా చూస్తున్నారన్నారు. షార్కీ బాలికల ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయిని ఎస్.మనోరమణి మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల వారు విద్యావంతులైతేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. బాలికల విద్య కోసం షార్కీ హైస్కూల్ చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తూము సతీష్‌కుమార్, చిన్నం బాబూరావు, రాధిక, దాసరి చిన్నా, శ్రీకాంత్, రాజు, చిన్నం శ్రీహరి, రత్నరాజు, మణి, మార్టిన్, గమానియేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోరమణిని ఘనంగా సత్కరించారు.

స్వచ్ఛ భోగిరెడ్డిపల్లికి రూ.5 వేల విరాళం

మచిలీపట్నం - రూరల్, జనవరి 4: మండల పరిధిలోని భోగిరెడ్డిపల్లిలో గ్రామ సర్పంచ్ తమ్మన ప్రభావతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి గురువారం ఢిల్లీ ఆంధ్రాభవన్ కమిషనర్ అర్జా శ్రీకాంత్ ఐదు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో విద్యార్థులు, చిన్నారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల వేగంగా స్వచ్ఛభోగిరెడ్డిపల్లి తయారవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

పామర్రు, జనవరి 4: పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. స్థానిక కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆమె సందర్శించారు. పదో తరగతిలో ప్రథమస్థానంలో జిల్లా నిలిచేందుకు కృషి జరుగుతోందని ఆమె అన్నారు.

రూ.100 కోట్లతో పట్టణాన్ని తీర్చిదిద్దాం

పదో వార్డు జన్మభూమి సభలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం-టౌన్, జనవరి 4: పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ పేదరికాన్ని పారద్రోలే విధంగా అడుగులు వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పట్టణంలోని పదో వార్డులో గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. పేదలకు చంద్రన్న బీమా బాండ్లు, సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వంద కోట్ల వ్యయంతో పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దామన్నారు. ముస్లిం మైనార్టీలు ఎక్కువగా ఉండే పదో వార్డులోని పేదలకు మైనార్టీ రుణాలు అందించామన్నారు. టీడీపీ రాష్ట్ర నాయకుడు కొనకళ్ల బుల్లయ్య మాట్లాడుతూ, ప్రజాక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారన్నారు. టీడీపీ పాలనలో పట్టణంలో రోడ్లు వేయించామని, రిజర్వాయర్లు నిర్మిస్తున్నామన్నారు. కార్పొరేషన్ల ద్వారా ప్రజలకు రుణాలు అందిస్తూ ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ గౌసియాబేగం, నాయకులు ఇలియాస్‌పాషా, యెండూరి సురేష్, బోలెం హరిబాబు, మార్కెట్‌యార్డు చైర్మన్ చిలంకుర్తి తాతయ్య, కమిషనర్ జస్వంతరావు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రిక తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 11, 12 వార్డులలో కూడా జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు ఇళ్ల స్థలాలు కావాలని, ఇతర సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు.



జన్మభూమి సభలో చంద్రన్న బీమా కార్డు అందజేస్తున్న మంత్రి రవీంద్ర. చిత్రంలో కౌన్సిలర్ గౌసియాబేగం, కొనకళ్ల బుల్లయ్య, చైర్మన్ బాబాప్రసాద్ తదితరులు

ఘనంగా కరుమారి అమ్మవారి ఉత్సవాలు

మచిలీపట్నం-కల్చరల్, జనవరి 4: బందరు బచ్చుపేటలో వేంచేసియున్న శ్రీకరుమారి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ సప్తమ వార్షిక మహోత్సవాలలో భాగంగా అమ్మవారి జన్మనక్షత్రమైన పుష్యమీ నక్షత్రం సందర్భంగా గురువారం వీరంగం, చండీహోమం నిర్వహించారు. వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి శాంతి కల్యాణం వైభవంగా జరిగింది. 7న బాలాజీ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి భజన కార్యక్రమం, అనంతరం అన్నసమారాధన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

సాయిబాబాకు అర్చనలు

మచిలీపట్నం-టౌన్, జనవరి 4: బుట్టాయిపేటలోని సాయిబాబా మందిరంలో గురువారం వైభవంగా అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని బాబాకు మంగళహారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త భట్రాజు రాంబాబు, వెంకటేశ్వరరావు, రామశేషయ్య, మురళీ తదితరులు పాల్గొన్నారు.



సుల్తానగరంలో జన్మభూమి ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచ్ వెంకటదాసు, విద్యార్థులు

పరిసరాల శుభ్రతతో ఆరోగ్య పరిరక్షణ

మచిలీపట్నం - రూరల్, జనవరి 4: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్య పరిరక్షణ కలుగుతుందని సుల్తానగరం గ్రామ సర్పంచ్ మట్టా వెంకటదాసు అన్నారు. మండల పరిధిలోని సుల్తానగరంలో గురువారం నిర్వహించిన జన్మభూమి ర్యాలీలో సర్పంచ్ మాట్లాడారు. ఎంపీయూపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరుగుదొడ్ల వినియోగం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గాలిపటాలు ఎగరవేయడంతోపాటు పలు క్రీడలు నిర్వహించారు. హెచ్‌ఎం బొప్పన విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, ఎంపీటీసీ మురాల దేవి, ఫీల్డ్ అసిస్టెంట్ అనిత పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో ప్రజల ఆర్థికాభివృద్ధి

మచిలీపట్నం - రూరల్, జనవరి 4: మండల పరిధిలోని కానూరులో గ్రామ సర్పంచ్ గోపు వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన సమావేశంలో మరుగుదొడ్డి వినియోగం వలన కలిగే ప్రయోజనాలను ఏఎంసీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ గ్రామస్థులకు వివరించారు. ప్రజల ఆరోగ్య భద్రతతోపాటు, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. హెచ్‌ఎం హరనాథ్, ఉపాధ్యాయులు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



కానూరులో జన్మభూమి సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ వెంకటేశ్వరమ్మ తదితరులు



అయ్య గారికి దండం పెట్టూ..

- బందరు పురవీధుల్లో గంగిరెద్దుల సందడి..
- సన్నాయి ఊదుతూ, డోలు వాయిస్తూ జానపద గీతాలతో అలరిస్తున్న కళాకారులు

మచిలీపట్నం-కల్చరల్, జనవరి 4: అయ్య గారికి దండం పెట్టూ... అమ్మగారికి దండం పెట్టూ... అంటూ గంగిరెద్దులను ఆడిస్తూ కళాకారులు పట్టణంలో సందడి చేస్తున్నారు. సంక్రాంతి పండుగ దగ్గరపడుతుండటంతో పట్టణంలో వీధి వీధినా గంగిరెద్దులు సందడి చేస్తున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు, స్థానిక సుల్తానగరం రామాలయం వద్ద నివాసం ఉంటున్న గంగిరెద్దుల వారు పురవీధుల్లో తెల్లవారుజాము నుంచే పర్యటిస్తున్నారు. సంప్రదాయ రీతిలో గంగిరెద్దులను ఆటలాడిస్తున్నారు. సన్నాయి ఊదుతూ, డోలు వాయిస్తూ ఇంటింటికి తిరిగి భిక్షాటన చేస్తున్నారు. యజమానులు ఇచ్చే దుస్తులు స్వీకరిస్తున్నారు. వివిధ కళా సాంస్కృతిక సంస్థల నుంచి అవార్డులందుకున్న వీరయ్యదళం మూడు గంగిరెద్దులతో తిరుగుతున్నారు. ఆశించిన విధంగా బహుమతులు రానప్పటికి ఈ కళాకారులు తమ సంప్రదాయాన్ని విడిచిపెట్టడం లేదు. నందికేశ్వరునిగా భావిస్తూ ఆరాధించే గంగిరెద్దు కళాకారులు బసీ-ఏ తెగకు చెందిన వారు. ఏడాదంతా గంగిరెద్దులను మేపుతూ నెల రోజుల పాటు బందరు వీధుల్లో తిరగడం అలవాటై పోయిందని వీరు అంటున్నారు. ఈ బృందంలో వీరయ్య, మునలయ్య, వెంకటేశు, దుర్గయ్యలు శివుడు, వెంకటేశ్వరస్వామిపై జానపద గీతాలు ఆలపిస్తూ ఆకట్టుకుంటున్నారు. ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వీరు కోరుతున్నారు.



సన్నాయి, డోలు వాయిస్తూ గంగిరెద్దులను ఆడిస్తున్న కళాకారులు

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	89, 96, 106
చికెన్ విత్ స్కిన్	172
చికెన్ స్కిన్‌లెస్	182

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	86
రిటైల్ ధర	108
చికెన్ విత్ స్కిన్	157
చికెన్ స్కిన్‌లెస్	178

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,04,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.28,300
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.88



హిందూ కళాశాలలో యువ కెరటాలకు సిద్ధమవుతున్న వేదిక

నలుదిశలా బందరు కీర్తి

- దోహదపడుతున్న యువ కెరటాలు
- 6, 7 తేదీల్లో ఐదో విడత నిర్వహణ: మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : బందరు కీర్తిని నలుదిశలా వ్యాపింప చేయడానికి యువకెరటాలు దోహదపడుతున్నాయని రాష్ట్ర న్యాయశాఖ క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈనెల 6, 7 తేదీలలో ఐదో విడత యువ కెరటాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వాటి వివరాలను స్థానిక హిందూ కళాశాల ప్రాంగణంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 2014 నుంచి మచిలీపట్నంలో యువకెరటాల నిర్వహణ జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాలకు యువత ఎంతగానో ఆకర్షితులయ్యారన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేసేందుకు స్థానికంగా 200 మంది విద్యార్థులు వలంటీర్లుగా పనిచేస్తున్నా రన్నారు. గతం కంటే సక్సెస్‌గా యువకెరటాలు నిర్వహిస్తామన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు శనివారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాద రావు, ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబు, ఎంపీ కొనకళ్ళ నారాయణరావు పాల్గొంటారన్నారు. రెండో రోజు ఆదివారం రోడ్డు రవాణా శాఖ మంత్రి కె.అచ్చయ్యనాయుడు, డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు పాల్గొంటారన్నారు. ఈ రెండు రోజుల పాటు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, ఆటలు, పాటల పోటీలు ఉంటాయన్నారు. ఎస్పీ బాలు, కోటి టీమ్‌కు చెందిన గాయకులతో పాడుతా తీయగా, బోల్ బేబీ బోల్ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రముఖ సినీహీరో కృష్ణ కుమార్తె మంజుల నిర్మించిన " మనసుకు నచ్చింది " సినిమా ఆడియో రిలీజ్ ఫంక్షన్ యువకెరటాల ముగింపులో ఉంటుందన్నారు. యువత గుండెల్లో పదిలమవుతున్న యువ కెరటాల కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. టీడీపీ రాష్ట్ర నాయకులు కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య) మాట్లాడుతూ, ఐదేళ్ళుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా మచిలీపట్నంలో యువ కెరటాల నిర్వహణ జరుగు తోందన్నారు. పట్టణ ప్రజలు, విద్యార్థులు ఈ కార్యక్ర మంలో పాలు పంచుకోవాలన్నారు. గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, వైస్ ఛైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, నాయకులు ఇలియాస్‌పాషా, కుంచేనాని, నారగాని ఆంజనేయప్రసాద్, గనిపిశెట్టి గోపాల్, యువరాజు, ఖాజా, రాజా, నరహరశెట్టి అచ్యుతరావు, బొడ్డు నాగరాజు, పిప్పళ్ళ కాంతారావు పాల్గొన్నారు.

శ్రీకాకుళేశ్వరస్వామికి వైభవంగా లక్ష తులసీ పూజ

శ్రీకాకుళం (ఘంటసాల), జనవరి 4 : భూ సమేత కాకుళేశ్వరస్వామికి గురువారం లక్ష తులసీ పూజా కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. దేవాలయ వేదపండితులు అగ్నిహోత్రం భాస్కరాచార్యుల ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహ సుదర్శన పాండరీక యజ్ఞంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం లోకకళ్యాణార్థం శాంతికళ్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. తొలుత దేవాలయ ముఖ మండపంలో పుష్పయాగోత్సవం కార్యక్రమాన్ని దేవాలయ ఈవో ఎం.శారదాకుమారిచే పండితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పూజాద్రవ్యాలతో ఊరేగింపు కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పుష్పయాగ పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆలయ ఈవో శారదాకుమారి

నృత్య పోటీల్లో కైకలూరు విద్యార్థినుల ప్రతిభ

కైకలూరు, జనవరి 4: దిహానర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు వారు నిర్వహించిన కూచిపూడి నృత్యపోటీల్లో కైకలూరు నేషనల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చూపారు. విజయవాడలో నిర్వహించిన నృత్య పోటీల్లో నేషనల్ స్కూల్ విద్యార్థులు పి.గాయత్రి 9వ తరగతి, డి.తన్మయి 8వ తరగతి, కె.జ్యోతిక 5వ తరగతి, ఎస్.అమృత, జి.విష్ణు 4వ తరగతిలు ప్రతిభ చూపి జిల్లా స్థాయిలో ప్రతిభా అవార్డులతో పాటు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఢిల్లీలో నిర్వహించిన కూచిపూడి నాట్య పోటీల్లో జి.వనిత, వి. నాగపూజితలు సీనియర్ విభాగంలో బంగారు బహుమతులను, ప్రశంసా పత్రాలను గెలుపొందారు. విద్యార్థులు విజయం సాధించడంపట్ల డైరెక్టర్ చంద్రమోహన్, ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు అభినందనలు తెలిపారు.



నృత్య ప్రదర్శనలో ప్రతిభ చూపిన నేషనల్ విద్యార్థులు

వేణుగోపాలస్వామికి మంత్రి ఉమా పూజలు

గంపలగూడెం, జనవరి 4: నెమలి వేణుగోపాలస్వామిని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గురువారం రాత్రి దర్శనం చేసుకున్నారు. ఆయనకు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా ఆలయ గర్భగుడి చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణలు చేసి స్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మంత్రి దేవినేనికి ఆలయ ఛైర్మన్ స్వామి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వడ్లమూడి వెంకట్రావు, టీడీపీ నాయకులు చిరుకూరి రాజేశ్వరరావు, కొండలరావు, దిరిశాల వెంకటకృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



ఎస్జీఎస్‌లో అంతర కళాశాలల పోటీలు నేడు, రేపు

జగ్గయ్యపేట, జనవరి 4: స్థానిక గెంటేల శకుంతలమ్మ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో బాగంగా శుక్ర, శనివారాల్లో రాష్ట్రస్థాయి అంతర కళాశాలల పోటీలు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ఎస్.ఈశ్వరయ్యశెట్టి తెలిపారు. శుక్రవారం ఉదయం గం.10లకు విద్యార్థులు-ఆత్మహత్యలు అనే అంశంపై వక్తృత్వ పోటీ, శనివారం ఉదయం గం.10లకు లలిత సంగీతం పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.

శతాధిక వృద్ధుడి మృతి



కృత్తివెన్ను, జనవరి 4: శతాధిక వృద్ధుడు జల్లా బ్రాహ్మణుడు (110) గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు. మండల పరిధిలోని నిడమర్రు పంచాయతీ ఒర్లగొందితిప్ప గ్రామానికి చెందిన బ్రాహ్మణుడు 110 ఏళ్లు ఆరోగ్యంగా జీవించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. చనిపోయే వరకు తన పని తానే చేసుకునేవాడన్నారు. మృతునికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె కాగా ఆయన వంశంలో మొత్తం 86 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని భౌతికకాయాన్ని పలువురు సందర్శించి, నివాళులు అర్పించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5 , 6, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ


పాంప్లెట్ చేపలు


పీతలు


నాలుకలు


యత్ర రొయ్యలు



మత్స్య సంపద

సముద్రంలోని మత్స్యసంపద మత్స్యకారుల పాలిట వరంగా మారుతోంది. నిన్న మొన్నటి వరకు వలల్లో చేపలు పడక దిగాలు పడ్డ మత్స్యకారుల ముఖాల్లో చిరునవ్వులు కనబడుతున్నాయి. చలిగాలులు వీచడంతో సముద్ర గర్భంలో ఉన్న చేపలు బయటకు వచ్చి జాలర్ల వలల్లో చిక్కుతున్నాయి. వేటకు వెళితే చేపలు పడక, పనులు లేక పస్తులుంటున్న గిలకలదిండి మత్స్యకారుల ముఖాల్లో రెండు నెలల తరువాత మళ్లీ ఆనందం కనబడుతోంది. లక్షలు వెచ్చించి మరబోట్లు, ఫైబర్ బోట్లు నిర్మించుకుని కనీసం పెట్టుబడులకు వడ్డీలు కూడా గిట్టుబాటు కాక డీలా పడిన బోటు యజమానులకు ఊరట కలుగుతోంది. దీంతో లంగరు వేసిన పడవలు మళ్లీ వేటకు వెళుతున్నాయి. ఇదొక శుభశకునంగా మత్స్యకారులు భావిస్తున్నారు. సముద్ర ముఖద్వారం వద్ద డ్రెడ్జింగ్ జరిపితే చేపల వేట మరింత ఆశాజనకంగా ఉంటుందని మత్స్యకారులు అంటున్నారు. గిలకలదిండిలోని ఈ ఫిషింగ్ హార్బరును అభివృద్ధి చేస్తే మేలైన, నాణ్యత గల చేపలను ఇతర ప్రాంతాలకు దిగుమతి చేసే అవకాశాలు ఏర్పడతాయి. ప్రస్తుతం వైవిధ్యం గల చేపలు వలల్లో పడుతున్నాయి. నీటి చేపలు, పీతలు, చప్పటి గురకలు, ఎర్ర రొయ్యలతో పాటు ఎర్ర చేపలు, చిన్న మీసాలు, పెద్ద మీసాలు, నాలుకలు పడుతున్నాయి. మాంసాహారులు ఇష్టపడే కానాగంతలు, ఫాంప్లట్ చేపలు మత్స్యకారులకు చిక్కుతున్నాయి.

- మచిలీపట్నం-టౌన్


టేకు చేపతో అప్పారావు

ఆక్షన్ హాలు అభివృద్ధి చేయాలి

వేటాడిన చేపలను వేలం వేసుకునేందుకు వీలుగా గిలకలదిండి హార్బరులోని ఆక్షన్ హాలును అభివృద్ధి చేయాలి. ఇందుకు మత్స్యశాఖ ముందుకు రావాలి. ఫిషింగ్ యార్డులో మత్స్యకారులకు మరుగుదొడ్లు, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి.

- మేరుగు రాజు


పాము రకం చేపతో..

సంక్షిప్తం

ముందస్తు ప్రణాళికతో మంచి ఫలితాలు సాధించాలి

ఆర్జేడీ, డీఈవో దేవానందరెడ్డి



ఆగిరిపల్లి, జనవరి 4: ఉపాధ్యాయులు ముందస్తు ప్రణాళిక ద్వారా ఉత్తమఫలితాలు సాధించాలని రీజనల్ జాయింట్ కలెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, డీఈవో దేవానందరెడ్డి ఆదేశించారు. స్థానిక జడ్పీపాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థుల ప్రమాణాలను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను సబ్జెక్టుల వారీగా తెలుసుకున్నారు. టెన్త్‌పరీక్షలకు మరో రెండునెలలు గడువుఉన్నందున ఉపాధ్యాయులు ఒక ప్రణాళిక ప్రకారం విద్యార్థులను పరీక్షలకు సమాయత్తం చేసి 10/10 జి.పి.ఏ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎమ్ కొవ్వలి ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతమ్మ దేవస్థాన క్యాలెండర్ ఆవిష్కరణ


తిరుపతమ్మ దేవస్థాన నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న చైర్మన్, ఈవో తదితరులు..

పెనుగంచిప్రోలు, జనవరి 4: తిరుపతమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌లను గురువారం చైర్మన్ కర్ల వెంకట నారాయణ, ఈవో ఎం.రఘునాథ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మాదల వనజ, డీఈ రమ, ఏఈవో మేడా గోపాలరావు, ఏఈ రాజు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వండి

● ఆత్మగౌరవ దీక్ష ర్యాలీలో కలెక్టర్ లక్ష్మీకాంతం

పామర్రు, జనవరి 4 : సమాజంలో ప్రతి పౌరుడు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నిచ్చి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా నిలవాలని కలెక్టర్ లక్ష్మీకాంతం పిలుపునిచ్చారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన ప్రజా చైతన్య ర్యాలీలో విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా 1044 వ్యాధులకు చికిత్స అందిస్తున్నదన్నారు. అభివృద్ధి దిశలో పయనించే గ్రామ పంచాయతీలకు రేటింగ్‌లు కేటాయిస్తా రన్నారు. ఇప్పటికే జిల్లాలో మూడు మండలాలకు రేటింగ్ దక్కడం స్ఫూర్తిదాయకమన్నారు. స్వచ్ఛ కృష్ణా జిల్లా సాధన కోసం సమిష్టిగా కృషి చేద్దామన్నారు. 2019 నాటికి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు నీటి కుళాయి లు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంద న్నారు. సంపూర్ణ పారిశుధ్యం అమల్లో భాగంగా ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మాణం తప్పనిసరి అన్నారు. ప్రజలు సమస్యలపై ప్రభుత్వం చుట్టూ తిరగాల్సిన రోజులు పోయి ప్రభుత్వమే సమస్యల పరిష్కార సాధన కోసం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాల ద్వారా ప్రజల ముందుకు వస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకుని పరిష్కరించుకోవాలని ప్రజల్ని కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన సాధికార మిత్రలు గ్రామాల్లో ఉత్తమమైన సేవలందించాలని ఆదేశించారు. సాధికారిత సర్వేలో పేరు నమోదైన వారికి రేషన్ కార్డులు సత్వరమే అందించేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. 5వ విడత జన్మభూమి ద్వారా 6 లక్షల మందికి వివిధ ప్రభుత్వ పథకాల వల్ల లబ్ధి చేకూరుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత గ్రామైఖ్య సంఘాలదేనన్నారు. తొలుత హైస్కూల్ విద్యార్థులతో మరుగుదొడ్ల ఆవశ్యకత, పరిసరాల పరిశుభ్రత మీద ఎంత అవగాహన ఉందో ముఖాముఖి అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రజా చైతన్య ర్యాలీలో గ్రామ సర్పంచ్ దేవరకొండ రోహిణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.రాజ్యలక్ష్మి, తహసీల్దార్ మట్టా పద్మకుమారి, హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ వల్లూరిపల్లి చక్రవర్తి, ప్రధానోపాధ్యాయులు ఎస్.పద్మజ, అర్ఐ ఆనంద్, వీఆర్వోలు మీనా, శివ, వార్డు సభ్యులు మల్లెల బాబురావు, దుర్గగుడి పాలకమండలి సభ్యులు పామర్తి విజయశేఖర్, ఇస్మాయిల్‌బేగ్, ప్రైవేట్ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


ఆత్మగౌరవ దీక్ష ర్యాలీలో కలెక్టర్ లక్ష్మీకాంతం, డీఈవో రాజ్యలక్ష్మి తదితరులు

పంచాయతీ భవనాన్ని కూల్చడానికి అనుమతినివ్వండి...

పామర్రు పంచాయతీ నూతన కార్యాలయ భవనం నిర్మాణానికి అవరోధంగా ఉన్న పాత భవనాన్ని కూల్చడానికి తక్షణమే అనుమతినివ్వాలని పామర్రు గ్రామ సర్పంచ్ రోహిణి కలెక్టర్ లక్ష్మీకాంతంకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికార్లతో చర్చించి తక్షణమే అనుమతులకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.

వ్యాయామంతో మానసిక ఉల్లాసం

● నందిగామలో జిమ్‌ను ప్రారంభించిన డీఎస్పీ రాధేష్ మురళి



జిమ్ చేస్తున్న డీఎస్పీ రాధేష్ మురళి

నందిగామ, జనవరి 4: శారీరక వ్యాయామం శరీర దారుఢ్యాన్నే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని, ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని నందిగామ డీఎస్పీ రాధేష్ మురళి కోరారు. గురువారం నందిగామ మినీ స్టేడియంలో రూ. 17 లక్షల వ్యయంతో అధునాతన వసతులతో ఏర్పాటు చేసిన జిమ్‌ను ఆయన ప్రారంభించారు. పరికరాలను పరిశీలించి కొద్ది సేపు జిమ్ చేసిన ఆయన మాట్లాడుతూ, పెద్దపెద్ద నగరాలలో మాత్రమే అందుబాటులో ఉండే అధునాతన పరికరాలు నందిగామలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిమ్ చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎంతో లబ్ధి చేకూరుతుందని, నిత్య జీవితంలో ఉండే పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తుందన్నారు. మినీ స్టేడియంలో మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జిమ్‌ను, స్టేడియం ట్రాక్‌ను ఆయన పరిశీలించారు. ఇటీవల ఏర్పాటు చేసిన క్రికెట్ నెట్‌ను పరిశీలించి, క్రీడాకారులతో కలసి కొద్ది సేపు నెట్ ప్రాక్టీస్ చేశారు. అనంతరం పార్క్‌ను, చిన్నారుల ఆట స్థలాన్ని పరిశీలించారు. నందిగామ పట్టణ ప్రజలకు ఈ స్టేడియం వరం వంటిదన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ బండారు హనుమంతురావు, జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఉన్నం నరసింహారావు, దేశం నాయకుడు శాఖమూరి వంశీధర్, జిమ్ ట్రైనర్ ఎండీ నూరుద్దీన్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం పౌష్టికాహారం పంపిణీ చేశారు.



పార్క్‌ను పరిశీలిస్తున్న డీఎస్పీ

ఘనంగా వేద విద్వత్ సభ




వేద సభ నిర్వహిస్తున్న ఘనాపాటిలు

నందిగామ, జనవరి 4: పట్టణంలోని దేవాలయాలు వేదఘోషతో మార్మోగాయి. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా టీటీడీ వేద పండితుడు దుర్భాకుల సాంబమూర్తి అవధాని ఆధ్వర్యంలో గురువారం 30వ రామలింగ వెంకటేశ్వర వేద విద్వత్‌సభ నిర్వహించారు. పట్టణంలోని పలు ఆలయాలలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వేద పండితులు 80 మంది వేదపారాయణం చేశారు. దుర్భాకుల వెంకటేశ్వర అవధాని స్థాపించిన ఈ సంస్థ ద్వారా ఎంతో మంది వేదాలను నేర్చుకున్నారని దుర్భాకుల సాంబమూర్తి అవధాని అన్నారు. లోక కల్యాణార్థం వేద పండితులు దుర్భాకుల గురునాథం ఘనాపాఠి, దుర్భాకుల కామేశ్వరఘనాపాఠితోపాటు టీటీడీ వేద పారాయణ సూపర్‌వైజర్ గొల్లపల్లి శివ శర్మ అవధానులు వేదపఠనం చేశారు. ముక్కోటి మహా మండపంలో 118వ వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా ఏలూరు పట్టణానికి చెందిన ఎస్.భారతి భాగవతారిణి నర్తన శాల హరి కథా గానం శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంది.









బంగారం వ్యాపారంపై మంత్రి వ్యాఖ్యలు అర్ధరహితం

మచిలీపట్నం - రూరల్, జనవరి 4: బంగారం వ్యాపారంలో తరుగు వసూలు చట్ట విరుద్ధమన్న రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని రాష్ట్ర స్వర్ణకారుల సంఘ కార్యదర్శి గడ్డం రాజు గురువారం పేర్కొన్నారు. బంగారాన్ని బిస్కెట్ల రూపంలో వ్యాపారులు దిగుమతి చేసుకుంటారని, కావాల్సిన డిజైన్లలో ఆభరణాల తయారీకి బిస్కెట్లను బంగారు కడ్డీలుగా సూక్ష్మంగా మార్చి తయారు చేసే క్రమంలో తరుగుదల వస్తుందని, దీనిని వినియోగదారుడే భరించాల్సి ఉంటుందన్నారు. మంత్రి పుల్లారావు వ్యాఖ్యలకు ప్రజల్లో అపోహలు పెరిగి స్వర్ణకారులు నష్టపోవాల్సి వస్తుందని, మంత్రి వాస్తవాలను ప్రజలకు చెప్పాలన్నారు.

ప్రజల వికాసమే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి కొల్లు రవీంద్ర
- పెదకరగ్రహారం, మేకావాని పాలెం, చిరివెళ్లపాలెంలో జన్మభూమి సభలు

మచిలీపట్నం - రూరల్, జనవరి 4: ప్రజల వికాసమే ధ్యేయంగా ప్రభుత్వం పాలన చేస్తోందని న్యాయ, క్రీడల, యువజన సర్వీసుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మండల పరిధిలోని పెదకరగ్రహారంలో గురువారం ఎమ్మీడీవో జి.వి.సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో మంత్రి మాట్లాడారు. ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకుని అభివృద్ధి చెందేలా పాలన సాగిస్తున్నామన్నారు. పింఛన్లు ఐదు రెట్లు పెంచి రాష్ట్రంలో 50 లక్షల మందికి అందిస్తున్నామన్నారు. డ్వాక్రా మహిళలకు 10 వేల కోట్లు సబ్సిడీ అందించి రుణమాఫీ చేశామన్నారు. సమాజంలో మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించుటకు నూరు శాతం మరుగుదొడ్లు నిర్మించామన్నారు. చంద్రన్న మాల్స్‌లో సామాన్య ప్రజలకు నిత్యావసర వస్తువులు 20 శాతం తక్కువ రేట్లుకు విక్రయించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో లబ్ధిదారులకు లక్షా 50 వేల రూపాయలు అందించి ఎన్‌టీఆర్ ఇళ్లను ఇస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కాపులకు కార్పొరేషన్ రుణాలు అందించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా రైతులకు రూ.24 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పెదకరగ్రహారంలో వివిధ అభివృద్ధి పనులకు 6 కోట్ల రూపాయలు ఇప్పటి వరకు వినియోగించామన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు ఎక్కువ పనిదినాలు కల్పించి కరువును పారద్రోలామన్నారు. మండలంలోని చిన్నాపురం, మంగినపూడి బీచ్ రోడ్ల విస్తరణతో పాటు నలుమూలల రహదారులను నిర్మించామన్నారు. తీరప్రాంతంలోని గ్రామాలలో రహదారుల సౌకర్యం కోసం జాతీయ విపత్తుల నివారణ పథకం కింద రోడ్లు వేశామన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు శ్రీధర్, ఎమ్మీడీవో జి.వి.సూర్యనారాయణ, తహసీల్దారు నారదముని, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య, గ్రామ సర్పంచ్ శొంఠి కళ్యాణి, మండల పార్టీ నాయకులు కుంచె నాని తదితరులు పాల్గొన్నారు. కాగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గ్రామస్థులు ఏర్పాటు చేసిన కేక్‌ను మంత్రి కట్ చేశారు. సాయంత్రం మేకావానిపాలెం, చిరివెళ్ళపాలెంలో జన్మభూమి సభలు నిర్వహించారు. సర్పంచులు జొన్నల పాండురంగారావు, పోసిన సుశీల, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పెదకరగ్రహారం జన్మభూమి సభలో కేక్ కట్ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, కొనకళ్ల బుల్లయ్య, ఎమ్మీడీవో సూర్యనారాయణ, నియోజకవర్గ పరిశీలకుడు శ్రీధర్ తదితరులు

రైతుబజార్ ధరలు



టమాటో 10.00, వంగ 19.00 బెండ 24.00, పచ్చిమిర్చి 20.00, కాకర 21.00, బీర 26.00, క్యాబేజి 12.00, క్యారెట్ 40.00, దొండ 15.00, బంగాళాదుంప 13.00, ఉల్లిపాయలు 39.00, గోరుచిక్కుళ్ళు 20.00, దోస 20.00, సొర 10, పొట్ల 13, అరటి 6, చిక్కుడుకాయలు 26, చామ 30.00, మునగ 10, ఆకుకూరలు కట్ట 2.00, కంద 26.00, బీట్‌రూట్ 36.00, కీరదోస 14.00, బీన్స్ 40.00, కాప్సికం 44.00, అలచంద 34.00, విడిగోంగూర కేజి 40.00, చిలకడదుంప 24.00, నిమ్మకాయలు 12.00, బొప్పాయి 20.00, కొత్తిమీర 6, పొదీనా 9, మామిడి 10, కొబ్బరికాయలు 20, అల్లం కేజి 34.00, వెల్లుల్లి కేజి 48.00, ముల్లంగి 7.00

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 4 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 4 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 4 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 4 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

ఆకట్టుకున్న ఫ్యాషన్ షో



పట్టణంలోని పంపులచెరువు ఎదురుగా ఉన్న కల్యాణ మండపంలో గురువారం ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో ఫ్యాషన్ షో నిర్వహించారు. ఒకే రకమైన దుస్తులు ధరించి స్టేజిపై మహిళలు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది - **మచిలీపట్నం-కల్చరల్**

కరాటేతో స్వీయ రక్షణ

మోపిదేవి, జనవరి 4: బాలబాలికలు విద్యార్థి దశ నుంచే కరాటేలో శిక్షణ పొందటం ద్వారా భవిష్యత్‌లో స్వీయరక్షణ పొందుతారని హెచ్‌ఎం టి.వెంకటేశ్వర రావు చెప్పారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8,9 తరగతుల బాలికలకు కరాటే శిక్షణా తరగతులు పాఠశాలలో ప్రారంభించారు.

కరాటే శిక్షకుడు ఈశ్వర్ మాట్లాడుతూ మండలంలోని ఆరు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ప్రతివారం మూడురోజులు బాలికలకు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. వ్యక్తిగత రక్షణలో భాగంగా ఈ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పీడీ ఎ.వి.రమణ, స్టాఫ్ సెక్రటరీ నాగచెంచయ్య, కైలా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అధిక వడ్డీ వసూలుపై డ్వాక్రా మహిళల ఆందోళన

విశ్వనాథపల్లి (కోడూరు), జనవరి 4: విశ్వనాథపల్లిలో గురువారం జన్మభూమి గ్రామసభలో గలాట జరిగింది. ప్రారంభ మైన కొద్దిసేపటికే మహిళలు.. డ్వాక్రా రుణాలపై బ్యాంకర్లు అధిక వడ్డీ వసూలు చేస్తున్నారంటూ అధికారుల దృష్టికి తేవడంతో తహసీల్దార్ కె.ఎ.నారాయణరెడ్డి వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అదే సమయంలో బీజేపీ నేతలు జోక్యం చేసుకోవటంతో ఎస్సై రంగ ప్రవేశం చేసి వారికి నచ్చజెప్పారు. రుణాల మంజూరు, రైతు రుణమాఫీ, సబ్సిడీ రుణాలు, అర్హులైన వారికి పెన్షన్లు అందటం లేదంటూ కొందరు అధికారులను నిలదీశారు. సమస్యల పరిష్కారానికే జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నామని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించటానికి కృషి చేస్తామని డీఎల్‌పీవో జె.సత్యనారాయణ అన్నారు. అర్హులను గుర్తించి వారందరికీ ప్రభుత్వ పథకాలు చేరవయ్యేలా కృషి చేస్తానని తెలియజేశారు. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ తోట వెంకటేశ్వరమ్మ,ఎంపీపీ మాచర్ల భీమయ్య, జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, ఎండీవో బి.వెంకటేశ్వరరెడ్డి, ఏపీవో రవికుమార్, ఎంపీటీసీ సభ్యురాలు తోట వాణి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, డీసీ చైర్మన్ పాలేటి జగన్మోహనరావు, డీసీ వైస్ చైర్మన్ కాగిత రామారావు, ఆయుష్ వైద్య రీజినల్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్, పీహెచ్‌సీ వైద్యాధికారిణి రూబినా మున్నాఫ్ తదితరులు పాల్గొన్నారు.

కాగా, గ్రామసభ వద్ద విద్యార్థులు నిర్వహించిన తెలుగుతల్లి గేయాలు, నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి.

సంక్షిప్త వార్తలు

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

ఘంటసాల, జనవరి 4: గ్రామాల్లో ఎక్కడైనా పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సత్యనారాయణ హెచ్చరించారు. గురువారం ఘంటసాలలో విద్యార్థులతో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, తెలుగువారి అతిపెద్ద పండుగైన సంక్రాంతిని కుటుంబసమేతంగా ఆనందంగా జరుపుకోవాలన్నారు. వ్యసనాలబారిన పడి తమ కుటుంబాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవటంతోపాటు జైలు శిక్ష, జరిమానా కూడా విధించటం జరుగుతుందన్నారు. అసాంఘికశక్తుల సమాచారాన్ని అందించినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ ర్యాలీలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ హాస్టల్ ఏర్పాటు

పాతఎడ్లంక(అవనిగడ్డ రూరల్), జనవరి 4: పాతఎడ్లంకలో వలస కూలీల పిల్లల కోసం సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఈవో ఎన్.శివ శంకరరావు వెల్లడించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొదటివిడతగా 50 మంది విద్యార్థులకు హాస్టల్‌లో వసతి కల్పించనున్నట్లు చెప్పారు. యూపీ పాఠశాలలో రత్న జ్యోతి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉదయం టిఫిన్, పాలు, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. జిల్లాలో 41 సీజనల్ హాస్టల్స్ పనిచేస్తున్నాయన్నారు. అవనిగడ్డ మండలంలో పాతఎడ్లంక, కోడూరు, నాగాయలంక, కృత్తివెన్ను, మచిలీపట్నం, చాట్రాయి, జి.కొండూరు, కంచికచర్ల, జగ్గయ్యపేటల్లో సీజనల్ హాస్టల్స్ పనిచేస్తున్నాయని చెప్పారు. వలస కూలీల పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించటానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఖో-ఖో విజేతలకు అభినందనలు

లింగారెడ్డిపాలెం (కోడూరు), జనవరి 4 : అవనిగడ్డ డిగ్రీ కళాశాల మైదానంలో డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో జరిగిన 81వ గ్రిగ్ మెమోరియల్ పోటీల్లో ఖో-ఖోలో జూనియర్స్ విభాగంలో లింగారెడ్డిపాలెం పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి విన్నర్స్‌గా నిలిచారు. 100, 200, 400 మీటర్ల పరుగుపందెంలో వెండి పతకాలు సాధించారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో విజేతలను హెచ్‌ఎం కె.అనురాధ, పీఈటీ బి.పి.ఎల్.ప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు.

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) ఆర్కిమెడిస్ సూత్రం

3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
1) ఋగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియజేసిన శాస్త్రవేత్త?
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. 'సెక్సోటంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘనపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
1) బ్యూకమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టెట్ / డీఎస్సీ ప్రత్యేకం



4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
1) పోస్టర్ 2) డయోరియా
3) మాక్ అప్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగి నట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
3) అయస్కాంత ధృవాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
1) యురేకా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. పరిపృచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) -------------తరగని శక్తి వనరు
3) -----------గ్యాస్------శక్తి------
4) -------గ్యాస్ తరగని--------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పోషిస్తుంది
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
1) సాకెట్ 2) జాక్సన్
3) బ్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ

40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్

వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్
అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఏటీఎంఏ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సుల్లో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు
అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute National Power Training Institute, Southern Region, Block-14 Neyveli- 607 803, Tamilnadu.


జీవశాస్త్ర ప్రదర్శనలో విద్యార్థులు

పోసినవారిపాలెం విద్యార్థుల ప్రతిభ

గూడూరు, జనవరి 4 : జీవశాస్త్ర ప్రదర్శన పోటీలో పోసిన వారిపాలెం విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి జీవశాస్త్ర ప్రదర్శన పోటీలో ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాఘవ, రాజేష్‌లు రూపొందించిన ఆరోగ్యకర ఆహారం, యోగాసనాలు ప్రయోజనాలు, రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం బాలాజీసింగ్ తెలిపారు.

వార్తలు

ఆటల పోటీలు వాయిదా

గూడూరు, జనవరి 4 : గూడూరులో నిర్వహించాల్సిన 81వ సబ్‌జోన్ ఆటల పోటీలు వాయిదా పడినట్లు పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనాంచారమ్మ తెలిపారు. 4, 5, 6 తేదీల్లో ఈ పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గూడూరు, పెడన, మచిలీపట్నం రూరల్, బందరుటౌన్ మండలాల పాఠశాల విద్యార్థులకు గూడూరు హైస్కూల్ గ్రౌండ్‌లో పోటీలు నిర్వహించాల్సి ఉంది. పోటీలకు క్రీడామైదానం సిద్ధం చేశారు. ప్రస్తుతం జన్మభూమి కార్యక్రమాలు జరుగుతున్నందున పోటీలను వాయిదా వేయాల్సిందిగా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. సంక్రాంతి తరువాత తిరిగి పోటీలను నిర్వహించే అవకాశం ఉందని హెచ్‌ఎం తెలిపారు.

చినచంద్రాల్లో చర్చి ప్రారంభం

కృత్తివెన్ను, జనవరి 4: మండల పరిధిలోని చినచంద్రాల్లో బ్లూలా చర్చి మినిస్ట్రీస్ నూతన మందిరాన్ని పాష్టర్స్ సంఘ మండల అధ్యక్షులు పాష్టర్ బివి డేనియల్‌రాజు గురువారం ప్రారంభించారు. ప్రత్యేక ప్రార్థనలతో నూతనంగా నిర్మించిన మందిరంను రిబ్బన్ కట్‌చేసి, ప్రారంభించారు. అనంతరం ప్రేమ విందు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాష్టర్ ఎస్ ప్రభుదాసు, ఇతర పాష్టర్లు, సంఘపెద్దలతో పాటు, గ్రామపెద్దలు, పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

కమలాపురంలో ఆత్మగౌరవ దీక్ష ర్యాలీలు

పెడన-రూరల్, జనవరి 4 : ఆత్మగౌరవ దీక్షలో భాగంగా గురువారం కమలాపురం, నందమూరు, ముచ్చర్ల, కొంగంచర్ల, గురివిందగుంట తదితర గ్రామాల్లో ఆత్మగౌరవ దీక్ష ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు బొట్టు పెట్టే కార్యక్రమం నిర్వహించి, మరుగు దొడ్ల వినియోగంపై వివరించారు. పిల్లలకు ఆట పాటల తో పాటు మరుగుదొడ్ల నిర్వహణపై పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కార్యద ర్శులు అహ్మద్, మీరా, భాస్కరరావు, ప్రత్యేక అధికారులు లీలాకృష్ణ, తులసీబాల, జహీదాబేగం తదితరులు పాల్గొన్నారు.

గుట్కా విక్రేతల అరెస్టు

పెడన, జనవరి 4 : నిషేధిత గుట్కాలు, ఖైనీలు విక్రయిస్తున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై అభిమన్యు తన సిబ్బందితో పట్టణంలోని వివిధ షాపుల్లో తనిఖీలు నిర్వహించగా, నాలుగు షాపుల్లో గుట్కాలు, ఖైనీలు లభ్యమయ్యాయి. దీంతో ఆ షాపులకు సంబంధించిన ఏడుగుర్ని అరెస్టు చేసి వారి వద్ద నుంచి సరుకు స్వాధీనం చేసుకున్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక

» జన్మభూమి సభలో ఎమ్మెల్యే కాగిత

పెడన, జనవరి 4 : జన్మభూమి గ్రామ సభలు ప్రజాసమస్యల పరిష్కార వేదికగా పరిఢవిల్లుతున్నాయని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు అన్నారు. గురువారం పట్టణంలోని ఏడవ వార్డులో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం ప్రజాసేవా రంగంలో ఒక వినూత్న విప్లవం వంటిదన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరిష్కారం కాని సమస్యలను అవగతం చేసుకుని వాటికి సత్వర పరిష్కారం చూపిస్తున్నామన్నారు. జన్మభూమి ద్వారా తమ దృష్టికి వచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని కాగిత పేర్కొన్నారు. ఆరవ వార్డులో జరిగిన గ్రామసభలో ప్రజలు ఇళ్ల స్థలాల సమస్యను ప్రస్తావించి పరిష్కారం చూపాలని కోరారు. వేలిముద్రలు పడని వృద్ధులకు డీలర్లు రేషన్ పంపిణీ చేయడం లేదని, రెవెన్యూ సిబ్బంది తనిఖీలు బాగుండలేదని వారు ఆరోపించారు. ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. చైర్మన్ బండారు ఆనందప్రసాద్, మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయూం, మాజీ వైస్ చైర్మన్ రహమాన్‌బేగ్, కౌన్సిలర్లు కటకం ప్రసాద్, అమీనాబీ, బళ్ళ దొంతుమాధవి, బెజవాడ నాగరాజు, మెహరున్నీసా, కమిషనర్ తమ్మన నాగేశ్వరరావు, పట్టణ టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు యక్కల శ్యామలయ్య, వహాబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలి

పెడన-రూరల్, జనవరి 4 : జన్మభూమి-మా ఊరు అందరి బాధ్యతగా గుర్తించి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఐఏఎస్ అధికారిణి సునీతశర్మ అన్నారు. గురువారం కొంకేపూడి, నడుపూరు, బల్లిపర్రు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఆర్డీవో ఉదయభాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు వారు తెలిపే సామాజిక అంశాలను గుర్తెరిగి ప్రజలు నడుచుకోవాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నప్పటికీ కొంత మంది వినియోగించక పోవడం శోచనీయమని, దీనివల్ల కలిగే అనర్థం సమాజం మొత్తానికి చుట్టుకుంటుందన్నారు. చంద్రన్న కానుకతో పాటు విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుడిసేవ రామారావు, ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు, ఎమ్డీవో హరనాధ్‌బాబు, తహసీల్దార్ సత్యనారాయణ, సర్పంచ్‌లు శలపాటి ప్రసాద్, శింగంశెట్టి రుక్మిణి, వల్లభ అర్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించడం లేదు

గూడూరు, జనవరి 4 : బందరు ఎంపీ కొనకళ్ల నారాయణ దత్తత గ్రామమైన కంకటావలో అభివృద్ధి పనులకు నిధులు ఆశించిన స్థాయిలో మంజూరు కావడం లేదని సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గోళ్ల రామాంజనేయులు పేర్కొన్నారు. మండలంలో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం కంకటావ, రామానుజ వర్తర్లపల్లి, లేళ్ల గరవు గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. కంకటావలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు హాజరై ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా గోళ్ల రామాంజనేయులు మాట్లాడుతూ ఎంపీ తమ గ్రామాన్ని దత్తత తీసుకున్నందున ఎమ్మెల్యే గ్రాంటు గాని జడ్పీ గ్రాంటుగాని మంజూరు కావడంలేదన్నారు.


పెడన జన్మభూమి గ్రామసభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కాగిత

రాష్ట్రగిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఎంపీ అవకాశం ఉన్నంత మేర గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామైఖ్య సంఘ భవనాన్ని ఎమ్మెల్యే కాగిత ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యే కాధికారి ప్రసాద్, ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు శ్రీకుమార్, ఎంపీడీవో పద్మ, సర్పంచ్‌లు గోళ్ల శేషుకుమారి, మట్టా గురునాధం, పి రామ్మోహనరావు, వాకా అమ్మాజీ, తోట పోతురాజు, కాసాని మాధవరావు పాల్గొన్నారు.

బ్యాంకర్ల తీరుపై ఆగ్రహం

బంటుమిల్లి, జనవరి 4 : కార్పొరేషన్ రుణాల కోసం బ్యాంక్‌లకు వెళితే ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోడీ వద్దకు వెళ్లండంటూ బ్యాంకర్లు అంటున్నారని ముంజులూరు గ్రామ జన్మభూమి కార్యక్రమంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఐదో విడత జన్మభూమి కార్యక్రమం ముంజులూరు పరిసర ప్రాంతాల్లో జరిగాయి. ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు సమక్షంలో గ్రామస్థులు బ్యాంకు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణాల కోసం బ్యాంకులకు వెళితే సొమ్ములు లేవంటూ పేపర్లు విసురు కొడుతున్నారని, ముంజులూరు బ్యాంకు నుంచి ఏ ఒక్కరూ రుణం పొందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందిం చిన ఎమ్మెల్యే కాగిత కలెక్టర్‌తో మాట్లాడి మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె సులోచన, ఎంపీటీసీ సభ్యురాలు జోగి నళిని, బొల్లా వెంకన్న, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు జోగి గౌరీశంకర్, కాగిత కృష్ణప్రసాద్, పాలడుగు వెంకటేశ్వరరావు, వీరబాబు, తహసీల్దార్ శేఖరరావు, మండల ప్రత్యేక అధికారి శాఖా నాగమణి, ఎంఈవో కెఎస్‌వి ప్రసాద్, హౌసింగ్ ఏఈ విజయేష్ ఖన్నా, వ్యవసాయశాఖ ఏవో అనంతలక్ష్మి, ట్రాన్స్‌కో ఏడీ భాస్కరరావు, ఏఈ భాను ప్రకాష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


ముంజులూరు జన్మభూమిలో..

ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉండాలి

గూడూరు, జనవరి 4 : ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మల్లవోలు ఎస్‌బీఐ మేనేజరు జి పవన్ అన్నారు. మచిలీపట్నంలోని లేడీయాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల జాతీయ సేవాపథకం యూనిట్ విద్యార్థులు మండల పరిధిలోని పోలవరం, ఐదుగుళ్లపల్లి గ్రామాల్లో చేపట్టిన ప్రత్యేక సేవా శిబిరం గురువారం రెండో రోజుకు చేరింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పవన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండటం ఎంతైనా అవసరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరించి వారిలో చైతన్యం తీసుకొచ్చేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. సేవింగ్స్ ఖాతా, కరెంట్ ఖాతా, విద్య, గృహనిర్మాణ, వాహనాల కొనుగోలు రుణాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలవరం, ఐదుగుళ్లపల్లి గ్రామాల సర్పంచ్‌లు యక్కంటి రవికుమార్, కారుపర్తి రత్నం, పాఠశాల హెచ్‌ఎం రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు లంకిశెట్టి హరనాథ్ బాబు, సుల్తానా కార్యక్రమాలను పర్యవేక్షించారు.


ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న పవన్

మొదలైన సంక్రాంతి సందడి

గూడూరు, జనవరి 4 : గ్రామాల్లో సంక్రాంతి సందడి నెలకొంది. మరో పది రోజుల్లో సంక్రాంతి పర్వదినం రానుంది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో హరిదాసులు పాటలు పాడుతూ ఇంటింటికి తిరుగుతున్నారు. మరో వైపు నూజివీడు ప్రాంతాల నుంచి వచ్చిన గంగిరెద్దుల బృందం గూడూరు వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద మకాం వేసి ప్రతి రోజూ గ్రామాల్లో తిరుగుతున్నారు. ఉదయాన్నే గంగిరెద్దులను ముస్తాబు చేసి లయ బద్ధంగా ఆడిస్తూ గ్రామస్థులకు వినోదం కలిగిస్తున్నారు. ఇళ్లముందు రకరకాల ముగ్గులు వేసి, ఆవుపేడతో గొబ్బెమ్మలు ఏర్పాటు చేస్తున్నారు. సార్వా వరి పంట కోతపనులు పూర్తయి దాదాపు 60 శాతం పైగా ధాన్యాన్ని రైతాంగం ఇంటికి చేర్చుకున్నారు.


ఇళ్ల ముందు గొబ్బెమ్మలు


కోకనారాయణపాలెంలో డూడూ బసవన్న

గుడివాడ నియోజకవర్గం

చెంబుకు అంతిమ సంస్కారం

గుడ్లవల్లేరు : ఆత్మగౌరవ దీక్షలో భాగంగా గురువారం రాత్రి గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం ఆవరణలో చెంబుకు అంతి సంస్కారాలు నిర్వహించారు. ప్లాస్టిక్ బాటిల్, చెంబులకు పూలదండలు వేసి అనంతరం గోతిలో పాతిపెట్టారు. గుడివాడ డీఎల్‌పీవో వెంకట్, పంచాయతీ కార్యదర్శి జీటీవీ రమణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



సంక్షిప్తం



మాట్లాడుతున్న నరేష్‌కుమార్

ఆంగ్లంలో ప్రావీణ్యంతో మెరుగైన ఉపాధి

గుడివాడ (రాజేంద్రనగర్), జనవరి 4 : ఆంగ్లభాషలో ప్రావీణ్యం సంపాదిస్తే ప్రపంచంలో ఏ మూలకు వెళ్ళినా ఉపాధి పొందవచ్చని రాష్ట్ర రీసోర్స్ పర్సన్ డి.వి.నరేష్ కుమార్ అన్నారు. ఏఎన్ఆర్ బీఈడీ, డీఈడీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని అతిథి ఉపన్యాసం చేశారు. ఆంగ్ల భాషపై పట్టుసాధిస్తే ప్రపంచ వ్యాప్తంగా మెరుగైన ఉపాధి అవకాశాలను పొందవచ్చన్నారు. డీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ బి.సుధీర్‌బాబు, అధ్యాపకులు ముఖర్జీ, పవన్, బి.ఆనంద బాబు, సిహెచ్. ప్రకాష్, డి.ఎస్.ప్రత్యూష పాల్గొన్నారు.



అజయ్ కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం

గుడ్లవల్లేరు, జనవరి 4 : ఇటీవల వారణాసిలో మృతి చెందిన పుల్లేటి అజయ్‌బాబు కుటుంబానికి జనసేన, మండల కాపు సంఘం, కాప్స్‌రాక్స్ ప్రతినిధులు ఆర్థిక సహాయాన్ని అంద చేశారు. అజయ్ తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, నాగలక్ష్మి దంపతులకు గుడివాడ జనసేన నాయకుడు పార్టీ తరపున రూ. 10 వేలు గురువారం రాత్రి అందచేశారు. బూరగడ్డ శ్రీకాంత్, కాపు సంఘం అధ్యక్షుడు కోటేశ్వరరావు, కాప్స్‌రాక్స్ ప్రతినిధి ఆవుల రామకృష్ణ, ఆర్‌కె తదితరులు పాల్గొన్నారు.

జీఈసీ విద్యార్థుల ప్రతిభ

గుడ్లవల్లేరు : జాతీయ స్థాయి సీఎస్‌సీ శాట్ 2క18లో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కంప్యూటర్స్ విద్యార్థులు ఆల్ రౌండర్‌గా ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ ఎస్.ఎస్. ఎస్.వి.రామాంజనేయులు తెలిపారు. మచిలీపట్నంలోని హిందూ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించిన పోటీల్లో పోస్టర్ ప్రజంటేషన్, పేపర్ ప్రజంటేషన్, వెబ్ డిజైనింగ్ అంశాల్లో గుడ్లవల్లేరు కంప్యూటర్స్ విద్యార్థులు ఆల్‌రౌండర్స్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ తెలిపారు. విజేతలను, అధ్యాప కులను యాజమాన్యం అభినందించారు.

రాళ్లకోడు డ్రెయిన్ అధ్వానం

- అధికారుల నిర్లక్ష్యం
- కాంట్రాక్టర్ స్వార్థం ఫలితం
- రైతులు ఇక్కట్లపాలు

నందివాడ, జనవరి 4 : అధికారుల నిర్లక్ష్యం , కాంట్రాక్టర్‌ల స్వార్థం వలన రాళ్లకోడు డ్రెయిన్ తవ్వకం మూణ్ణాళ్ల ముచ్చటగా మారింది. లక్షలు వెచ్చించి డ్రెయిన్ తవ్వి మూడేళ్లు పూర్తి కాకముందే గుర్రపుడెక్క, కిక్కిసతో మేట వేసుకుపోయి రూపు కోల్పోయింది.

రాళ్లకోడు డ్రెయిన్ ద్వారా పోలుకొండ, ఎల్‌ఎన్‌పురం, గ్రామాల పరిధిలోని వేలాది ఎకరాలకు సాగునీటితో పాటు మురుగు బయటకు పోతుంది. కొంతకాలం క్రితం డ్రెయిన్ తవ్వకానికి ప్రభుత్వం రూ.7లక్షలు మంజూరు చేసింది. తవ్వకం పనులు చేపట్టిన సదరు కాంట్రాక్టర్ తూతూ మంత్రంగా నిర్వహించారు. డ్రెయిన్‌లో మేట వేసిన కిక్కిసను పూర్తిస్థాయిలో తొలగించకుండా అలానే వదిలేశాడు. గుర్రపుడెక్క తొలగింపు తూతూమంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. దీంతో పరిస్థితి యధాస్థితికి చేరింది.

ఏడాదిన్నరక్రితం నీరు చెట్టు పథకంలో డ్రెయిన్‌తవ్వకం పనులు చేపట్టారు. మరలా తూతూ మంత్రంగా కాంట్రాక్టర్‌లు తవ్వకం పనులు చేపట్టి మమ అనిపించారు. ప్రస్తుతం డ్రెయిన్ పరిస్థితి దారుణంగా మారింది. పూర్తిగా రూపుకోల్పోయింది. గుర్రపుడెక్క, కిక్కిసతో మేట వేసింది.

నీరు ఎటూ ప్రవహించే అవకాశం లేకుండా పోయింది. చేపల చెరువు లకు నీరు అందని పరిస్థితి నెలకొంది. కనీసం పట్టుబడులకు నీళ్ళు డ్రెయిన్‌లోకి వదిలినా అవి వెళ్లే పరిస్థితి కన్పించడం లేదు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయిన్ మేట వేసిన గుర్రపుడెక్కను తొలగించాలని రైతన్నలు కోరుతున్నారు.



కిక్కిసతో పూడిపోయిన డ్రెయిన్

పట్టించుకున్నవాడే లేడు



రాళ్లకోడు డ్రెయిన్ రూపుకోల్పోయి కొల్లేరులా మారింది. కిక్కిసతో నిండిపోయింది. చెరువులోకి నీళ్ల తోడు కుందామంటే సవ్యంగా రావడం లేదు. డ్రెయిన్‌ను అభివృద్ధి చేయాలి. - పెద్దిరాజు

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

గుడ్లవల్లేరు, జనవరి 4 : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని పేదరికం నుంచి బయట పడాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ అన్నారు. విన్నకోట, కూరాడ, చిత్రం గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నరేగా నిధులు ఎంతగానో దోహపడతాయన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి రక్షిత తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం వాటర్ గ్రిడ్స్ రూపొందిస్తుందన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్క పేదవాడికి సొంత ఇల్లు ఉండేలా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు. విన్నకోట గ్రామంలో గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. హాస్టల్ వార్డెన్‌లు తమ సమస్యలపై జడ్పీ చైర్మన్ అనూరాధకు వినతిపత్రం అందజేశారు.



విన్నకోటలో సీమంతం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ అనూరాధ, పక్కన వినతిపత్రం అందజేత

కూరాడలో పంచాయతీపై ఫిర్యాదు

కూరాడ జన్మభూమిలో పలు సమస్యలను ప్రజలు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వచ్చారు. బాలాజీనగర్‌లో గత మూడు సంవత్సరాలుగా ఇంటిపన్నులు వేయడం లేదని, కట్టించు కోవడం లేదని, పంచాయతీ కుళాయిలకు కట్టిన రుసుముకు రశీదులు ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. దానిపై విచారణ నిర్వహించాలని జడ్పీ చైర్‌పస్న్ ఈవోపిఆర్‌డిని ఆదేశించారు. మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, వెంకటాద్రిచౌదరి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జంగం మోహనరావు, సర్పంచ్‌లు పాలేటి నాంచారయ్య, నాగేశ్వరరావు, సీతాకుమారి, ఎంపీపీ విజయభారతి తదితరులు పాల్గొన్నారు.



తట్టివర్రులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, చిత్రంలో ఐఏఎస్ అధికారి ఉషాకుమారి

ప్రజా సంక్షేమానికి రూ.2లక్షల కోట్లు

గుడివాడ రూరల్, జనవరి 4 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రజా సంక్షేమానికి రూ. 2 లక్షల కోట్లు ఖర్చు చేసి నిరంతరం కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమం రామనపూడి, తట్టివర్రు, సీపూడి గ్రామాల్లో గురువారం జరిగింది. తట్టివర్రు జన్మభూమిలో రావి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి పరిరక్షణ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ, విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుందన్నారు. దేశంలోనే ఏపీని ఆదర్శ రాష్ట్రంగా నిలపడానికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి పి. ఉషాకుమారి మాట్లాడుతూ తట్టివర్రు గ్రామం చాలా అభివృద్ధి చెందిన గ్రామమన్నారు. ఆధునిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి) మాట్లాడుతూ తమ ప్రభుత్వం వచ్చిన తరువాత తట్టివర్రు గ్రామాభివృద్ధికి రూ. 4.5 కోట్లు నిధులు ఖర్చు చేశామన్నారు. తట్టివర్రు జన్మభూమి కమిటీ సభ్యుడు కైలా కాళిదాసు అందరికీ రేషన్ కార్డులు మంజూరు చెయ్యడం లేదని అధికారులను నిలదీశారు. రావి, గుత్తా స్పందించి తట్టివర్రులో దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రామనపూడి, తట్టివర్రు యూపీ పాఠశాల విద్యార్థులు దేశభక్తి గేయాలు ఆలపించారు. అధికారులు, నాయకులను ఆకట్టుకున్నాయి. రామనపూడి సర్పంచ్ మసిముక్కు గోపాలకృష్ణ, తట్టివర్రు సర్పంచ్ కాకొల్లు రాజారెడ్డి, సీపూడి సర్పంచ్ రాజు, మండల ప్రత్యేకాధికారి కృపావరం, ఎంపీడీవో కె.జ్యోతి, తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన , కోఆప్షన్ సభ్యులు కారే జోసఫ్, శెరీదింటకర్రు సహకార సంఘం అధ్యక్షుడు అడుసుమిల్లి లక్ష్మణరావు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

రైతుబజారులో కూరగాయల ధరలు

టమోటా-10, వంకాయ-18, బెండ-20, మిర్చి-20, కాకర-20, బీర-26, క్యాబేజి-12, క్యారెట్-44, దొండ-18, బంగాళదుంప-12, ఉల్లి-41, గోరుచిక్కుడు-20, దోస-18, చిక్కుడు-28, చేమదుంప-30, కంద-20, బీట్‌రూట్-22, కీరదోస-12, బీన్స్-26, క్యాప్సికం-42, అలసంద-20.

సినిమాలు

శ్రీలక్ష్మి	జ్యామంజి
శ్రీబ్రహ్మ	2 కంట్రీస్
శ్రీరామ్	సారథి
భాస్కర్ 35 ఎం.ఎం	హలో
భాస్కర్ 70 ఎం.ఎం	ఒక్క క్షణం
సింధూర	ఎంసీఏ
బొమ్మరిలు	హలో
బొమ్మరిల్లు మినీ	అడ్వంచర్
బాలాజి	ఖాకీ


డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి రవీంద్ర

స్టేడియం డైరీ ఆవిష్కరణ

గుడివాడ (రాజేంద్రనగర్), జనవరి 4 : ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ముద్రించిన 2018 నూతన సంవత్సర డైరీలను క్రీడల మంత్రి కొల్లు రవీంద్ర గురువారం ఆవిష్క రించారని స్టేడియం ఉపాధ్యక్షుడు పిన్నమనేని సాంబ శివరావు చెప్పారు. స్టేడియం సంయుక్త కార్యదర్శి నర్రా రత్నశేఖర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ జి.వి.రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

చంద్రబాబుకు అండగా నిలవండి

గుడివాడ టౌన్, జనవరి 4 : రాష్ట్ర విభజనతో గొంతు తడుపుకునేందుకు చుక్క నీరు కూడా లేక అల్లాడుతున్న ప్రజలకు గోదావరి నీళ్లు ఇచ్చి ఆదుకున్న అపర భగీరధుడు ముఖ్య మంత్రి చంద్రబాబు అని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. జన్మభూమి - మా వూరు కార్యక్రమం 5, 6, 23, 24 వార్డులలో నోడల్ ఆఫీసర్ ఆర్డీవో ఎం.చక్రపాణి ఆధ్వర్యంలో గురువారం జరిగింది.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న యలవర్తి మా ట్లాడుతూ మనం తాగే ప్రతి నీటిబొట్టు గోదారిదేనన్నారు. రాష్ట్రం విడిపోయిన క్షణంలోనే రాష్ట్రానికి నీటి ఎద్దడి ఉంటుందని గ్రహించి నదుల అనుసంధాం ద్వారా పట్టిసీమ నుంచి గోదావరి నీటిని మళ్ళించిన చంద్రబాబుకు దక్కుతుందన్నారు.

ప్రజల సంక్షే మాన్ని దృష్టిలో ఉంచుకొని రోజుకు 18 గంటలు ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారన్నారు. పట్టణంలో 10 వేల మంది పేదలకు గృహాల మంజూరు చేసిన ముఖ్య మంత్రికి ఆడబిడ్డలు అండగా నిలవాలని కోరారు. పనిచేయని ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో ఓట్లు అడగాలంటే భయపడేలా ప్రజలు తీరుమారాలని యలవర్తి పిలుపునిచ్చారు.


మహిళలను ఆశీర్వదిస్తున్న యలవర్తి, దింట్యాల, కమిషనర్


అలరించిన చిన్నారుల భరతనాట్యం

అలరించిన భరతనాట్యం

జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఐదో వార్డులో చిన్నారులు చేసిన భరతనాట్యం అల రించింది. 23వ వార్డులో గర్భిణీలకు సీమంతం నిర్వహించారు.

రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కౌన్సిలర్ చింతల వరలక్ష్మి, దింట్యాల పద్మావతి, దింట్యాల రాంబాబు, రామలింగేశ్వరరావు, శేషగిరిరావు, కమీషనర్ గోపాలరావు, పొట్లూరి వెంకటేశ్వర రావు, వసంతవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న చేనేత ప్రదర్శన

గుడివాడ టౌన్, జనవరి 4 : చేనేత కార్మికులు స్వయంగా తయారు చేసి వస్త్రాలు పట్టణ ప్రజలను విశేషంగా ఆకర్షిస్తు న్నాయి. కళాజాతా చేనేత కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోస్టాఫీస్ రోడ్డులోని ఎన్జీవో హోమ్‌లో సంక్రాంతి చేనేత హస్తకళా ప్రదర్శన, అమ్మకాలు కొనసా గుతున్నాయి. ఉత్తరప్రదేశ్ బెడ్‌షీట్స్, పోచంపల్లి శారీస్, బెడ్‌షీట్స్, చీరాల కాటన్, పట్టుశారీస్, పొద్దుటూరు ఖద్దరు, షర్టింగ్స్, సారంగపూర్ ఉడ్ ఐటమ్స్, హైదరాబాద్ టాప్స్, కలంకారి శారీస్, పొద్దుటూరు, చేబ్రోలు, మంగళగిరి, గద్వాల్, బెనారస్ శారీస్ మహిళలను ఆకట్టుకుంటున్నాయి. కొండ పల్లి, ఏటికొప్పాక బొమ్మలు, హైదరాబాద్ ముత్యాలు, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యూయలరీ అమ్మకాల్లో ఉన్నాయి. ప్రజలు ఆదరించాలని నిర్వాహకులు సింహాద్రి, రాజు, వెంకట్ కోరారు.


ఉత్తరప్రదేశ్ బెడ్‌షీట్ కొనుగోలు చేస్తున్న మహిళలు



చీరాల కాటన్, పట్టు చీరలు


ఒన్ గ్రామ గోల్డ్ జ్యూయలరీ


హైదరాబాద్ వస్త్రాలు

అధికారుల నిర్లక్ష్యాన్ని సహించం

నందివాడ, జనవరి 4 : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి - మా ఊరు ప్రవేశపెట్టారని గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జి) అన్నారు. కుదరవల్లి, పోలు కొండ, శంకరపాడు, పెదవిరివాడ గ్రామాల్లో జన్మభూమి మా ఊరు - కార్యక్రమం గురువారం జరిగింది. కుదరవల్లి సభలో పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జి) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కుదరవల్లి గ్రామ సభలో పలువురు వృద్ధులు వేలిముద్రలు పడడం లేదని, రేషన్ ఇవ్వడం లేదని బాబ్జి దృష్టికి తీసు కువచ్చారు. సమస్యను పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వారం రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని ఆర్ఐ ప్రసాద్ హామి ఇచ్చారు.

బుడమేరు ఆధునికీకరణ వలన భూములు కోల్పోయిన బంజరు సాగుదారులకు నష్టపరిహారం ఇప్పించాలని బాధితులు రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శంకరంపాడు గ్రామంలో తాగునీటి సమస్య జఠిలంగా ఉందని, పరిష్కరించాలని తహసీల్దార్ సాయి శ్రీనివాస్ నాయక్‌ను కోరారు. సర్పంచ్ దుర్గ, ఎంపీడీవో నాగిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్య దర్శి వేణు, మాజీ మండల వైస్ ఎంపీపీ ధర్మపాల్ తదితరులు పాల్గొన్నారు.

పోలుకొండలో...

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి రావి వెంకటేశ్వరరావు అన్నారు. పోలుకొండ జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. పాస్‌పుస్తకాలు ఇవ్వడంలో జాప్యం జరుగుతోందని పలువురు రావి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమ్మై వీఆర్వోపై రావి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదన్నారు. సకాలంలో పాస్‌పుస్తకాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు అందరినీ అలరించాయి. విజేతలైన వారికి రావి చేతులమీదుగా బహుమతులు అందచేశారు. ఎంపీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్వరరావు, సర్పంచ్ బోయిన నాగేశ్వరరావు ప్రత్యేక అధికారి శ్రీమన్నారాయణ, తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్, మణి వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న పిన్నమనేని బాబ్జి

సంక్షిప్తం


ప్రతిభ చూపిన భువన్‌రెడ్డి

గౌతమ్ విద్యార్థి ప్రతిభ

గుడివాడ (రాజేంద్రనగర్), జనవరి 4 : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటీ) జాతీయ స్థాయిలో నవంబరు 19న నిర్వహించిన జూనియర్ సైన్స్ ఒలింపియాడ్‌లో డాక్టర్ కెకెఆర్స్ గౌతమ్ పదవ తరగతి విద్యార్థి జి. భువన్‌రెడ్డి ప్రతిభ చాటాడు. జనవరి 27న జరిగే ఐఎన్‌జెఎస్‌వో పరీక్షకు హాజరు కానుండడం అభినందనీయమని స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కెకెఆర్ గురువారం చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని స్కూల్ డైరెక్టర్స్ కె అవినాష్, శ్రీతేజ, ఫాక్ట్ ప్రిన్సిపాల్ ఎం రామిరెడ్డి,ప్రైమరీ ప్రిన్సిపాల్ కె జ్యోతిలు అభినందించారు.


అంబేద్కర్‌నగర్‌లో ఫార్మసీ విద్యార్థుల ర్యాలీ

బహిరంగ విసర్జనతో రోగాలు

గుడ్లవల్లేరు : బహిరంగ మల, మూత్ర విసర్జనతో అనేక రోగాలు సంక్ర మిస్తాయని గుడ్లవల్లేరు వీవీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా స్యూటికల్ సైన్సెస్ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పేర్కొన్నారు. అంబేద్కర్ నగర్‌లో గురువారం ఓడీఎఫ్ ర్యాలీ నిర్వ హించారు. ఆ ప్రాంత ప్రజలకు మరుగు దొడ్ల వినియోగం గురించి వివరించారు. జన్మభూమి మా ఊరులో భాగంగా విద్యా ర్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు చెప్పారు. డిఎస్‌ఎన్‌బికె ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

హైడ్రోజన్ యంత్రాలతో ఇంజన్లు క్లీన్

గుడివాడ టౌన్, జనవరి 4 : : సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో పలు మార్పు లు చోటు చేసుకుంటున్నాయని ప్రాంతీయ రవాణా శాఖ అధికారి ఆర్ సురేష్ అన్నారు. ఆటోనగర్‌లోని వెంకటే శ్వర మోటార్ కేర్‌లో ఏర్పాటు చేసిన మోటార్ క్లీన్ యంత్రాన్ని గురువారం ప్రారం భిం చారు. కార్లు, లారీలు, ట్రాక్టర్లు ఇంజన్‌లు పనిచేస్తున్న సమయంలో ఇంధనం కాలిన ప్పుడు హైడ్రో కార్బన్ వల్ల మసిపొరలు ఏర్పడుతున్నాయన్నారు. వీటిని మోటారు క్లీన్ యంత్రంతో 30 నిమిషాల్లో చేయ వచ్చన్నారు. మోటార్‌కేర్ యజమాని దుక్కి పాటి వీరరాఘవయ్య, మెకానిక్ నారాయణ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ లింగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

టెట్ / డీఎస్సీ ప్రత్యేకం





శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
1) రుగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియజేసిన శాస్త్రవేత్త?
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. సెక్స్టెంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట
4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
1) పోస్టర్ 2) డయోరియా
3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
3) అయస్కాంత ధృవాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
1) కన్నింగ్ హామ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
1) యురేకా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) -------------తరగని శక్తి వనరు
3) -----------గ్యాస్------శక్తి------
4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
1) సాకెట్ 2) జాక్సన్
3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ

40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

కైకలూరు
నియోజకవర్గం

కైకలూరు - మండవల్లి - ముదినేపల్లి - కలిదిండి

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

కలిదిండి, జనవరి 4 : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. గురువారం కొండంగి గ్రామంలో రూ. 21 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎంపీపీ బండి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

కైకలూరు

విజయలక్ష్మి : ఎంసీఏ
మాగంటి : హలో

ముదినేపల్లి

పూర్ణిమ : 2 కంట్రీస్

ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం

మంత్రి కామినేని శ్రీనివాస్

కైకలూరు, జనవరి 4 : ప్రజలకు విద్య వైద్యం అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. గురువారం కైకలూరు మండలం దొడ్డిపట్ల, రామవరం, నరసాయపాలెం గ్రామాల్లో అధికారులు జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. రామవరం జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాలొన్న మంత్రి కామినేని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలతో పేదలు అభివృద్ధి చెందాలనేది ప్రధాన ధ్యేయమన్నారు. ప్రతి ఇంటికీ గ్యాస్, విద్య, వైద్యం తదితర వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చంద్రన్న పెళ్లికానుక ద్వారా ఎస్సీ, ఎస్టీలకు రూ50 వేలు బీసీలకు రూ30వేలు అందజేస్తుందన్నారు. సమావేశాల్లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈగ్రామసభల్లో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ చలమలశెట్టి రామానుజయ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

● **కలిదిండి, జనవరి 4 :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైనవారందరికీ అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. గురువారం కొండంగిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. డ్వాక్రా మహిళలకు రూ.1.38 కోట్ల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాటాడుతూ ఆర్థిక అసమానతలను తొలగించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కష్టపడుతున్నారన్నారు. రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు మాత్రం నిలుపుదల చేయకుండా అందరికీ అంది స్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కొండంగి ఎత్తిపోతల పథకాన్ని రెగ్యులైజేషన్ చేసి రూ. 6 కోట్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, మార్కెట్ యార్డు చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, ఎంపీపీ బండి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



రామవరం జన్మభూమిలో మాట్లాడుతున్న మంత్రి కామినేని



ముదినేపల్లి మండలం పెదకామనపూడిలో కొత్త రేషన్‌కార్డులు అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు, సర్పంచ్

● **మండవల్లి (గన్నవరం), జనవరి 4 :** మండవల్లి మండలం గన్నవరం గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి సభలో సమస్యలు మోత మోగిపోయింది. మంత్రి కామినేని శ్రీనివాస్ పాల్గొన్న ఈజన్మభూమి సభలో ప్రజలు తమ గోడును వ్యక్తం చేశారు. మంచినీటి కోసం పలు అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు వాపోయారు. సర్పంచ్ జోగి లత, గన్నవరం పీఏసీఎస్ అధ్యక్షుడు గుడివాడ తమ్మిస్వామిలు మాట్లాడుతూ గ్రామంలో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు చొరవ తీసుకోవాలని మంత్రి కామినేనిని కోరారు. దీనిపై మంత్రి తీవ్రస్థాయిలో స్పందించారు. తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. ఈసభలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, మండవల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడుపెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

● **ముదినేపల్లి, జనవరి 4 :** రాబోయే రెండేళ్ళకాలంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం చూడాలన్నదనే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ముదినేపల్లి మండలం కోమర్రు, చినకామనపూడి, పెదకామనపూడి, చిగురుకోట గ్రామాల్లో గురువారం గ్రామసభలు జరిగాయి. మంత్రి మాట్లాడుతూ పోలవరం నిర్మాణం పూర్తయితే రెండు పంటలకు పుష్కలంగా నీరిచ్చి రైతుల ముఖాల్లో సంతోషం చూడాలన్నదే చంద్రబాబు ఉద్దేశ్యమన్నారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను డ్వాక్రా మహిళలకు వడ్డీ రాయితీ సొమ్మును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎంపీపీ పోసిన కుమారి, తదితరులు పాల్గొన్నారు.



రామవరం లిఫ్ట్ ఇరిగేషన్ శిలాపలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కామినేని

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

● పంప్ హౌస్, లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రారంభించిన మంత్రి

కైకలూరు, జనవరి 4: తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తుందని మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. గురువారం కైకలూరు మండలం రామవరం గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరందించేందుకు రూ 38 లక్షల వ్యయంతో నిర్మాణం చేసిన పంప్ హౌస్, లిఫ్ట్ ఇరిగేషన్‌ను మంత్రి ప్రారంభించారు. కొండూరు గ్రామంలోని పోలరాజ్ కెనాల్ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రామవరం మంచి నీటి చెరువుకు నీటిని సరఫరా చేస్తామని అన్నారు. మంచినీటి చెరువుకు వలే పంటబోదె వెంబడి చేపలు చెరువులు ఉండడంతో నీరు కలుషితమవుతున్నందున ఈపథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

పంటకాల్వలను పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తాం

● ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ

ముదినేపల్లి, జనవరి 4 : కృష్ణా డెల్టాలో పంట కాలువలను పూర్తిస్థాయిలో ఆధునీ కరిస్తామని సాగునీటి సరఫరా విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) తెలిపారు. ముదినేపల్లిలోని పోల్‌రాజ్ కెనాల్ సెక్షన్ కార్యాలయంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా పీసీ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ మాట్లాడుతూ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయ్యేనాటికి డెల్టాలోని పంట కాల్వల తోపాటు బ్రాంచి కాల్వలను కూడా అభివృద్ధి చేయాలన్నది తమ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో డీఈఈలు గణపతి, కె.బాబు, పెదగొన్నూరు డీసీ చైర్మన్ లింగమనేని భానుప్రసాద్, ఏఈలు యామిని లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం

కైకలూరు జనవరి 4 : కైకలూరు మండల పీఆర్టీయూ నూతన అధ్యక్షుడిగా పి.వి.సుబ్రహ్మణ్యంను ఎన్నుకున్నారు. గురువారం కైకలూరు ఎంపీయూపీ ఉర్దూ పాఠశాలలో పీఆర్టీయూ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో అధ్యక్షుడిగా వింజరం ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయుడు పి.వి.సుబ్రహ్మణ్యం, జనరల్ సెక్రటరీగా కె.చక్రవర్తిని ఎంపిక చేశారు. కార్యకమంలో సి.హెచ్.చంద్రశేఖర్, జి.వి.ఎస్.రామాంజనేయులు, బలరాం, గోల్కొండ సముద్రుడు తదితరులు పాల్గొన్నారు



సుబ్రహ్మణ్యం



కె.చక్రవర్తి

ఆసుపత్రి నిర్మాణాన్ని నెలరోజుల్లో పూర్తిచేయాలి

● మంత్రి కామినేని శ్రీనివాస్

కైకలూరు జనవరి 4 : అత్యాధునికమెన వైద్య సదుపాయాలతో కూడుకున్న ఆసుపత్రిగా కైకలూరు సీహెచ్‌ఎన్‌సీని తీర్చిదిద్దుతామని మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. గురువారం రాత్రి కైకలూరులో నూతనంగా నిర్మాణం చేస్తున్న 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వైద్య సేవలు, మౌలిక సదుపాయాల చీఫ్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. నెలరోజుల్లో ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. ఏవిధమైన ఇబ్బందుల్లేకుండా నిర్మాణాన్ని పూర్తి చేయాలని, పాతభవనాన్ని ఆధునీకరించేందుకు 1.15 కోట్లు కేటాయించామన్నారు. రెండు భవనాలను ఒకేసారి ప్రారంభోత్సవం చేయవలసి ఉంటుందన్నారు. యుద్ధ ప్రాతిపదకన నిర్మాణపనులను పూర్తి చేయాలని అధికారులను, గుత్తేదారుడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ, ఈఈ ప్రవీణ్‌రాజ్, డీఈ నాగరాజు, బూరుబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

కైకలూరు, జనవరి 4 : ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మరుగుదొడ్ల ఆవశ్యకతపై విద్యార్థులు ర్యాలీ చేశారు. గురువారం కైకలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయరహదారి వెంబడి ఆరోగ్యవంతమైన సమాజం కొరకు ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మాణం చేయాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం చేసుకునేందకు నిధులను కేటాయిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

సంక్షిప్తం



క్రీడాకారులతో ప్రధానోపాధ్యాయుడు శ్రీహరి, ఉపాధ్యాయులు

కబడ్డీలో కోరుకొల్లు విద్యార్థుల ప్రతిభ

కలిదిండి, జనవరి 4 : పామర్రు మండలం కొత్త నిమ్మకూరు జడ్పీ హైస్కూల్‌లో డిసెంబరు 27, 28 తేదీల్లో జరిగిన 81వ గ్రిగ్ మెమోరియల్ బాలికల సీనియర్ కబడ్డీ పోటీల్లో కోరుకొల్లు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ద్వితీయస్థానం సాధించారని ప్రధానోపాధ్యాయుడు శ్రీహరి తెలిపారు. గుడివాడ డివిజన్‌లో 17 జడ్పీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారన్నారు. విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చి దిద్దుతున్న ఫిజికల్ డైరెక్టర్ జాన్‌సుందర్‌ను, వ్యాయామ ఉపాధ్యాయుడు ఇర్ఫాన్‌ను అభినందించారు.



శుభ్రపరిచిన ఎంపీడీవో కార్యాలయం, మరుగుదొడ్లు

ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో పిచ్చిమొక్కల తొలగింపు

● ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కలిదిండి, జనవరి 4 : స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో దట్టంగా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'అపరిశుభ్రంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణ' కథనానికి స్పందించిన అధికారులు యుద్ధప్రాతిపదికన పిచ్చిమొక్కలను తొలగించి నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను వినియోగానికి తీసుకువచ్చారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

ముదినేపల్లి, జనవరి 4 : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (పీటీఎఫ్) ముదినేపల్లి మండల శాఖ బుధవారం సాయంత్రం వడాలి జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఇద్దరు సీనియర్ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించింది. సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా హైస్కూల్ హెచ్ఎం ఎంఎస్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారదాదేవి, అనూరాధలను ఘనంగా సత్కరించారు.

పామర్రు
నియోజకవర్గం

పామర్రు - తోట్లవల్లూరు - పమిడిముక్కల - పెదపారుపూడి - మొవ్వ



మీసేవ ప్రారంభం

పెదపారుపూడి, జనవరి 4 : మీసేవ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కాజ విజయలక్ష్మి అన్నారు. పెదపారుపూడిలో నూతనంగా పెట్టిన మీసేవ కేంద్రాన్ని ఎంపీపీ గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కేంద్రాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు సూరపనేని రమణబాబు, పునుకొల్లు ప్రసాద్, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కల్పన

గ్రామాభివృద్ధే ధ్యేయం

పెదపారుపూడి, జనవరి 4 : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. మండలంలోని దోసపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయితీ కార్యాలయ భవనాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్‌డిపిఎస్‌ఎ నిధులు రూ. 12 లక్షలు వెచ్చించి పంచాయతీ భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కాజ విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష, పాల్గొన్నారు.

ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మాణం తప్పనిసరి

పామర్రు, జనవరి 4 : సంపూర్ణ పారిశుధ్యం నిర్మూలన కోసం ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టాలని డివిజనల్ పంచాయితీ అధికారి విక్టర్‌బాబు పేర్కొన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఆత్మగౌరవ దీక్ష 17వ రోజు కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్డి ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఓడీఎఫ్ వల్ల ఉపయోగాలు ప్రజలకు వివరించారు. అనంతరం ఒకటో వార్డులో అసంపూర్తిగా నిర్మాణమైన రక్షిత నీటి పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవరకొండ రోహిణి, వైస్‌ఎంపిపి ఎం.లాజరస్, సభ్యులు మల్లెల బాబురావు, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ఆరుబయట మల విసర్జన హానికరం

పెదపారుపూడి, జనవరి 4 : ఆరుబయట మల విసర్జన ఆరోగ్యానికి హానికరమని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. మండలంలోని యలమర్రు గ్రామంలో గురువారం ఆత్మగౌరవ దీక్షలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్పన మాట్లాడుతూ ప్రభుత్వం మరుగుదొడ్డి నిర్మాణం కోసం రూ. 15 వేలు ఇస్తుందన్నారు. దాంతో మరుగుదొడ్డి కట్టుకోమన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎలీషారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి గౌరవం

● ఎమ్మెల్యే కల్పన

పామర్రు, జనవరి 4 : సమాజంలో ప్రతి పేదవాడికి సముచిత గౌరవం దక్కే విధంగా వారికి ఆర్థిక సాయాన్ని వివిధ పథకాల రూపంలో అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా రాబోవు ఏడాది కాలంలో అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు ప్రభుత్వం చేపట్టనుందన్నారు. పేదవర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య సేవలు ఉచితంగా పొందాలని పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ కొసరాజు స్వప్న అధ్యక్షతన జరిగిన ఈ సభలో డీఆర్‌డిఏ ఏపీఎం కె.వి.వసంతరావు అర్హులైన 199 మంది విద్యార్థులకు రూ.2,38,800 విలువగల చంద్రన్న ఉపకరణ వేతనాలతోపాటు పసుపు, కుంకుమ కింద 111 మందికి అర్హత ప్రతాలు అందజేసినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, విద్యుత్, ఎక్సైజ్, హౌసింగ్, పిఆర్ శాఖల అధికారులు బి.రంగనాథబాబు, నాగమల్లేశ్వరరావు, జి.వి.లక్ష్మి, నోడల్ ఆఫీసర్ ఎన్.జానకిదేవి, తహసీల్దార్ పద్మకుమారి, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కురుమద్దాలి జన్మభూమిలో గ్రామంలోని గర్భిణులకు సీమంతాలు ఎమ్మెల్యే కల్పన, సర్పంచ్ స్వప్న, తహసీల్దార్ పద్మకుమారి, ఎమ్డీవో జానకిదేవిలు నిర్వహించారు.



గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఎమ్మెల్యే, సర్పంచ్



సమస్యలపై వ్యవసాయాధికారిని నిలదీస్తున్న జన్మభూమి కమిటీ సభ్యుడు శ్రీనివాసరావు

● **పెదపారుపూడి, జనవరి 4 :** వ్యవసాయ రంగ ప్రభుత్వ పథకాలపై సమాచారం అడిగితే వ్యవసాయాధికారి నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంపై వింజరంపాడు గ్రామ రైతులు జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో నిలదీశారు. మండలంలోని వింజరంపాడు, దోసపాడు గ్రామాల్లో గురువారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా వింజ రంపాడులో జన్మభూమి కమిటీ సభ్యుడు మండిపడ్డారు. గ్రామంలోని రైతులతో కలిసి సబ్సిడీపై వచ్చిన వ్యవసాయ పరికరాల వివరాలను తెలిపి వాటికి ఏ విధంగా అప్లికేషన్‌లో పెట్టుకోవాలని అడిగితే నాకు తెలియదు, నేను ఇటీవలే వచ్చాను తరువాత రండీ ఏఈవో ఉంటాడు కదా అతనినే అడగవచ్చు కదా అంటూ సమాధానం చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలకు కూడా రావడంలేదని అదేమంటే మీటింగ్‌లు ఉంటున్నాయని మమ్మల్ని ఏం చేయమంటారని సమాధానం చెప్పడం ఏమిటీ ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు జ్ఞానసుందరి, మాయ సత్యనారాయణ, ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు, తహసీల్దార్ బుల్లిబాబు, ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

● **పమిడిముక్కల, జనవరి 4:** ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందచేసి పరిష్కరించుకొనేందుకు సహకరించాలని మండల ప్రత్యేకాధికారి పెంటోజీరావు తెలిపారు. గురువారం కృష్ణాపురం, చోరగుడి, అలీనఖీపాలెం, అగినపర్రులో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా కృష్ణాపురంలో సర్పంచి మంటాడ వీరరాఘవులు అధ్యక్షతన జరిగిన సభలో తమ గ్రామంలోని ప్రధాన రహదారి టిప్పర్ల వలన పాడయ్యిందని, దీనికి వెంటనే మరమ్మతులు చేయాలని స్థానికులు అధికారులను కోరారు. ఇళ్లస్థలాలు కావాలని గతంలో అర్జీలు ఇచ్చినా ఇంత వరకు ఇవ్వలేదని కొందరు అధికారులకు సూచించారు. అన్ని సమస్యలకు సంబందించి 186 అర్జీలు అధికారులకు ఇచ్చారు. జడ్పీటీసీ సభ్యుడు మోటూరు వెంకటసుబ్బయ్య, ఎంపీపీ మెరసనమెట్ల దుర్గమ్మ, వైస్ ఎంపీపీ లింగమనేని రామారావు, తదితరులు పాల్గొన్నారు

● **భట్లపెనుమర్రు (కూచిపూడి), జనవరి 4 :** అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని ఎంపీపీ కిలారపు మంగమ్మ పేర్కొన్నారు. మొవ్వ మండలం భట్లపెనుమర్రు, బార్లపూడి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు గురువారం జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ 28 డ్వాక్రా గ్రూపులకు రూ.55 లక్షల రుణాలను మంజూరు చేసినట్లుగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొడాలి దయాకర్, మండల ప్రత్యేకాధికారి ఎం.శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు చలసాని బేబీ సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీ రహదారులు అధ్వానంగా ఉన్నా పట్టించుకోరా: ఎమ్మెల్యే ఆగ్రహం

పెదపారుపూడి, జనవరి 4 : ఆర్ అండ్‌బీ రహదారులు అధ్వానంగా ఉన్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదు వెంటనే ఒక ప్రణాళికను తయారుచేసి అందజేయాలని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన ఆర్‌అండ్‌బీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని దోసపాడు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో గురువారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా దోసపాడు గ్రామస్థులు పెదపారుపూడి నుంచి దోసపాడు వరకు ఆర్‌అండ్‌బీ రహదారి అధ్వానంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయాధికారులను అడిగితే సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారన్నారు. కొంతమంది రైతులు సొసైటీలు ఉన్న రైతులకు రుణమాఫీ రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దాంతో ఎమ్మెల్యే ఏఈవో సమీరజపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ చేస్తే కొందరు అధికారుల పనితీరు వల్ల రైతులకు సరైన సమాచారం అందడంలేదన్నారు. పనితీరు మార్చుకోకపోతే ఇబ్బందులు పడతావని ఎమ్మెల్యే ఏవోను హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి సభ్యులు మంచి వేదికలు అన్నారు. అర్హులందరికీ పెన్షన్లు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాజ విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష, సర్పంచ్ మాయ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయాధికారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే కల్పన

చెంబుకు శవయాత్ర

పెదపారుపూడి, జనవరి 4 : మండలంలో అన్ని గ్రామాల్లో గురువారం చెంబు శవయాత్రను నిర్వహించారు. పెదపారుపూడిలో సర్పంచ్ గారపాటి శ్రీలక్ష్మి, కార్యదర్శి సజ్జా వెంకటరాధిక, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో చెంబు శవయాత్ర చేసి ఊరు శివారులో పాతిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ చెంబు సంస్కృతిని విడనాడి మరుగుదొడ్లను వాడుకోవాలన్నారు. వానపాముల, యలమర్రు, తదితర గ్రామాల్లో కూడా చెంబు శవయాత్రలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలిసి డేవిడ్‌రాజు, కార్యదర్శులు ఎలీషారావు, ఈశ్వరి, పిచ్చియ్య, పూర్ణచంద్రరావు, నరసింహారావు, గ్రామస్థులు, డ్వాక్రా అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమిలో అల్లోపతి, ఆయుర్వేద వైద్యసేవలు

తోట్లవల్లూరు, జనవరి 4 : జన్మభూమి మా ఊరు గ్రామసభల్లో ప్రజా సమస్యలతో పాటు రోగులకు అల్లోపతి, ఆయుర్వేద వైద్యసేవలు అందుతున్నాయి. గురువారం పాములలంక గ్రామసభలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గోపాలనాయక్, రొయ్యూరు ఆయుర్వేద ఆస్పత్రి డాక్టర్ పద్మజ రోగులకు వైద్యసేవలు అందించి అవసరమైన మందులు అందజేశారు. లంక గ్రామంలో ఈ వైద్యశిబిరం ప్రజలకు బాగా ఉపయోగపడింది.



పాములలంక గ్రామసభలో ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యుడు ప్రకాష్ మధ్య వాగ్వాదం

పింఛను జాబితాపై వాగ్వాదం

పాములలంక(తోట్లవల్లూరు), జనవరి 4 : పాములలంక జన్మభూమి గ్రామసభలో పింఛన్ జాబితాపై గురువారం ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి, గ్రామ జన్మభూమి కమిటీ సభ్యుడు పాముల ప్రకాష్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. జన్మభూమి కమిటీ ఇచ్చిన పింఛన్ల జాబితా మార్చారని, గత జన్మభూమి గ్రామసభలో చదివిన 23 మంది పేర్లను తొలగించారని ప్రకాష్, 23 పేర్లు చదవలేదని, అధికారం మీ చేతుల్లో ఉంది మీ ఇష్టం వచ్చినట్టు చేస్తున్నారని వెంకటేశ్వరరెడ్డి ఇలా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఎన్‌ఆర్‌జీజీఎస్ డైరెక్టర్ గురుమూర్తి జోక్యం చేసుకుని గ్రామంలో అందరికీ పింఛన్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

కృష్ణాపురంలో ఆటల పోటీలు

కృష్ణాపురం (పమిడిముక్కల) జనవరి 4: కృష్ణాపురం, నారాయణపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆటల గురువారం ఆటల పోటీలు నిర్వహించారు. కబడ్డీ పోటీల్లో బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతకు బహుమతులు అందజేసారు. పంచాయతీ కార్యదర్శి పి.సత్యనారాయణరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రైతులంటే అంత చులకనా...

- **విద్యుత్ ఏఈపై మండిపడ్డ రైతులు**
- **అడ్డుకున్న పోలీసులు**

పాములలంక(తోట్లవల్లూరు), జనవరి 4 : రైతులంటే అంత చులకనా, ఫోన్ చేస్తే తేలిగ్గా మాట్లాడుతున్నావ్, ఆరు నెలల నుంచి విద్యుత్ సమస్యను పరిష్కరించమంటే ఎందుకు పట్టించుకోరని మండల విద్యుత్ ఏఈ సోమేశ్వరరావుపై పాములలంక జన్మభూమి గ్రామసభలో రైతులు మండిపడ్డారు. పాములలంక పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం సర్పంచ్ పాముల శ్రీనివాసరావు అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటయింది. ఈ సభలో పలువురు రైతులు విద్యుత్ సమస్యను లేవనెత్తారు. దాంతో అధికారులు ఏఈ సోమేశ్వరరావుని వివరణ ఇవ్వమని పిలిచారు. ఏఈ పొంతనలేని సమాధానం చెప్పటంతో రైతులు ఒక్కసారిగా ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 5వ నెంబర్ ట్రాన్స్‌ఫార్మర్ గతంలో కాలిపోతే రైతులు సొంత ఖర్చులతో బాగు చేయించుకోవలసి వచ్చిందని, అయినా ఇబ్బందులు ఏర్పడుతూ పంటలకు నీరందటం లేదని పొత్తూరు రవి చెప్పారు. రెండు నెలల క్రితం ఏఈకి ఫోన్ చేస్తే తక్కువగా మాట్లాడారని, ట్రాన్స్‌ఫార్మర్ కేబుల్‌వైరు లేదని అన్నారని, దాంతో తామే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే వెంటనే పంపించారని రవి అన్నారు. వైరు వచ్చినా రెండునెలల నుంచి అలాగే ఉంచారని, లైన్‌మెన్ విపరీతంగా మద్యం సేవించి డ్యూటీకి రాడని, నెలకు ఐదు రోజులే వస్తాడని రైతులు చెప్పారు. ఇంత చర్చ జరుగుతున్న ఏఈ సోమేశ్వరరావు నిర్లక్ష్యంగా మాట్లాడటంతో రవి, తదితరులు ఆయనపై మండిపడ్డారు. దళిత రైతులంటే చులకనా? జాగ్రత్త అంటూ మీదకి వెళ్ళబోగా పోలీసులు రైతులను బయటకు తీసుకొచ్చారు.



విద్యుత్ సమస్యలు పరిష్కరించటం లేదని గ్రామసభలో ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతు

ఇళ్ల స్థలాలు ఎప్పుడిస్తారు?

సభాధ్యక్షుడు సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాములలంక ప్రజలకు తోట్లవల్లూరులో సేకరించిన ఇళ్ల స్థలాలను ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. గత జన్మభూమిలో ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయలేదని తహసీల్దార్ జి భద్రుని అడిగారు. అలాగే వాటర్‌ట్యాంకు రోడ్డు పూర్తిగా ఆక్రమణకు గురయిందని, దీనిని సర్వే చేయమని గ్రామప్రజలందరూ వినతి పత్రం ఇస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని సర్పంచ్ అన్నారు. దీంతో తహసీల్దార్ భద్రు మాట్లాడుతు రికార్డు ప్రకారం సర్వేచేసి 8 గజాల డొంకను అప్పగిస్తామని హామీ ఇచ్చారు. గ్రామసభలో ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి, మండల ప్రత్యేకాధికారి జి.నాగేశ్వరరావు, ఎంపీడీవో ఎస్ఈ పద్మసుధ, ఎన్ఆర్ఈజీఎస్ డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి, ఎంపీటీసీ సభ్యురాలు సోలే జ్యోతి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

కారకంపాడు (కూచిపూడి), జనవరి 4 : మొవ్వ మండలం అయ్యంకి పంచాయతీ పరిధిలోని కారకంపాడు గ్రామంలో గురువారం సాయంత్రం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో విజేతలకు సర్పంచ్ రాజులపాటి అంకమ్మ బహుమతులు అందజేశారు. ఈ ముగ్గుల పోటీల్లో డి.సుకన్య, విజయ శ్రీ, కె.భార్గవిలు వరుసగా మూడు బహుమతులను అందుకోగా, పంచాయతీ కార్యదర్శి పరమాత్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కబడ్డీలో ద్వితీయ స్థానం పొందిన తాడంకి విద్యార్థినిలతో స్పెషలాఫీసర్

కబడ్డీ రన్నర్స్‌గా తాడంకి విద్యార్థినిలు

తాడంకి (పమిడిముక్కల) జనవరి 4: ఇటీవల జరిగిన 81వ గ్రిగ్ మెమోరియల్ నూజివీడ్ డివిజన్ స్థాయి బాలికల ఆటల పోటీల్లో తాడంకి హైస్కూల్ విద్యార్థినిలు కబడ్డీలో ద్వితీయస్థానం పొందినట్టు ప్రధానోపాధ్యాయిని అన్నే భాగ్యలక్ష్మి తెలిపారు. గురువారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రతిభ చూపి విజేతలైన విద్యార్థులకు బహుమతులందజేశారు. క్రీడాకారిణిలకు శిక్షణ ఇచ్చిన పీడీ రాజును మండల స్పెషల్ ఆఫీసర్ పెంటోజీరావు, ఎంపీడీవో విద్యాధరిలు అభినందనలు తెలిపారు.



సామూహిక సీమంతాలు చేస్తున్న స్థానిక నేత సుబ్రహ్మణ్యేశ్వరరావు

సామూహిక సీమంతాలు

చోరగుడి (పమిడిముక్కల) జనవరి 4: చోరగుడిలో సామూహిక సీమంతాల కార్యక్రమం వేడుకగా జరిగింది. జిల్లా టీడీపీ కార్యవర్గ సభ్యుడు కందిమళ్ల శివసుబ్రహ్మణ్యేశ్వరరావు ఏడుగురు గర్భిణులకు చీర, జాకెట్, పసుపు కుంకమలను అందజేశారు. స్థానిక సర్పంచి మర్రి శ్రీలక్ష్మి, ఐసీడీయస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు భోగిపండ్లు పోశారు.

ప్రమాదాల నివారణకు డ్రైవర్లు సహకరించండి

పామర్రు, జనవరి 4 : రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు సహకరించాలని పామర్రు ఎస్సై పి.రాంబాబు కోరారు. మండల పరిధిలోని కనుమూరులో గల దిలీప్ బిల్ట్‌కాన్ సంస్థలో గురువారం భారీ వాహనాల డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. దీనికి ప్రధాన కారణం డ్రైవర్ల నిర్లక్ష్యమేనని పోలీసు శాఖ పరిశీలనలో తేలిందన్నారు. డ్రైవర్లు అప్రమత్తతో మెలిగి తమ వాహనాలు నడిపి ప్రమాదాల నివారణకు సహ కరించాలన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాల నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దిలీప్ బిల్డ్‌కాన్ ప్రతినిధులు జాకత్‌తా తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

మొవ్వ (కూచిపూడి), జనవరి 4 : మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక సేవా శిబిరాన్ని మొవ్వలో ప్రారంభించారు. వారం రోజులపాటు నిర్వహించే ఈ శిబిరంలో తొలిరోజైన గురువారం స్థానిక అంబేద్కర్‌నగర్ పాఠశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రమాజ్యోత్స్నకుమారి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబ్కేదర్‌నగర్‌లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, కార్యక్రమానికి హాజరైన అతిథులు, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రహదారులు, కాలువ గట్లపై అలుముకున్న పిచ్చిమొక్కలను, చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండవ బాలత్రిపుర సుందరి, ఎంపీటీసీ కంభం రామలక్ష్మి, గ్రామ టీడీపీ అధ్యక్షుడు మండవ కోటేశ్వరరావు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వరరావు, లైఫ్ గ్రీవర్స్ చర్చి ఫాస్టర్ పరిశుద్ధ రాజు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జగన్మోహనరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డా.డీసీహెచ్.అప్పారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో మేథోశక్తి పెంపునకు రంగవల్లులు దోహదం

పామర్రు, జనవరి 4 : విద్యార్థులలో మేధోశక్తిని పెంచడానికి రంగవల్లుల పోటీలు దోహదపడతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక ఏఎన్ఎం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో విజేతలైన జూనియర్స్ విభాగంలో సిహెచ్ లోహిత, కె.పల్లవిలు ప్రథమస్థానం, వై.ఇంద్రాణి ద్వితీయ స్థానం సాధించగా సీనియర్స్ విభాగంలో సిహెచ్ జ్యోతిక, శ్రీదేవిలు ద్వితీయస్థానం పొందారు. విజేతలైన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎ.పూర్ణచంద్రారెడ్డి, హెచ్ఎం ఎ.శర్మ, ఇతర అధ్యాపక సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు



విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న పూర్ణారెడ్డి, లాజరస్, శర్మ తదితరులు

2018లోనే పోలవరం పూర్తిచేయాలి

- **డీసీసీ అధ్యక్షుడు ధనేకుల**

తోట్లవల్లూరు, జనవరి 4 : పోలవరం ప్రాజెక్టుని 2018-19లోనే పూర్తి చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాదులాడుకోకుండా ఒక స్పష్టతను ప్రజలకు తెలపాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ధనేకుల మురళీమోహన్‌రావు అన్నారు. తోట్లవల్లూరు సాయిబాబా గుడి ఆవరణలో గురువారం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మొవ్వా మోహన్‌రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గన్నే కోటేశ్వరరావుతో కలిసి జనవరి 7, 8, 9 తేదీల్లో పోలవరం కోసం కాంగ్రెస్ మహాపాదయాత్ర వాల్‌పోస్టర్‌లను ధనేకుల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పోలవరం ప్రాజెక్టుని కేంద్రప్రభుత్వం నిర్మించాలని గత కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేస్తే అందుకు విరుద్ధంగా సీఎం చంద్రబాబు దాని బాధ్యతలు చేపట్టడం అసంబద్ధంగా ఉందన్నారు. ఇపుడు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పోలవరంపై గందరగోళ ప్రకటనలు చేస్తూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు.

కాంగ్రెస్ పోలవరం కోసం మహాపాదయాత్రను చేపట్టిందని, ఈ నెల 7న ధవళేశ్వరం నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని మురళీమోహన్‌రావు తెలిపారు. 10వ తేదీన పోలవరంలో సామూహిక సత్యాగ్రహం జరుగుతుందని, ప్రజలందరూ పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పిట్టు శ్రీనివాసరావు, కోశాధికారి కటకం పూర్ణచంద్రరావు, మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ కిసాన్ సెల్ అధ్యక్షుడు పులి శివరామకృష్ణ, డీసీసీ ఉపాధ్యక్షుడు తుమ్మల కాళీవరప్రసాద్, డీసీసీ కార్యదర్శి శీలం రమేష్, పామర్రు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రావూరి చిన్నబ్బాయి, పెదపారుపూడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.రామారావు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్‌లో ఉత్తమ ఫలితాలకు కృషి : డీఈవో రాజ్యలక్ష్మి

పామర్రు, జనవరి 4 : రాబోయే పదవ తరగతి పరీక్ష ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సంబంధిత పాఠశాలలు, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగాలని జిల్లా విద్యాశాఖాధికారి రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. స్థానిక కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గురువారం ఆమె విచ్చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ టెన్త్ పరీక్షా ఫలితాల్లో జిల్లాను ప్రథమస్థానంలో నిలిపేందుకు కృషి జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా పదోతరగతిలో సబ్జెక్టులో వెనుకంజలో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. దీనికి డివిజన్‌స్థాయి మండల స్థాయి తరగతులు విద్యాశాఖల అధికార్లు, ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజూ విద్యార్థులకు బోధన తరగతులు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం పద్మజ, ఎంఈవో విజయలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం డీఈవోను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మజ, వైస్ ఎంపీపీ లాజరస్‌లు దుశ్శాలువాతో సత్కరించారు.

70 మందికి ఉచిత వైద్యసేవలు

నిడుమోలు (కూచిపూడి), జనవరి 4 : నిడుమోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. లంకపల్లి సన్‌ఫ్లవర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్, మచిలీపట్నం ఆంధ్రా హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో 70 మంది రోగులకు ఉచితంగా వైద్యసేవలు అందించారు. సర్పంచ్ చిన్నం రత్నాబాయ్ ప్రారంభించిన ఈ శిబిరంలో కిడ్నీ సంబంధిత వ్యాధులకు ఈసీజీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ వంటి పరీక్షలు కూడా నిర్వహించారు. డాక్టర్ కె.అచ్యుతబాబు నిర్వహించిన ఈ వైద్యసేవల కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గొంతుపులి రాము, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ జి.నరసింహారావులు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నిడుమోలులో స్వచ్ఛత కార్యక్రమాలను ఈ సందర్భంగా నిర్వహించారు.

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. **శూన్య పరికల్పనకు ఉదాహరణ**
 1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
 2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
 3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
 4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.
2. **కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది**
 1) సాపేక్ష సిద్ధాంతం
 2) న్యూటన్ గమన నియమం
 3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం
3. **'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?**
 1) సిద్ధాంతం 2) సత్యం
 3) సాధారణీకరణం 4) పరికల్పన
4) **చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?**
 1) రుగ్వేదం 2) యజుర్వేదం
 3) అధర్వణ వేదం 4) సామవేదం
5. **π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?**
 1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
 3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్
6. **ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?**
 1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
 2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
 4) బ్రౌనియన్ నియమం
7. **వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?**
 1) ఔపయోగిక విలువ
 2) వృత్తి విలువ
 3) సౌందర్య విలువ
 4) ఉత్తేజాన్ని కలిగించే విలువ
8. **సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు**
 1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
 2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
 3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
 4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం
9. **విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?**
 1) పరిశీలన 2) హస్తలాఘవ
 3) నివేదన 4) చిత్ర లేఖన
10. **కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?**
 1) విశ్లేషణ 2) సంశ్లేషణ
 3) అభిరుచి 4) వినియోగం
11. **ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?**
 1) జ్ఞానం 2) వినియోగం
 3) నైపుణ్యం 4) అవగాహన
12. **'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?**
 1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్
13. **ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.**
 1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
 3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి
14. **ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?**
 1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
 2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
 3) సాపేక్ష సిద్ధాంతం
 4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు
15. **'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.**
 1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
 2) తక్షణ పునశ్చరణ సూత్రం
 3) స్వీయగమన సూత్రం
 4) విద్యార్థి పరీక్షా సూత్రం
16. **'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.**
 1) లక్ష్యాత్మక పరిశీలన
 2) తరగతి కాలం
 3) పాఠ్యాంశ నిడివి
 4) తరగతి పరిమాణం
17. **ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది**
 1) సింహావలోకనం 2) ప్రదర్శన
 3) సామాన్యీకరణం 4) నియోజనం
18. **ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.**
 1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
 2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
 3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట
 4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

టెట్ / డిఎస్సీ
ప్రత్యేకం



19. **త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?**
 1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
 3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు
20. **కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము**
 1) పోస్టర్ 2) డయేరియా
 3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్
21. **ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.**
 1) చార్ట్ 2) చిత్రం
 3) నిజవస్తువు 4) నమూనా
22. **ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?**
 1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
 3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు
23. **ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?**
 1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
 3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్
24. **రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము**
 1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
 3) అయస్కాంత ధృవాల నియమం
 4) అయస్కాంత బలరేఖలు
25. **పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?**
 1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
 3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి
26. **మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?**
 1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
 3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
27. **సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.**
 1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
 3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం
28. **సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?**
 1) యుణికా 2) శాస్త్ర కేరళం
 3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త
29. **రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?**
 1) రూపన 2) సంకలన
 3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్ధిష్టత
30. **ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు**
 1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
 2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
 4) బహుళైచ్ఛిక ప్రశ్నలు
31. **పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు**
 1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
 3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు
32. **ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?**
 1) బయోగ్యాస్---------శక్తి వనరు
 2) -------------తరగని శక్తి వనరు
 3) -----------గ్యాస్------శక్తి------
 4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. **ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది**
 1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
 2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
 3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
 4) కాలగమనంలో మార్పులు చెందవు
34. **సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు**
 1) గ్రీసు 2) ఈజిప్టు
 3) ఇంగ్లాండ్ 4) ఇండియా



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

35. **'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?**
 1) నైతిక 2) బౌద్ధిక
 3) సాంస్కృతిక
 4) వృత్తిపరమైన
36. **'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?**
 1) సాకెట్ 2) జాక్సన్
 3) ల్యూటన్ 4) ఆర్నెల్
37. **'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ**
 1) సాధారణీకరించును
 2) సరైన ప్రయోగ విధానం సూచించును
 3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును
38. **విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?**
 1) అధ్యయన 2) అన్వేషణ
 3) పరిశీలన 4) సృజనాత్మకత
39. **రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?**
 1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ
40. **అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి**
 1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
 3) బహుమానం
 4) మాటల ద్వారా ప్రశంసించడం
41. **కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?**
 1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
 3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్
అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు
అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

గుడివాడ
నియోజకవర్గం

గుడివాడ - గుడివాడ రూరల్ - నందివాడ - గుడ్లవల్లేరు

చెంబుకు అంతిమ సంస్కారం

గుడ్లవల్లేరు : ఆత్మగౌరవ దీక్షలో భాగంగా గురువారం రాత్రి గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం ఆవరణలో చెంబుకు అంతి సంస్కారాలు నిర్వహించారు. ప్లాస్టిక్ బాటిల్, చెంబులకు పూలదండలు వేసి అనంతరం గోతిలో పాతిపెట్టారు. గుడివాడ డీఎల్‌పీవో వెంకట్, పంచాయతీ కార్యదర్శి జీటీవీ రమణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



రాళ్లకోడు డ్రెయిన్ అధ్వానం

» అధికారుల నిర్లక్ష్యం
» కాంట్రాక్టర్ స్వార్థం ఫలితం
» రైతులు ఇక్కట్లపాలు

నందివాడ, జనవరి 4 : అధికారుల నిర్లక్ష్యం , కాంట్రాక్టర్‌ల స్వార్థం వలన రాళ్లకోడు డ్రెయిన్ తవ్వకం మూణ్ణాళ్ల ముచ్చటగా మారింది. లక్షలు వెచ్చించి డ్రెయిన్ తవ్వి మూడేళ్లు పూర్తి కాకముందే గుర్రపుడెక్క, కిక్కిసతో మేట వేసుకుపోయి రూపు కోల్పోయింది.

రాళ్లకోడు డ్రెయిన్ ద్వారా పోలుకొండ, ఎల్‌ఎన్‌పురం, గ్రామాల పరిధిలోని వేలాది ఎకరాలకు సాగునీటితో పాటు మురుగు బయటకు పోతుంది. కొంతకాలం క్రితం డ్రెయిన్ తవ్వకానికి ప్రభుత్వం రూ.7లక్షలు మంజూరు చేసింది. తవ్వకం పనులు చేపట్టిన సదరు కాంట్రాక్టర్ తూతూ మంత్రంగా నిర్వహించారు. డ్రెయిన్‌లో మేట వేసిన కిక్కిసను పూర్తిస్థాయిలో తొలగించకుండా అలానే వదిలేశాడు. గుర్రపుడెక్క తొలగింపు తూతూమంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. దీంతో పరిస్థితి యధాస్థితికి చేరింది.

ఏడాదిన్నరక్రితం నీరు చెట్టు పథకంలో డ్రెయిన్‌తవ్వకం పనులు చేపట్టారు. మరలా తూతూ మంత్రంగా కాంట్రాక్టర్‌లు తవ్వకం పనులు చేపట్టి మమ అనిపించారు. ప్రస్తుతం డ్రెయిన్ పరిస్థితి దారుణంగా మారింది. పూర్తిగా రూపుకోల్పోయింది. గుర్రపుడెక్క, కిక్కిసతో మేట వేసింది.

నీరు ఎటూ ప్రవహించే అవకాశం లేకుండా పోయింది. చేపల చెరువు లకు నీరు అందని పరిస్థితి నెలకొంది. కనీసం పట్టుబడులకు నీళ్ళు డ్రెయిన్‌లోకి వదిలినా అవి వెళ్లే పరిస్థితి కన్పించడం లేదు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయిన్ మేట వేసిన గుర్రపుడెక్కను తొలగించాలని రైతన్నలు కోరుతున్నారు.

కిక్కిసతో పూడిపోయిన డ్రెయిన్



పట్టించుకున్నవాడే లేడు



రాళ్లకోడు డ్రెయిన్ రూపుకోల్పోయి కొల్లేరు లా మారింది. కిక్కిసతో నిండిపోయింది. చెరువులోకి నీళ్ల తోడు కుందామంటే సవ్యంగా రావడం లేదు. డ్రెయిన్‌ను అభివృద్ధి చేయాలి. - పెద్దిరాజు

సంక్షిప్తం



మాట్లాడుతున్న నరేష్‌కుమార్

ఆంగ్లంలో ప్రావీణ్యంతో మెరుగైన ఉపాధి

గుడివాడ (రాజేంద్రనగర్), జనవరి 4 : ఆంగ్లభాషలో ప్రావీణ్యం సంపాదిస్తే ప్రపంచంలో ఏ మూలకు వెళ్ళినా ఉపాధి పొందవచ్చని రాష్ట్ర రీసోర్స్ పర్సన్ డి.వి.నరేష్ కుమార్ అన్నారు. ఏఎన్‌ఆర్ బీఈడీ, డీఈడీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని అతిథి ఉపన్యాసం చేశారు. ఆంగ్ల భాషపై పట్టుసాధిస్తే ప్రపంచ వ్యాప్తంగా మెరుగైన ఉపాధి అవకాశాలను పొందవచ్చన్నారు. డీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ బి.సుధీర్‌బాబు, అధ్యాపకులు ముఖర్జీ, పవన్, బి.ఆనంద బాబు, సిహెచ్. ప్రకాష్, డి.ఎస్.ప్రత్యూష పాల్గొన్నారు.



అజయ్ కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం

గుడ్లవల్లేరు, జనవరి 4 : ఇటీవల వారణాసిలో మృతి చెందిన పుల్లేటి అజయ్‌బాబు కుటుంబానికి జనసేన, మండల కాపు సంఘం, కాప్స్‌రాక్స్ ప్రతినిధులు ఆర్థిక సహాయాన్ని అంద చేశారు. అజయ్ తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, నాగలక్ష్మి దంపతులకు గుడివాడ జనసేన నాయకుడు పార్టీ తరపున రూ. 10 వేలు గురువారం రాత్రి అందచేశారు. బూరగడ్డ శ్రీకాంత్, కాపు సంఘం అధ్యక్షుడు కోటేశ్వరరావు, కాప్స్‌రాక్స్ ప్రతినిధి ఆవుల రామకృష్ణ, ఆర్‌కె తదితరులు పాల్గొన్నారు.

జీఈసీ విద్యార్థుల ప్రతిభ

గుడ్లవల్లేరు : జాతీయ స్థాయి సీఎస్‌సీ శాట్ 2కె18లో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కంప్యూటర్స్ విద్యార్థులు ఆల్ రౌండర్‌గా ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ ఎన్.ఎస్. ఎస్.వి.రామాంజనేయులు తెలిపారు. మచిలీపట్నంలోని హిందూ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించిన పోటీల్లో పోస్టర్ ప్రజంటేషన్, పేపర్ ప్రజంటేషన్, వెబ్ డిజైనింగ్ అంశాల్లో గుడ్లవల్లేరు కంప్యూ టర్స్ విద్యార్థులు ఆల్‌రౌండర్స్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ తెలిపారు. విజేతలను, అధ్యాప కులను యాజమాన్యం అభినందించారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

గుడ్లవల్లేరు, జనవరి 4 : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని పేదరికం నుంచి బయట పడాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ అన్నారు. విన్నకోట, కూరాడ, చిత్రం గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నరేగా నిధులు ఎంతగానో దోహపడతాయన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి రక్షిత తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం వాటర్ గ్రిడ్స్ రూపొందిస్తుందన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్క పేదవాడికి సొంత ఇల్లు ఉండేలా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు. విన్నకోట గ్రామంలో గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. హాస్టల్ వార్డెన్‌లు తమ సమస్యలపై జడ్పీ చైర్మన్ అనూరాధకు వినతిపత్రం అందజేశారు.



విన్నకోటలో సీమంతం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ అనూరాధ, పక్కన వినతిపత్రం అందజేత

కూరాడలో పంచాయతీపై ఫిర్యాదు

కూరాడ జన్మభూమిలో పలు సమస్యలను ప్రజలు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వచ్చారు. బాలాజీనగర్‌లో గత మూడు సంవత్సరాలుగా ఇంటిపన్నులు వేయడం లేదని, కట్టించు కోవడం లేదని, పంచాయతీ కుళాయిలకు కట్టిన రుసుముకు రశీదులు ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. దానిపై విచారణ నిర్వహించాలని జడ్పీ చైర్‌ప్సన్ ఈవోపిఆర్‌డిని ఆదేశించారు. మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, వెంకటాద్రిచౌదరి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జంగం మోహనరావు, సర్పంచ్‌లు పాలేటి నాంచారయ్య, నాగేశ్వరరావు, సీతాకు మారి, ఎంపీపీ విజయభారతి తదితరులు పాల్గొన్నారు.



తట్టివర్రులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, చిత్రంలో ఐఏఎస్ అధికారి ఉషాకుమారి

ప్రజా సంక్షేమానికి రూ.2లక్షల కోట్లు

గుడివాడ రూరల్, జనవరి 4 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రజా సంక్షేమానికి రూ. 2 లక్షల కోట్లు ఖర్చు చేసి నిరంతరం కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమం రామనపూడి, తట్టివర్రు, సీపూడి గ్రామాల్లో గురువారం జరిగింది. తట్టివర్రు జన్మభూమిలో రావి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి పరిరక్షణ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ, విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుందన్నారు. దేశంలోనే ఏపీని ఆదర్శ రాష్ట్రంగా నిలపడానికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. సీనియర్ ఐఎఎస్ అధికారి పి. ఉషాకుమారి మాట్లాడుతూ తట్టివర్రు గ్రామం చాలా అభివృద్ధి చెందిన గ్రామమన్నారు. ఆధునిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి) మాట్లాడుతూ తమ ప్రభుత్వం వచ్చిన తరువాత తట్టివర్రు గ్రామాభివృద్ధికి రూ. 4.5 కోట్లు నిధులు ఖర్చు చేశామన్నారు. తట్టివర్రు జన్మభూమి కమిటీ సభ్యుడు కైలా కాళిదాసు అందరికీ రేషన్ కార్డులు మంజూరు చెయ్యడం లేదని అధికారులను నిలదీశారు. రావి, గుత్తా స్పందించి తట్టివర్రులో దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రామనపూడి, తట్టివర్రు యూపీ పాఠశాల విద్యార్థులు దేశభక్తి గేయాలు ఆలపించారు. అధికారులు, నాయకులను ఆకట్టుకున్నాయి. రామనపూడి సర్పంచ్ మసిముక్కు గోపాలకృష్ణ, తట్టివర్రు సర్పంచ్ కాకొల్లు రాజారెడ్డి, సీపూడి సర్పంచ్ రాజు, మండల ప్రత్యేకాధికారి కృపావరం, ఎంపీడీవో కె.జ్యోతి, తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన , కోఆప్షన్ సభ్యులు కారే జోసఫ్, శెరీదింటకర్రు సహకార సంఘం అధ్యక్షుడు అడుసుమిల్లి లక్ష్మణరావు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

శ్రీలక్ష్మి	జ్యూమంజి
శ్రీబ్రహ్మ	2 కంట్రీస్
శ్రీరామ్	సారథి
భాస్కర్ 35 ఎం.ఎం	హలో
భాస్కర్ 70 ఎం.ఎం	ఒక్క క్షణం
సింధూర	ఎంసీఏ
బొమ్మరిలు	హలో
బొమ్మరిల్లు మినీ	అడ్వంచర్
బాలాజి	ఖాకీ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

రైతుబజారులో కూరగాయల ధరలు

టమోటా-10, వంకాయ-18, బెండ-20, మిర్చి-20, కాకర-20, బీర-26, క్యాబేజి-12, క్యారెట్-44, దొండ-18, బంగాళదుంప-12, ఉల్లి-41, గోరుచిక్కుడు-20, దోస-18, చిక్కుడు-28, చేమదుంప-30, కంద-20, బీట్‌రూట్-22, కీరదోస-12, బీన్స్-26, క్యాప్సికం-42, అలసంద-20.

జగ్గయ్యపేట
నియోజకవర్గం

జగ్గయ్యపేట • పెనుగంచిప్రోలు • వత్సవాయి

బులియన్
బంగారం :
రూ. 30,500(24 క్యారెట్లు-10గ్రా)
రూ. 28,060(22 క్యారెట్లు-10గ్రా)
వెండి: రూ.40,000(కేజీ)

గ్యాస్ సమాచారం
ఏజెన్సీ సరఫరా తేదీ-ఫోన్ నెం.-ఆన్‌లైన్ నెం.
జయసంతోషి 23.12.17వరకు
222359, 223492, 9848824365
అన్నపూర్ణ 25.12.17వరకు
225500, 225400, 9666023456
శ్రీరామసత్య 29.12.17వరకు 225666,9848824365

సంక్షిప్తం


విజేతలకు కప్ అందజేస్తున్న డాక్టర్ కనకలింగేశ్వరరావు

విజేతలకు బహుమతులందజేత

జగ్గయ్యపేట, జనవరి 4 : నూతన సంవత్సరం సందర్భంగా ఫ్రెండ్స్ రిక్రియేషన్ పటేల్ బ్యాడ్మింటన్ విజేతలకు హోమియో వైద్యుడు కనకలింగేశ్వరరావు కప్‌ను అందచేశారు. ఏటా అన్ని వయస్సుల వారికి పటేల్ పోటీలు నిర్వహించాలని నిర్వాహకులను ఆయన కోరారు.

కర్రకు చెంబు కట్టి సమాధి

జగ్గయ్యపేటరూరల్, జనవరి 4 : మండలంలోని పోచంపల్లి గ్రామంలో జన్మభూమిలో భాగంగా 'చెంబు వచ్చింది... ఆత్మగౌరవం గెలిచిందన్న...' నినాదంతో కర్రకు చెంబును కట్టి మేళ తాళాలు, కోయడప్పులతో బహిర్భూమి ప్రదేశానికి తీసుకెళ్లి సమాధి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముల్లంగి రామ కృష్ణారెడ్డి, ఏఎంఎలు, వీఆర్వోలు, గ్రామస్థులు విద్యార్థులు పాల్గొన్నారు.


రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు

కొనసాగుతున్న రాజీనామాల పరంపర

వత్సవాయి, జనవరి 4 : భీమవరంలో టీడీపీ నేతల, కార్యకర్తల రాజీనామాల పరంపర కొనసాగుతూనే ఉంది. పార్టీనేతలు, కార్యకర్తలు గురువారం కూడా తమ పదవులకు, సభ్యత్వానికి రాజీనామాలు చేశారు. గ్రామానికి చెందిన నీటి సంఘం అధ్యక్షుడు ఇంజం రామారావు, మండల కో ఆప్షన్ సభ్యుడు సలీం, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎస్.కె.నజీబ్ పార్టీలో కొందరు నేతలకు, కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని ఆరోపిస్తూ రాజీనామాలు చేశారు. వారికి మద్దతుగా మరి కొంతమంది దేశం పార్టీకి చెందిన గ్రామ ప్రధాన కార్యదర్శి సామినేని కృష్ణయ్య, గౌరవాధ్యక్షుడు ధనియాల పుల్లయ్య, తెలుగు యువత ఉపాధ్యక్షుడు కళామతల్లి నరసింహారావు, పద్మశాలి కమిటీ సభ్యుడు గుడిశాల ఆంజనేయులు, స్థానిక సొసైటీ బ్యాంకు డైరెక్టర్ ఎస్.కె.షాజుద్దీన్, యాదవ సంఘ అధ్యక్షుడు నన్నబోయిన వెంకటేశ్వర్లు, వెలుగుతున్న ఎస్.కె.ఖాసింబీ, మరికొంత మంది పార్టీ పదవులకు, సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

నిబంధనలు సడలించండి

- జన్మభూమిలో మునిసిపల్ చైర్మన్ ఇంటూరి సూచన
- చంద్రన్న బీమా చెక్కు అందజేత

జగ్గయ్యపేట, జనవరి 4 : ఎనిమిది, తొమ్మిది వార్డుల్లో చెరువు ముంపు కింద ఉన్న భూముల వర్గీకరణలో అధికారులు కొద్దిపాటి నిబంధనలు సడలిస్తే నిరుపేదలకు లబ్ధి చేకూర్చవచ్చని మునిసిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ అన్నారు. పట్టణంలో ఎనిమిది, తొమ్మిది వార్డుల్లో జరిగిన జన్మభూమి సభల్లో కౌన్సిలర్లు ఇంటూరి హైమవతి, కొర్రకూటి సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ నిబంధనలు కొద్దిగా సడలిస్తే 40 ఏళ్లుగా ఉన్న నిరుపేదలైన, ఇళ్ల కట్టుకుని ఉంటున్న వారికి లబ్ధి చేకూర్చవచ్చని సూచించారు. పురపాలక సంఘంలో టీడీపీ పక్షనేత యలమంచిలి రాఘవ మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కృషితో వార్డుల్లో రూ.5 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. బుద్ధ విహార్ రాకతో రెండువార్డులు జిల్లాలో ప్రత్యేకత సంతరించుకున్నాయన్నారు. అనంతరం చలువాది సుజాతకు చంద్రన్న బీమా కింద మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును వారు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కె.ఎస్.బాబు, కమిషనర్ పి.రమేష్, కౌన్సిలర్లు హైమవతి, సైదులు, మాజీ కౌన్సిలర్ ఇంటూరి విజయ రామారావు, సామాజిక వేత్త కర్లపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


చంద్రన్న బీమా చెక్కు అందజేస్తున్న మునిసిపల్ చైర్మన్ ఇంటూరి, టీడీపీ ఫ్లోర్ లీడర్ రాఘవ, కమిషనర్ రమేష్

జన్మభూమి అధికారులకు ఆత్మీయ విందు

ఎనిమిది, తొమ్మిది వార్డుల్లో జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన అధికారులకు కౌన్సిలర్ ఇంటూరి హైమవతి రామారావు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఆమె భర్త, మాజీ కౌన్సిలర్ విజయరామారావు, కుమారుడు, మునిసిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్‌తో కలిసి వడ్డించారు.



అయ్యప్ప పడి భజన చేస్తున్న స్వాములు, పక్కన మొక్కలు నాటుతున్న మాజీ చీఫ్ విప్ ఉదయభాను

ఘనంగా అయ్యప్ప పడిపూజ

పెనుగంచిప్రోలు, జనవరి 4 : పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ సెంటర్‌లోని వేణుగోపాలస్వామి దేవస్థానంలో అయ్యప్ప పడిభజన కన్నుల పండువగా నిర్వహించారు. భజన మండపాన్ని పలు పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు.

అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు, గురుస్వామి వాసిరెడ్డి బెనర్జీ ఆధ్వర్యంలో భజన, పూజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను, పలువురు ప్రముఖులు, అధిక సంఖ్యలో దీక్షా స్వాములు పాల్గొన్నారు.

ఆలయ అర్చకుడు పరాంకుశం అనిల్‌కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. దేవస్థాన అయ్యప్ప దీక్షా స్వాముల కమిటీ ఆధ్వర్యంలో భజన జరిగింది. అనంతరం ఆలయంలో వేప, రావి మొక్కలను ఉదయభాను నాటారు.



26వ వార్డులో నిర్వహిస్తున్న ఆటల పోటీలు, వినాయక గుడి వద్ద ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

జన్మభూమిలో భాగంగా ముగ్గులు, ఆటల పోటీలు

జగ్గయ్యపేట, జనవరి 4 : జన్మభూమిలో భాగంగా పలు వార్డుల్లో గురువారం మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.

11వ వార్డులో వినాయకగుడి వద్ద ముగ్గుల పోటీలను కౌన్సిలర్ చారుగుండ్ల కొండ పర్యవేక్షణలో, 26వ వార్డు లో కౌన్సిలర్ కె.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. వార్డుల్లో కౌన్సిలర్లు, ఐసీడీఎస్, హ్యాబిటేషన్ అధికారులు పోటీలు నిర్వహించారు.

హామీ ప్రకారం
నష్ట పరిహారం ఇవ్వాలి

- కాకరవాయి రైతుల డిమాండ్

వత్సవాయి : రైల్వేకట్ట కింద నష్టపోయిన వ్యవసాయ భూములకు ఉన్నతాధికారులు ఇచ్చిన హామీ ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని కాకరవాయి గ్రామ రైతులు డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో గురువారం మాట్లాడుతూ 2017 జనవరి 19న కాకరవాయి వచ్చిన అప్పటి జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, సబ్ కలెక్టర్ సలోని రైలుకట్ట కింద నష్టపోయిన భూములను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మంజిల్లా మోటమర్రి నుంచి జగ్గయ్యపేట వెళ్లే రైలు మార్గంలో ఖాజీపేట వరకు రైలు మార్గం వేశారు. అదనపు భూమి అవసరంగా గుర్తించి కాకరాయి గ్రామానికి చెందిన రైతుల నుంచి 2.40 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. ఆ సమయంలో భూమి రిజిస్ట్రేషన్ విలువలో 2.5 రెట్లు మాత్రమే చెల్లించినట్లు రైతులు కె.విశ్వనాథం, కె.వెంకటనర్సమ్మ ఆరోపించారు. పక్కనున్న తెలంగాణభూములకు ఒక రేటు ఆంధ్రాలోని భూములకు మరో రేటు ఇవ్వడంపై వారు నిరసన వ్యక్తం చేశారు. అధికారుల మాట ప్రకారం తమకు ఇస్తానన్న పరిహారం వెంటనే మంజూరు చేసి తగిన న్యాయం చేయాలని కోరారు.


గాంధీచౌక్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు, పాల్గొన్న విద్యార్థులు

వాసవీ క్లబ్, గురుకుల విద్యార్థుల ర్యాలీ

జగ్గయ్యపేట, జనవరి 4 : హైస్కూల్ కాంప్లెక్స్‌లోని రాష్ట్ర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు జన్మభూమిలో భాగంగా మరుగుదొడ్లను ఉపయోగించాలని, స్వచ్ఛాంధ్రలో భాగస్వాములు కావాలంటూ ర్యాలీ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ వి.శ్రీనివాసు ర్యాలీని గురువారం సత్యనారాయణపురం, అంబేద్కర్ విగ్రహం వరకు నడిపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వాసవీ క్లబ్ సభ్యుడు, 11వ వార్డు కౌన్సిలర్ చారుగుండ్ల కొండ ఆధ్వర్యంలో బహిరంగ మలవిసర్జన అనాచారం, అనారోగ్యమంటూ... నినాదాలు చేశారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వాడాలని కోరారు. క్లబ్ సభ్యులు, అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 10 వంగ 18, వంగ (గుండ్రం) 15, బెండ 22, పచ్చి మిర్చి 20, బజ్జిమిర్చి 32, కాకర 20, బీర 26 కాలీఫ్లవర్ 10/8, క్యాబేజి 14, క్యారెట్ 43, దొండ 14, బంగాళాదుంప 13, ఉల్లిపాయలు 40, గోరుచిక్కుళ్లు, 22, దోస 18, సొర 7/6, పొట్ల 12, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 28/40 చామదుంప 34 మునగ 7/6, ఆకుకూరలు 2,50 కంద 24, బీట్‌రూట్ 22, కీరదోస 12, ఫ్రెంచ్ బీన్స్ 26, కాప్సికం 40, చింత కాయలు --, అలచంద --, బఠాణి కాయలు 48, ఆకాకర 45, కూర గుమ్మడి --, బూడిద గుమ్మడి --, ఉసిరి --, చిలకడదుంప 22, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి)12/10, బొప్పాయి --, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది)7/4, పొదీన (పెద్దది/చిన్నది) 6/3, స్వీట్‌కార్న్ ---, ముల్లంగిదుంప --, పచ్చిమామిడి (పెద్ద ది/చిన్నది) --; కోడిగుడ్డు -1 రూ.4.00

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు

▶▶ జన్మభూమి-మా ఊరు సభల్లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

వత్సవాయి, జనవరి 4 : అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, ఇంటిస్థలాలు, ఇళ్లు, రేషన్‌కార్డులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తెలిపారు. వేమవరం, ఆళ్లూరుపాడుల్లో గురువారం జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. వేమవరంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. టీడీపీ పాలనలో పారదర్శకంగా అన్నివర్గాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. సాగు, తాగునీటికి ఢోకా లేకుండా పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేశారన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు.



వేమవరం జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



సమస్యలపై అధికారులను నిలదీస్తున్న ఆళ్లూరుపాడు సర్పంచ్ శ్రీనివాసరావు

ఆళ్లూరుపాడులో...

ఆళ్లూరుపాడు జన్మభూమి కార్యక్రమంలో సర్పంచ్ ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ వివిధ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అధికారులను ప్రశ్నించడంతో తెలుగుదేశం పార్టీ నేత దామాల గోపయ్యతో ఆయనకు తీవ్ర వాగ్వాదం జరిగింది. గ్రామానికి చెందిన యలమర్తి వెంకయ్య మాట్లాడుతూ వందేళ్ల క్రితం నుంచి ఇనాం భూముల్లో సేద్యంచేస్తూ శిస్తు కడుతున్నా నేటికీ పాస్‌బుక్‌లు మంజూరు చేయడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో 300 ఎకరాల ఇనాం భూములున్నాయని, వాటిని 120 మంది రైతులకే పాస్‌బుక్‌లు ఇచ్చి, మిగిలిన వారికి మొండిచేయి చూపారన్నారు. దీంతో ప్రభుత్వ సబ్సిడీ పథకాలు కోల్పోతున్నామని ఆవేదన చెందాడు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, ఎంపీపీ జొన్నలగడ్డ సుచరిత, జడ్పీటీసీ సభ్యురాలు ఎల్.కమల, సర్పంచ్ జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, సొసైటీ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాసరావు, తహసీల్దార్ భోజరాజు, ఎండీవో జయచంద్ర, ఈవోపీఆర్డీ వెంకటేశ్వరరావు, సీడీపీవో, పీహెచ్‌సీ వైద్యాధికారి నరసింహనాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో త్వరలో పైపులైన్లు

జగ్గయ్యపేట, జనవరి 4 : పట్టణంలో ధనంబోడు, విద్యానగర్‌లకు త్వరలో ఎంపీ నిధులతో పైపులైన్లు వేసి మంచినీరు అందిస్తామని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. ఏడో వార్డులో గురువారం జరిగిన జన్మభూమి-మా ఊరు సభలో మాట్లాడుతూ విద్యానగర్ వాసులు ఎంతో కాలంగా తాగునీటికి పడుతున్న ఇబ్బందులు తొలగించేందుకు జగ్గయ్యపేట ఆర్టీసీ బస్టాండ్ నుంచి విద్యానగర్ వరకు పైపులైన్లు విస్తరింప జేసి మంచినీరు అందించనున్నట్టు తెలిపారు. మునిసిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ మాట్లాడుతూ ఆర్థిక వ్యయంతో సంబంధం లేని సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తే జన్మభూమికి సార్థకం ఉంటుందన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. కౌన్సిలర్ ఎం.లలిత సమస్యలపై లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అన్న ప్రాశన, బాలామృతం పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి కె.ఎస్.బాబు, కమిషనర్ పి.రమేష్, టీడీపీ ఫ్లోర్‌లీడర్ యలమంచిలి రాఘవ, టీడీపీ నేతలు వేదులాపురి సైదా పాల్గొన్నారు.

త్వరలో కృష్ణాజలాలు ఇస్తాం

జగ్గయ్యపేట రూరల్, జనవరి 4 : జయంతిపురం గ్రామానికి త్వరలో కృష్ణాజలాలు అందిస్తామని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తెలిపారు. జన్మభూమిలో భాగంగా గురువారం జయంతిపురం, వేదాద్రిల్లో గ్రామసభలు నిర్వహించారు. జయంతిపురం సభలో సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. గిరిజన మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికి నృత్యాలు చేశారు. చిన్నారుల ఆటల పోటీలు, మహిళల కోలాటాలతో గ్రామ సభ కోలాహలంగా జరిగింది. కార్యక్రమంలో ఆ యా గ్రామ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



జయంతిపురంలో కోలాటం ఆడుతున్న మహిళలు

సమస్యలు మా దృష్టికి తెస్తే పరిష్కరిస్తాం

▶▶ మండల ప్రత్యేకాధికారి ఈశ్వరరావు

పెనుగంచిప్రోలు, జనవరి 4 : మండలంలోని నవాబుపేట గ్రామంలో సర్పంచ్ గింజుపల్లి శ్రీవాణి అధ్యక్షతన జన్మభూమి మా ఊరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఎం ఈశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువస్తే సంబంధిత శాఖల ద్వారా సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు మంజూరైన 1.20 కోట్ల రూపాయల చెక్కును ఎంపీపీ వెల్ది జ్యోతి, జడ్పీటీసీ గింజుపల్లి శ్రీదేవి, నందిగామ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గింజుపల్లి అనంతరాములు, సర్పంచ్ శ్రీవాణిలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ కె నాగేశ్వరరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కోడే క్రాంతి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



నవాబుపేటలో స్వయం సహాయక సంఘాలకు రుణాల చెక్కు అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు



ముండ్లపాడు హైస్కూల్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం తదితరులు

విజేతలకు బహుమతులందజేత

పెనుగంచిప్రోలు, జనవరి 4 : మండలంలోని ముండ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా బుధవారం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు పాఠశాల ఉపాధ్యాయుల సౌజన్యంతో గురువారం బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమం లో హెచ్‌ఎం శ్యాంకుమార్, చైర్మన్ కూచి మోహనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



షిర్డీ సాయిబాబాకు అన్నాభిషేకం చేస్తున్న భక్తులు

షిర్డీ సాయిబాబాకు అన్నాభిషేకం

పెనుగంచిప్రోలు, జనవరి 4 : పెనుగంచిప్రోలు చెరువు కట్ట సెంటర్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం అన్నాభిషేకం ఘనంగా నిర్వహించారు. అర్చకుడు శివరాంభొట్ల సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. నవ గురువారాల వ్రతాలను నిర్వహించే మహిళల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కమిటీ సభ్యుల సహకారంతో కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





వెన్నతో అలంకరించిన రంగనాయకస్వామి, గోదాదేవి

రంగనాథుడు, గోదా దేవిలకు వెన్నతో అలంకారం

జగ్గయ్యపేట, జనవరి 4 : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా రంగనాయక దేవస్థానంలో స్వామికి వెన్నతో అలంకారం చేశారు. ఉదయాన్నే భక్తులు తిరుప్పావై పాశురాలు, విష్ణు సహస్ర నామ పారాయణ చేశారు. దేవస్థాన అర్చకుడు రామకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. అలాసపురివారివీధిలోని వేణుగోపాలకృష్ణ మందిరంలో కూడా ప్రత్యేక పూజలు, స్వామికి విశేషాలంకరణలు చేశారు.

సంక్షిప్తం



క్యాలెండరు ఆవిష్కరిస్తున్న సీఐ జయకుమార్

క్యాలెండరు ఆవిష్కరణ

జగ్గయ్యపేట, జనవరి 4 : కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ ముద్రించిన 2018 క్యాలెండరును జగ్గయ్యపేట పోలీస్ సీఐ జయకుమార్ గురువారం ఆవిష్కరించారు. అసోసియేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ప్రతినిధులు రమేష్, శ్రీనివాసరావు, రామ్మోహన్ పాల్గొన్నారు.



రావిరాల, జయంతిపురం, వేదాద్రిల్లో సర్వే చేస్తున్న బృందం

గ్రామాల్లో జియోలాజికల్ సర్వే

జగ్గయ్యపేటరూరల్, జనవరి 4 : మండలంలోని రావిరాల, జయంతిపురం, వేదాద్రి పరిసర గ్రామాల్లో గురువారం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శాఖ సిబ్బంది సర్వే నిర్వహించారు. భూమి పొరల్లో సున్నపు గనులు అధికంగా ఉండడం, భూకంపాలు, తదితర అంశాలపై సర్వే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

చిల్లకల్లులో రోడ్డు భద్రతా వారోత్సవాలు

జగ్గయ్యపేట రూరల్, జనవరి 4 : రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద రామ్‌కో సిమెంట్స్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై గురువారం వాహనాలకు స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై తీసుకోవల్సిన జాగ్రత్తలను వాహనదారులకు వివరించారు.

గుండెపోటుతో వృద్ధుడి మృతి

పెనుగంచిప్రోలు, జనవరి 4 : పెనుగంచిప్రోలు డౌన్‌సెంటర్‌కు చెందిన జంగం నాగేశ్వరరావు (55) గుండెపోటుతో గురువారం ఉదయం మృతి చెందాడు. ఆయన మండవల్లి మండలం పెరికిగూడెం పంచాయతీ కార్యదర్శిగా చేస్తున్నాడు. మృతదేహాన్ని ఇక్కడకు తీసుకువచ్చారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, మాజీ విప్ ఉదయభాను, ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. **శూన్య పరికల్పనకు ఉదాహరణ**
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. **కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది**
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. **'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?**
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) **చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?**
1) రుగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

పెనుగంచిప్రోలు, జనవరి 4 : మండలంలోని నవాబుపేట గ్రామంలో సర్పంచ్ గింజుపల్లి శ్రీవాణి అధ్యక్షతన జన్మభూమి మా ఊరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఎం ఈశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువస్తే సంబంధిత శాఖల ద్వారా సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు మంజూరైన 1.20 కోట్ల రూపాయల చెక్కును ఎంపీపీ వెల్ది జ్యోతి, జడ్పీటీసీ గింజుపల్లి శ్రీదేవి, నందిగామ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గింజుపల్లి అనంతరాములు, సర్పంచ్ శ్రీవాణిలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ కె నాగేశ్వరరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కోడే క్రాంతి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


నవాబుపేటలో స్వయం సహాయక సంఘాలకు రుణాల చెక్కు అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు


ముండ్లపాడు హైస్కూల్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం తదితరులు

విజేతలకు బహుమతులందజేత

పెనుగంచిప్రోలు, జనవరి 4 : మండలంలోని ముండ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే వర్థంతి సందర్భంగా బుధవారం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు పాఠశాల ఉపాధ్యాయుల సౌజన్యంతో గురువారం బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమం లో హెచ్‌ఎం శ్యాంకుమార్, చైర్మన్ కూచి మోహనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


షిర్డీ సాయిబాబాకు అన్నాభిషేకం చేస్తున్న భక్తులు

షిర్డీ సాయిబాబాకు అన్నాభిషేకం

పెనుగంచిప్రోలు, జనవరి 4 : పెనుగంచిప్రోలు చెరువుకట్ట సెంటర్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం అన్నాభిషేకం ఘనంగా నిర్వహించారు. అర్చకుడు శివరాంభొట్ల సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. నవ గురువారాల వ్రతాలను నిర్వహించే మహిళల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కమిటీ సభ్యుల సహకారంతో కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


వెన్నతో అలంకరించిన రంగనాయకస్వామి, గోదాదేవి

రంగనాథుడు, గోదా దేవిలకు వెన్నతో అలంకారం

జగ్గయ్యపేట, జనవరి 4 : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా రంగనాయక దేవస్థానంలో స్వామికి వెన్నతో అలంకారం చేశారు. ఉదయాన్నే భక్తులు తిరుప్పావై పాశురాలు, విష్ణు సహస్ర నామ పారాయణ చేశారు. దేవస్థాన అర్చకుడు రామకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. అలాసపురివారివీధిలోని వేణుగోపాలకృష్ణ మందిరంలో కూడా ప్రత్యేక పూజలు, స్వామికి విశేషాలంకరణలు చేశారు.

సంక్షిప్తం


క్యాలెండరు ఆవిష్కరిస్తున్న సీఐ జయకుమార్

క్యాలెండరు ఆవిష్కరణ

జగ్గయ్యపేట, జనవరి 4 : కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ ముద్రించిన 2018 క్యాలెండరును జగ్గయ్యపేట పోలీస్ సీఐ జయకుమార్ గురువారం ఆవిష్కరించారు. అసోసియేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ప్రతినిధులు రమేష్, శ్రీనివాసరావు, రామ్మోహన్ పాల్గొన్నారు.


రావిరాల, జయంతిపురం, వేదాద్రిల్లో సర్వే చేస్తున్న బృందం

గ్రామాల్లో జియోలాజికల్ సర్వే

జగ్గయ్యపేటరూరల్, జనవరి 4 : మండలంలోని రావిరాల, జయంతిపురం, వేదాద్రి పరిసర గ్రామాల్లో గురువారం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శాఖ సిబ్బంది సర్వే నిర్వహించారు. భూమి పొరల్లో సున్నపు గనులు అధికంగా ఉండడం, భూకంపాలు, తదితర అంశాలపై సర్వే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

చిల్లకల్లులో రోడ్డు భద్రతా వారోత్సవాలు

జగ్గయ్యపేట రూరల్, జనవరి 4 : రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద రామ్‌కో సిమెంట్స్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై గురువారం వాహనాలకు స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై తీసుకోవల్సిన జాగ్రత్తలను వాహనదారులకు వివరించారు.

గుండెపోటుతో వృద్ధుడి మృతి

పెనుగంచిప్రోలు, జనవరి 4 : పెనుగంచిప్రోలు డౌన్‌సెంటర్‌కు చెందిన జంగం నాగేశ్వరరావు (55) గుండెపోటుతో గురువారం ఉదయం మృతి చెందాడు. ఆయన మండవల్లి మండలం పెరికిగూడెం పంచాయతీ కార్యదర్శిగా చేస్తున్నాడు. మృతదేహాన్ని ఇక్కడకు తీసుకువచ్చారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, మాజీ విప్ ఉదయభాను, ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

నూజివీడు

నియోజకవర్గం

నూజివీడు - ముసునూరు - ఆగిరిపల్లి - చాట్రాయి

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నూజివీడు రూరల్, జనవరి 4: మండలంలో ఆత్మగౌరవ దీక్షలో భాగంగా ప్రభుత్వపాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు, ముగ్గుల పోటీలను నిర్వహించారు. మొర్సపూడి, పోతురెడ్డిపల్లి, కొత్తరావిచర్ల, దేవరగుంట తదితర గ్రామాల్లో కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు విజేతలకు బహుమతులను అందజేశారు.

సంక్షిప్తం



సంబరాలను ప్రారంభిస్తున్న రవిబాబు

ఆటల పోటీలు ప్రారంభం

నూజివీడు టౌన్, జనవరి 4: నూజివీడు సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలను కళాశాల డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాలలో షటిల్, టెన్నికాయిట్ క్రీడలను, ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యులు ఇద్రిస్ తెలిపారు.



పోస్టర్ ఆవిష్కరణ

మహా పాదయాత్రను జయప్రదం చేయండి

నూజివీడు, జనవరి 4: కాంగ్రెస్‌పార్టీ ఈనెల ఏడో తేదీ నుంచి నిర్వహించే మహాపాదయాత్ర వాల్‌పోస్టర్‌ను పీసీసీ కార్యదర్శి బి.డి.రవికుమార్ ఆవిష్కరించారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నాయకులు పాల్గొన్నారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజలు పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు. డీసీసీ ఉపాధ్యక్షుడు వై.ఎస్.ఆర్.చౌదరి, ప్రధాన కార్యదర్శి పఠివి సాగర్‌కుమార్, చాట్రాయి, నూజివీడు కాంగ్రెస్ అధ్యక్షులు రతికంటి రామచంద్రరావు, పులి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



అందజేస్తున్న ఉపాధ్యాయులు

బెంచీల వితరణ

ముసునూరు, జనవరి 4: వేల్పుచర్ల జడ్పీ హైస్కూల్‌కు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.ఎస్.ఎస్.నాగేంద్రరావుతో పాటు మరో 12మంది ఉపాధ్యాయులు రూ.20వేల విలువ గల బెంచీలను గురువారం అందజేశారు. బెంచీలను సమకూర్చుటం అభినందనీయమని సర్పంచ్ మేరుగు తేరేజమ్మ అన్నారు. డీసీ చైర్మన్ తుమ్మల నాగేశ్వరరావు, బలివే ఆలయ చైర్మన్ మానం గంటేశ్వరరావు, శ్రీరామచంద్ర పాల్గొన్నారు.

దారిద్ర్య నిర్మూలనకే సంక్షేమ పథకాలు

మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన



సిద్ధార్థనగర్ గ్రామసభలో జన్మభూమి ప్రతిజ్ఞ



కృష్ణవరంలో చిన్నారికి అన్నప్రాసన

నూజివీడు రూరల్, జనవరి 4: ప్రజలకు ఆహార భద్రతను కల్పించటంతోపాటు ఆరోగ్యవంతమైన జీవితం, దారిద్ర్య నిర్మూలనకు సీఎం చంద్రబాబు అనేకసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. సిద్ధార్థనగర్‌లో సర్పంచ్ ఎం.విజయ్‌కుమార్ అధ్యక్షతన గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ముద్దరబోయిన మాట్లాడుతూ వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు, డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజి రుణాలు, కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రభుత్వం అమలుచేస్తుందన్నారు. జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు చిట్నేని శివరామకృష్ణ, ఎస్సీసెల్ అధ్యక్షుడు బాణావతు భద్రు తదితరులు పాల్గొన్నారు.

అన్నవరంసర్పంచ్ వీరమాచినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడున్నర ఏళ్లలో కోటి 42లక్షల రూపాయల పింఛన్లు అందజేశామన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాల సభ్యులకు రూ.73,83,000 బ్యాంకులింకేజీ రుణాల చెక్కును అందజేశారు. వెంకటాయపాలెంలో సర్పంచ్ బాణావతు గోప్యా అధ్యక్షతన జరిగిన గ్రామసభలో 75సంవత్సరాల నుంచి 85 సంవత్సరాలు దాటిన వృద్ధులకు కూడా పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. నిరుపేదలకు రేషన్‌కార్డులు మంజూరు చేయకపోవడంపై అధికారులను నిలదీశారు. కార్యక్రమాల సందర్భంగా ముగ్గుల పోటీని నిర్వహించి, విజేతలకు అట్లూరి చారిటబుల్‌ట్రస్ట్ ద్వారా బహుమతులను అందజేశారు. స్కాలర్‌షిప్‌లు, చంద్రన్నకానుక, రేషన్‌కార్డులు, చంద్రన్నబీమా పత్రాలను ఎంపీడీవో పి.అనురాధ, తహసీల్దార్ జి.విక్టర్‌బాబు తదితరులు అందజేశారు.

చెక్కపల్లిలో

ముసునూరు, జనవరి 4: సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని డివిజన్ జన్మభూమి ప్రత్యేకాధికారి కె.శారదాదేవి అన్నారు. చెక్కపల్లి జడ్పీ హైస్కూల్‌లో సర్పంచ్ డోలా లక్ష్మీకాంతమ్మ అధ్యక్షతన గురువారం జన్మభూమి గ్రామసభ జరిగింది. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగిఉండాలన్నారు. డ్వామా పీడీ ఎ.వెంకటేష్ మాట్లాడుతూ సీఎం స్వయంగా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు బోగిపళ్ళు, సీమంతాల నిర్వహించారు. 210 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ కె.బి.సీతారామ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లిపెద్ది విజయమధుసూదనరావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పోల్, వైస్ సర్పంచ్ కాటేపల్లి సత్యనారాయణ, ఎంపీడీవో కె.పార్థసారథి, సీడీపీవో మంగమ్మ, టీడీపీ నాయకులు దేవినేని డలరామ్, కాటేపల్లి శ్రీనివాసరావు, తోటా ప్రభాకర్‌రావు, డీఈ హరినాథ్‌బాబు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

తనిఖీ

ఆగిరిపల్లి, జనవరి 4: కృష్ణవరంలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభను నియోజకవర్గ జన్మభూమి పరిశీలకురాలు భూపరిపాలనశాఖ కార్యదర్శి కె.శారదాదేవి తనిఖీ చేశారు. సభలో ఆమె వివిధశాఖల పనితీరును విశ్లేషిస్తూ ఆయాశాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, కొత్త పథకాల గురించి అధికారులచే ప్రజలకు వివరించారు. సామూహిక అన్నప్రాసన వేడుకల్లో చిన్నారులను ఆశీర్వదించారు. ప్రత్యేకాధికారి ప్రసాద్, తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో గౌసియాబేగం, సర్పంచ్ బ్రమరాంబ పాల్గొన్నారు.

గళం ఎత్తడంవల్లే..

కార్డుల పంపిణీ : ఎమ్మెల్యే మేకా

నూజివీడు, జనవరి 4: సమస్యలపై ప్రజల సమక్షంలో గళం ఎత్తటం వల్లే నూజివీడులో రేషన్‌కార్డుల పంపిణీని అధికారులు చేపట్టారని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. విలేకర్లతో గురువారం మాట్లాడుతూ ఏడాదిగా వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ప్రభుత్వం మూలనపడేసిందన్నారు. దానిపై జన్మభూమి సాక్షిగా ప్రజాసమక్షంలో ప్రశ్నించే సరికి జాయింట్ కలెక్టర్ విజయ్‌కృష్ణన్ దశల వారీగా రేషన్‌కార్డుల పంపిణీకి చర్యలు చేపడుతున్నారన్నారు. పట్టణంలో ఇప్పటికే 700 రేషన్ కార్డులను పంపిణీ చేశారన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని గ్రామాల్లోనూ పంపిణీచేస్తే బావుంటుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను ఏంచేశానో ప్రజలకు తెలుసు అన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు చేసిన విమర్శలను ఆయన విజ్ఞతకే వదిలివేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు.

సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం : ఆర్డీవో

నూజివీడు టౌన్, జనవరి 4: సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యతే జన్మభూమి లక్ష్యమని ఆర్డీవో సి.హెచ్.రంగయ్య అన్నారు. నూజివీడు 6, 7 వార్డుల్లో గురువారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తే వాటిని పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నెల 21వ తేదీ నుంచి రేషన్‌కార్డుల జారీకి మీసేవలో ప్రత్యేక యాప్ అమల్లోకి వస్తోందన్నారు. మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునరావు, వార్డు కౌన్సిలర్లు దేరంగుల పద్మావతి, నల్లగట్ల నాగమణి పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన..

నూజివీడు ఎమ్మార్‌అప్పారావు పీజీ సెంటర్లో ఓటరు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. పీజీ సెంటర్ ప్రత్యేకఅధికారి ఎం.వి.బసవేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో రంగయ్య పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటర్ల జాబితాలో తమ పేరును నమోదు చేయించుకోవాలన్నారు.

సీనియర్ లీగ్ -2 క్రికెట్ పోటీల్లో విజేతగా చెక్కపల్లి



విజేత జట్టుకు షీల్డు అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా అప్పారావు

ఆగిరిపల్లి, జనవరి 4: సీతారాంపురంలో నిర్వహించిన సీనియర్ లీగ్ -2 క్రికెట్ పోటీల్లో చెక్కపల్లి జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్‌పోరు గురువారం హోరాహోరీగా సాగింది. చెక్కపల్లి జట్టు కెప్టెన్ అశోక్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత పది ఓవర్లలో ఆరువికెట్లు నష్టానికి 62 పరుగులు చేయగా, లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో నూజివీడు ట్రిపుల్‌ఐటీ జట్టు 10ఓవర్లలో తొమ్మిదివికెట్లు కోల్పోయి 52 పరుగులు మాత్రమే చేసింది. టైటిల్ గెలుచుకున్న చెక్కపల్లి జట్టుకు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు రూ.12వేలు నగదు బహుమతి, షీల్డు అందజేశారు. రన్నర్స్ జట్టుకు బీజేపీ మోర్చా వోబీసీ జిల్లా కార్యదర్శి దొడ్డా నాగరాజు రూ.ఆరు వేలు నగదు, షీల్డు అందించారు. మ్యాన్‌ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయిన గోపవరం జట్టు ఆటగాడు వినోద్‌కు సర్పంచ్ అత్తిముర్రి అందజేశారు. తృతీయ బహుమతిని నూజివీడు కుమార్ విద్యాసంస్థల నుంచి అందజేశారు. నిర్వాహకులు శివ, భూషణ్, నాగరాజు, రాజు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపి

నూజివీడు రూరల్, జనవరి 4: భవితసెంటర్లో గురువారం ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాసరావు దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపి నిర్వహించారు. 12మంది పాల్గొని చికిత్స చేయించుకున్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతివారం క్రమం తప్పకుండా ఫిజియోథెరపికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీ ప్రసన్న, దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసన

విస్సన్నపేట, జనవరి 4: పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టేలా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కృషిచేయాలంటూ ఎమ్మార్పీఎస్ విస్సన్నపేటలో గురువారం నిరసన దీక్ష చేపట్టింది. నాయకులు మల్లాది వీరయ్య, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, గద్దల దాను, పి.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో కూర్చున్న నాయకులు

సినిమాలు

ద్వారకా - హలో
తిరువూరు - ఎంసీఏ
సత్యనారాయణ - 2 కంట్రీస్
మినీసత్యనారాయణ - ఒక్క క్షణం

కూరగాయల సమాచారం

వంగ రూ.17, టమాట రూ.10, బెండ రూ.22, బీర రూ.28, కాకర రూ.22, పచ్చిమిర్చి రూ.21, దోస రూ.20, దొండ రూ.20, చిక్కుడు రూ.42, బంగాళదుంప రూ.14, చేమదుంప రూ.36, కంద రూ.26, ఉల్లిపాయలు రూ.39, ఆకుకూరల కట్ట రూ.2.

రుణం పూర్తిగా విడుదల చేయాలని దీక్ష

చాట్రాయి, జనవరి 4: మంజూరైన ఎస్సీ కార్పొరేషన్ రుణం పూర్తిగా విడుదల చేయాలంటూ పోలవరం గ్రామానికి చెందిన లబ్ధిదారుడు బిలుగుది బాబురావు ఎస్‌బీఐ ఎదుట దీక్ష నిర్వహించారు. బాబురావు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికోసం రక్త పరీక్ష కేంద్రం ఏర్పాటుకు 2016, జనవరిలో రూ.లక్ష సబ్సిడీ, రూ.రెండు లక్షల బ్యాంకు రుణం మంజూరు అయింది. దానిలో రూ.లక్ష సబ్సిడీ, రూ.50వేలు బ్యాంకు రుణం మాత్రమే ఇచ్చి మిగిలిన సొమ్ము విడుదల చేయలేదన్నారు. నెలవారి వాయిదాలు కట్టలేదనే సాకుతో ఇబ్బందులు పెట్టడమే కాక మొండి బకాయిదారుల జాబితాలో చేర్చటం దారుణమన్నారు.

సంక్షిప్తం


టైలరింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న వరప్రసాద్

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి పథకాలు

నూజివీడు రూరల్, జనవరి 4: ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తోందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొండారెడ్డి నరహరివరప్రసాద్ అన్నారు. వెంకటాయపాలెంలో ఇటీవల నిర్మించిన టైలరింగ్ యూనిట్ అండ్ టైలరింగ్ సెంటర్‌ను గురువారం సర్పంచ్ బాణావతు గోప్యా, తహసీల్దార్ జి.విక్టర్‌బాబు, టీడీపీ నాయకులు నూతక్కి వేణుగోపాలరావు ప్రారంభించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జగన్నాథం వాకిలయ్య, రాష్ట్ర ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జోసఫ్ తంబి, టీడీపీ నాయకులు అట్లూరి వెంకటరవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి పోటీల్లో చెక్కపల్లి విద్యార్థుల ప్రతిభ

ముసునూరు, జనవరి 4: మండలస్థాయి ఆటల పోటీల్లో చెక్కపల్లి జడ్పీపాఠశాలకు చెందిన విద్యార్థులు పలు ఆటల్లో ప్రతిభకనబర్చి విన్నర్స్‌గా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.ఆర్.కె.ప్రసాద్ తెలిపారు. జూనియర్ విభాగంలో షటిల్ బ్యాడ్మింటన్, బాల్‌బ్యాడ్మింటన్‌లో విన్నర్స్‌గా, సీనియర్స్ విభాగంలో ఖోఖో, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్‌లో విన్నర్స్‌గా నిలిచారన్నారు. క్రీడాకారులను ఉపాధ్యాయులు అభినందించారు.

జూదాలకు వ్యతిరేకంగా విద్యార్థుల ర్యాలీ

నూజివీడు టౌన్, జనవరి 4: కోడిపందాలను, పేకాట తదితరాల నిర్వహణకు వ్యతిరేకంగా నూజివీడు ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణ పోలీసులతో కలిసి ట్రిపుల్‌ఐటీ నుంచి పెద్దగాంధీబొమ్మ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఎస్సై రంజిత్‌కుమార్, ట్రిపుల్‌ఐటీ పీఆర్వో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో...

ఎమ్టీ జూనియర్ కళాశాలలో జన్మభూమిని పురస్కరించుకుని ఓడీఎఫ్ ర్యాలీని నిర్వహించారు. పారిశుధ్య మెరుగుకు ప్రతిఒక్కరం కట్టుబడి ఉంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పునరుద్ధరణ ఎప్పుడు?

- ఈదురు గాలులకు పడిపోయిన విద్యుత్ స్తంభాలు, తెగిన లైన్లు
- కి.మీ. నుంచి నివాసాలకు సర్వీసు
- వీధిదీపాలులేక ప్రజల ఇక్కట్లు

నిరుపేదలంటే అందరికీ నిర్లక్ష్యమే.. ఐదు నెలల విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. నాటి నుంచి నేటి వరకు మరమ్మతులు చేపట్టలేదు. దాంతో ప్రత్యామ్నాయంగా కిలో మీటర్ల నుంచి లైన్లు లాగి బీసీ కాలనీ వాసులు జీవనం సాగిస్తున్నారు. దీనిపై ఎన్ని సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని జన్మభూమి గ్రామసభల్లో మాత్రం హామీలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. (ముసునూరు)


బీసీ కాలనీలో పడిపోయిన విద్యుత్ స్తంభం

ముసునూరులోని బీసీ కాలనీలో ఐదు నెలల క్రితం ఈదురు గాలులతో కూడిన వర్షానికి నాలుగు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. ఇప్పటి వరకు వాటి ఏర్పాటుకు విద్యుత్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ఎస్‌పీ క్వార్టర్స్ సమీపంలోని విద్యుత్ స్తంభాలతోపాటు తీగలు ధ్వంసమైనా ట్రాన్స్‌కో అధికారులు మాత్రం నిమ్మక నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు మండల అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు. నివాసాల్లో విద్యుత్‌కోసం కిలో మీటర్ నుంచి కలెక్షన్లు ఇచ్చుకుని జీవనం సాగిస్తున్నామంటున్నారు. ఈ రహదారిలో రైతులు తమ పంట పొలాలకు భయం భయంగా వెళుతున్నారు. విషపురుగుల వల్ల ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేసి లైన్‌లను పునరుద్ధరించాలని కాలనీవాసుల తోపాటు రైతులు కోరుతున్నారు.

రాత్రి వేళ భయం భయంగా..



విద్యుత్ స్తంభాలు ధ్వంసమైననాటి నుంచి రాత్రి సమయాల్లో బయటకు వెళ్లాలంటే భయపడుతున్నాం. పక్కనే నిరుపయోగంగా ఉన్న ఎన్ఎస్‌పీ క్వార్టర్స్ నుంచి విషసర్పాలు వస్తుండడంతో ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నాం.

— మంగిశెట్టి లక్ష్మణరావు

ఎందుకంత నిర్లక్ష్యం..



ఐదు నెలలయినా ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదంటే మేమంటే సామాన్యులంటే ఎంత నిర్లక్ష్యమో అర్థమవుతుంది. రాత్రి వేళల్లో పొలాలకు ప్రాణం గుప్పెట్లో పెట్టుకుని వెళుతున్నాం. ఇటీవల ఒక విషసర్పం కాటు నుంచి తప్పించుకున్నా. త్వరగా పునరుద్ధరించాలి.

— సాయిల ఆంజనేయులు, రైతు

స్తంభాలు అందుబాటులో లేకే..



బీసీ కాలనీలో సమస్య పరిష్కరించేందుకు విద్యుత్‌స్తంభాల అందుబాటులో లేవు. అందువల్లే జాప్యం జరిగింది. కాంట్రాక్టర్‌కు స్తంభాల ఏర్పాటు చేసి లైన్‌లను పునరుద్ధరించాలని ఆదేశాలు జారీ చేశాం. త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

— పిచ్చేశ్వరరావు, ట్రాన్స్‌కో ఏఈ


గ్రామసభలో మాట్లాడుతున్న బచ్చుల అర్జునుడు

పాలనాదక్షతతోనే రాష్ట్రం అభివృద్ధి వైపు

గ్రామసభలో జన్మభూమి ప్రొటోకాల్ సభ్యుడు బచ్చుల అర్జునుడు

చాట్రాయి, జనవరి 4: ఆర్థిక సమస్యలున్నా పాలనాధ్యక్షతతో రాష్ట్రాన్ని అభివృద్ధివైపు సీఎం చంద్రబాబు నడిపిస్తున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, జన్మభూమి ప్రొటోకాల్ సభ్యుడు బచ్చుల అర్జునుడు అన్నారు. బూరగ్గూడెంలో సర్పంచ్ లంకా నిర్మల అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన తరువాత లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి గృహ ప్రవేశాలు జరిగాయని, త్వరలో మరో 1.50 లక్షలు గృహప్రవేశాలకు సిద్ధమవు తున్నాయన్నారు. కాపుల సంక్షేమానికి రూ.రెండు వేలకోట్లు ఖర్చుచేయటం జరిగిం దన్నారు. మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాలనలో జవాబుదారి తనంకోసం జన్మభూమి జరుగుతుందన్నారు.

పర్వతాపురంలో సర్పంచ్ కల్లేపల్లి చెన్నారావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులకు వివరించారు. ప్రత్యేకాధికి ప్రసాద్, ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి రమేష్, జిల్లాకార్యనిర్వాహక కార్యదర్శులు మందపాటి బసవారెడ్డి, మోరంపూడి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు దేశిరెడ్డి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై అసహనం

సీఎం, కలెక్టర్ చెప్పినా మీరు పట్టించుకోవడం లేదు. మీ తీరువల్ల ఆశయం దెబ్బతింటున్నదని అర్జునుడు అధికారుల పై అసహనం వ్యక్తం చేశారు. గత నాలుగుసార్లు జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఎన్ని అర్జీలు వచ్చాయి? ఎన్ని పరిష్కారం అయ్యాయి? ఎన్ని పరిష్కరించాలి సమాచారం కావాలన్నారు. తమవద్ద లేదని చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఘనంగా బెయిలీ జయంతి వేడుకలు

విస్సన్నపేట, జనవరి 4: లాయిస్‌బెయిలీ జయంతి వేడుకలు కొండపర్వ యూపీ స్కూల్లో గురువారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు జయరామ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బెయిలీ లిపివల్ల అంధులు అన్నిరంగాల్లో రాణించేందుకు అవకాశం ఏర్పడిందని ప్రధానోపాధ్యాయులు అన్నారు.


వలసపల్లిలో ఆత్మగౌరవదీక్ష ర్యాలీ

బహిరంగ మలవిసర్జన నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

ముసునూరు, జనవరి 4: బహిరంగ మలవిసర్జన నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యతని డ్వామా పీడీ, ప్రత్యేకాధికారి ఎ.వెంకటేష్ అన్నారు. ఆత్మగౌరవదీక్షలో భాగంగా గురువారం చెక్కపల్లిలో జరిగిన చెంబు చచ్చింది, ఆత్మగౌరవం బతికిందనే అంశంపై ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు ర్యాలీలో నిర్వహించారు. కాట్రేనిపాడులో ఈవోపీఆర్డీ పి.శంకర్‌రావు, వలసపల్లిలో ఏవో బి.శివశంకర్, వేల్పుచర్లలో ఏపీవో కె.వి.ఆర్ సురేష్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనంతో పాటు ముగ్గులు పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు.

దేవరగుంటలో..

నూజివీడు రూరల్, జనవరి 4: దేవరగుంటలో కార్యదర్శి బాబ్జి ఆధ్వర్యంలో మహిళలు చెంబుకు శవపేటిక, పుష్పాలంకరణ, ప్రత్యేకపూజలు చేసి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఊరిబయట చెంబును కననం చేశారు.

పాఠశాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



విస్సన్నపేట, జనవరి 4: నరసాపురం జడ్పీ హైస్కూల్‌కు ఆరునెలలుగా విద్యుత్ సరఫరాలేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై 'సబ్‌జోన్ క్రీడలు, వెంటాడుతున్న సమస్యలు' ఆంధ్రజ్యోతిలో కథనాన్ని ప్రచురించింది. దాంతో స్పందించిన విద్యుత్‌శాఖ అధికారులు సరఫరాను పునరుద్ధరించారు. సబ్‌జోన్ క్రీడలు సంక్రాంతి తరువాత జరుగుతాయని ప్రధానోపాధ్యాయుడు రమేష్‌బాబు తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
   1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
   2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
   3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
   4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.
2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
   1) సాపేక్ష సిద్ధాంతం
   2) న్యూటన్ గమన నియమం
   3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం
3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
   1) సిద్ధాంతం 2) సత్యం
   3) సాధారణీకరణం 4) పరికల్పన
4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
   1) రుగ్వేదం 2) యజుర్వేదం
   3) అధర్వణ వేదం 4) సామవేదం
5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
   1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
   3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్
6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
   1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
   2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
   4) బ్రౌనియన్ నియమం
7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
   1) ఔపయోగిక విలువ
   2) వృత్తి విలువ
   3) సౌందర్య విలువ
   4) ఉత్తేజాన్ని కలిగించే విలువ
8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
   1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
   2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
   3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
   4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం
9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
   1) పరిశీలన 2) హస్తలాఘవ
   3) నివేదన 4) చిత్ర లేఖన
10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
   1) విశ్లేషణ 2) సంశ్లేషణ
   3) అభిరుచి 4) వినియోగం
11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
   1) జ్ఞానం 2) వినియోగం
   3) నైపుణ్యం 4) అవగాహన
12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
   1) ల్యాటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్
13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
   1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
   3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి
14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
   1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
   2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
   3) సాపేక్ష సిద్ధాంతం
   4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు
15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
   1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
   2) తక్షణ పునశ్చరణ సూత్రం
   3) స్వీయగమన సూత్రం
   4) విద్యార్థి పరీక్షా సూత్రం
16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
   1) లక్ష్యాత్మక పరిశీలన
   2) తరగతి కాలం
   3) పాఠ్యాంశ నిడివి
   4) తరగతి పరిమాణం
17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
   1) సింహావలోకనం 2) ప్రదర్శన
   3) సామాన్యీకరణం 4) నియోజనం
18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
   1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
   2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
   3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట
   4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

టెట్ / డీఎస్సీ ప్రత్యేకం



19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
   1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
   3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు
20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
   1) పోస్టర్ 2) డయేరియా
   3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్
21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
   1) చార్ట్ 2) చిత్రం
   3) నిజవస్తువు 4) నమూనా
22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
   1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
   3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు
23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
   1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
   3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్
24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
   1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
   3) అయస్కాంత ధృవాల నియమం
   4) అయస్కాంత బలరేఖలు
25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
   1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
   3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి
26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
   1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
   3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
   1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
   3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం
28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
   1) యురికా 2) శాస్త్ర కేరళం
   3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త
29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
   1) రూపన 2) సంకలన
   3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత
30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
   1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
   2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
   4) బహుళైచ్ఛిక ప్రశ్నలు
31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
   1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
   3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు
32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
   1) బయోగ్యాస్---------శక్తి వనరు
   2) ------------తరగని శక్తి వనరు
   3) -----------గ్యాస్------శక్తి------
   4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
   1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
   2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
   3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
   4) కాలగమనంలో మార్పులు చెందవు
34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
   1) గ్రీసు 2) ఈజిప్టు
   3) ఇంగ్లాండ్ 4) ఇండియా



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
   1) నైతిక 2) బౌద్ధిక
   3) సాంస్కృతిక
   4) వృత్తిపరమైన
36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
   1) సాకెట్ 2) జాక్సన్
   3) ల్యూటన్ 4) ఆర్నెల్
37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
   1) సాధారణీకరించును
   2) సరైన ప్రయోగ విధానం సూచించును
   3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును
38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
   1) అధ్యయన 2) అన్వేషణ
   3) పరిశీలన 4) సృజనాత్మకత
39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
   1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ
40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
   1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
   3) బహుమానం
   4) మాటల ద్వారా ప్రశంసించడం
41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
   1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
   3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31

వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)

వయోపరిమితి: 28 సంవత్సరాలు

ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20

హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23

రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4

వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 19

చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

తిరువూరు
నియోజకవర్గం

తిరువూరు - విస్సన్నపేట - ఎ.కొండూరు - గంపలగూడెం

వీరాంజనేయస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,52,390

మేడూరు - గంపలగూడెం, జనవరి 4: మేడూరు వీరాంజనేయస్వామి ఆలయ హుండీని గురువారం లెక్కించారు. స్వామికి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.1,52,393 ఆదాయం వచ్చిందని ఆలయ చైర్మన్ వేముల సత్యనారాయణ తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.


కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

డిసెంబరుకు చింతలపూడి ఎత్తిపోతల పూర్తి చేస్తాం

జన్మభూమి గ్రామసభలో మంత్రి దేవినేని ఉమా


గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమా

నెమలి - గంపలగూడెం, జనవరి 4: ఈ ఏడాది డిసెంబరుకు చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు ఇస్తామని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఉమ్మడిదేవరపల్లి, నెమలి గ్రామాల్లో గురువారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. పాల్గొన్న మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ పట్టిసీమ ద్వారా సాగునీరు ఇవ్వడం వల్ల 10వేల కోట్ల పంటను కాపాడామన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామన్నారు. సీఎం తీసుకువచ్చిన సాంకేతిక విప్లవం మూలంగా ప్రతికుటుంబంలో ఒకరు ఐటీ ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ఉమ్మడిదేవరపల్లి గ్రామసభలో ప్రమాదంలో మృతిచెందిన తాళ్ళూరి వేలాద్రి కుటుంబానికి రూ.ఐదు లక్షలు చంద్రన్న బీమా అందజేశారు. సమావేశంలో తిరువూరు నియోకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు, గౌడసంఘం ఫెడరేషన్ రాష్ట్ర ఛైర్మన్ జయప్రకాష్‌నారాయణ, ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు, డీసీఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు, టీడీపీ నాయకులు వై. నాగమల్లేశ్వరరావు, రేగళ్ల వీరారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వడ్లమూడి వెంకట్రావు, తిరువూరు ఏఎంసీ ఛైర్మన్ రామారావు, తహసీల్దార్ షకీర్ ఉన్నీసాబేగం, ఎంపీడీవో ప్రభాకరరావు, ఎంఈవో సోమశేఖరనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా


పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

వాహినీలో ఆటల పోటీలు

తిరువూరు, జనవరి 4: శ్రీవాహినీ ఇంజనీరింగ్ కళాశాలలో పశ్చిమకృష్ణా పరిధిలోని డిగ్రీ కళాశాలల విద్యార్థిని, విద్యార్థుల ఆటల పోటీలను గురువారం ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ప్రారంభించారు. కళాశాల వార్షికోత్సవం పురస్కరించుకుని తిరువూరు, మైలవరం, చాట్రాయి, రెడ్డిగూడెం, ఎ.కొండూరు, గంపలగూడెం మండలాల పరిధిలోని డిగ్రీ కళాశాలల జట్లు పాల్గొన్నాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులందరిని ఒకచోటకు చేర్చి వారిలో స్నేహ భావాన్ని పెంపొందించడం అభినందనీయం అన్నారు. విద్యతోపాటు ఆటల పోటీలు నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో చైర్మన్ సగ్గుర్తి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రంగా నాగేంద్రబాబు, కార్యదర్శి ఉటుకూరు సుబ్రహ్మణ్యం, సీఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు క్రీడలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థుల ర్యాలీ

తిరువూరు, జనవరి 4: ఆత్మగౌరవ దీక్షలో భాగంగా గురువారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై నినాదాలు చేశారు. చైర్‌పర్సన్ కృష్ణకుమారి, కమిషనర్ రఘుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఎ.కొండూరు, జనవరి 4: ప్రజా సమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి - మాఊరు నిర్వహిస్తోందని ఎంపీపీ వాసం మునియ్య తెలిపారు. కోడూరు, గోపాలపురంలో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ దీనిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేశారు. ఐసీడీఎస్ సామూహిక సీమంతాలను నిర్వహించింది. తహసీల్దార్ ఎం.సురేష్‌కుమార్, ఎంపీడీవో ఎ.ఎన్.వి.నాంచారరావు, రమేష్‌రెడ్డి, గడ్డి కృష్ణారెడ్డి, సర్పంచ్ నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల వినియోగంపై విద్యార్థుల ర్యాలీ

నెట్‌ఫోటో (4 ఎకెఆర్ 03): ర్యాలీ నిర్వహిస్తున్న ప్రతిభా కళాశాల విద్యార్థినిలు

ఎ.కొండూరు గిరిజన ప్రతిభా బాలికల కళాశాల విద్యార్థులు, కృష్ణారావుపాలెం గురుకుల పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్లేకార్డులు చేతబూని వ్యక్తిగత మరుగుదొడ్ల వలన కలిగే లాభాలు, నిర్మించుకోవాల్సిన ఆవశ్యకత గురించి నినాదాలు చేశారు. కృష్ణారావుపాలెం ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, అనిల్‌కుమార్, సర్పంచ్ శ్రీనివాసులు, ఎ.కొండూరు ప్రతిభా కళాశాల ప్రిన్సిపాల్ ఇబ్రహీం, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


నియామకపత్రం అందుకుంటున్న శశికళ

వాసవీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్‌గా శశికళ

తిరువూరు, జనవరి 4: పట్టణానికి చెందిన కంచర్ల శశికళ వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ అసిస్టెంట్ గవర్నర్‌గా ఎంపికయ్యారు. జిల్లా గవర్నర్ అనంతుల ప్రభాకర్ నియామకపత్రం అందజేశారు. పట్టణంలో గురువారం జరిగిన కార్యక్రమంలో శశికళను పలువురు అభినందించారు.

విద్యార్థులకు ఆత్మగౌరవం ఉండదా?

- ఉన్న మరుగుదొడ్లకు మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం
- అధికారులది ప్రచార ఆర్భాటమేనని విమర్శలు

(ఎ.కొండూరు)

ప్రభుత్వం ప్రతిఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, బహిరంగ మలమూత్ర విసర్జన ద్వారా పలు అనర్థాలు జరుగుతాయని ఆర్భాటంగా ప్రచారం చేస్తోంది. అంతేగాక విద్యార్థులతోనే గ్రామాల్లో అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. కానీ వారి సమస్యను పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

కోడూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఎస్ఎస్ఏ నిధుల ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించారు. చిన్నారులకు, ఉపాధ్యాయులకు వేరు వేరుగా నిర్మాణాలు చేశారు. పాఠశాలలో సుమారు 86 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో అధికంగా బాలికలే ఉన్నారు. వీరు మలమూత్ర విసర్జనకు ఆరుబయటకు వెళ్లాల్సిన పరిస్థితి. పాఠశాల ఆవరణలో నిర్మించిన మరుగుదొడ్డిలో కొందరు ఆకతాయిలు రాళ్లు, ఇసుక లాంటివి వేసి పూడ్చివేశారు. దాంతో అది నిరుపయోగంగా మారింది. మరమ్మతులు చేయించాల్సిన విద్యాశాఖ చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యాసంవత్సరం పూర్తికావస్తున్నా మరమ్మతులకు నోచుకోలేదంటున్నారు. కోడూరు జన్మభూమి గ్రామసభలో పాఠశాలలో చదువతున్న కోట విజయలక్ష్మి తల్లి ఈ విషయంపై అధికారులను ప్రశ్నించింది. విద్యార్థులు ఆరుబయట మలవిసర్జనకు వెళ్లడంవల్ల కోతులు దాడి చేసే ప్రమాదం ఉందన్నారు. బాలికలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు.


కోడూరు ఎంపీపీ స్కూల్‌లో మూతపడ్డ మరుగుదొడ్డి

దృష్టికి వచ్చింది.. చర్యలు తీసుకుంటాం : ఎంఈవో

సమస్య తమ దృష్టికి వచ్చింది. త్వరలోనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకువస్తాం.


ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్

గీత దాటితే వేటే

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్‌లో ఎస్సై వెంకటరమణ

ఎ.కొండూరు, జనవరి 4: ఆటో డ్రైవర్లు నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జె.వెంకటరమణ అన్నారు. తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో కంభంపాడు ఆటో వర్కర్స్‌కు నిబంధనలు, ప్రమాదాల నివారణపైన అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రైవర్ లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలని. అధిక లోడు వేయకుండా సామర్థ్యం మేరకే తిరగాలన్నారు. రికార్డులు, యూనిఫారం తప్పనిసరి అన్నారు. లేకుంటే వాహనాలు సీజ్ చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.
శ్రీరఘు	ఏరోజుకారోజు	252208
శ్రీసాయివెంకరాఘవ	!!	251644

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర - హలో
న్యూప్యాలెస్ - 2 కంట్రీస్
శ్రీకృష్ణా - ఒక్క క్షణం
వెంకట్రామా- ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయి)

మచిలీపట్నం
నియోజకవర్గం

మచిలీపట్నం - మచిలీపట్నం రూరల్

సినిమాలు

నటరాజ్	: 10
రేవతి	: మళ్ళీరావా
మినీ రేవతి	: జూలియట్ లవర్‌ఆఫ్ ఇడియట్
వినాయక్	: టు కంట్రీస్
సిరికృష్ణ	: ఒక్కక్షణం
సిరి వెంకట్	: ఎంసీఏ
వెంకటేశ్వర	: టైగర్ జిందాహై
రామ్‌శాంతి	: సీతరామునికోసం
బృందావన్	: తొలిపరిచయం
రామరాజు	: హలో

సంక్షిప్తం



సావిత్రిబాయ్‌పూలే జయంతి ఉత్సవాల్లో కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులపై గురుతర బాధ్యత

మచిలీపట్నం-కల్చరల్, జనవరి 4: ఈ ఏడాది విద్యారంగం అభివృద్ధికి ఉపాధ్యాయులపై గురుతర బాధ్యత ఉందని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఎం.వి.రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక షార్కీ బాలికల వసతి గృహంలో గురువారం సావిత్రీబాయ్‌పూలే జయంతి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులను కన్నబిడ్డలుగా చూస్తున్నారన్నారు. షార్కీ బాలికల ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయిని ఎస్.మనోరమణి మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల వారు విద్యావంతులైతేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. బాలికల విద్య కోసం షార్కీ హైస్కూల్ చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తూము సతీష్‌కుమార్, చిన్నం బాబూరావు, రాధిక, దాసరి చిన్నా, శ్రీకాంత్, రాజు, చిన్నం శ్రీహరి, రత్నరాజు, మణి, మార్టిన్, గమానియేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోరమణిని ఘనంగా సత్కరించారు.

స్వచ్ఛ భోగిరెడ్డిపల్లికి రూ.5 వేల విరాళం

మచిలీపట్నం - రూరల్, జనవరి 4: మండల పరిధిలోని భోగిరెడ్డిపల్లిలో గ్రామ సర్పంచ్ తమ్మన ప్రభావతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి గురువారం ఢిల్లీ ఆంధ్రాభవన్ కమిషనర్ అర్జా శ్రీకాంత్ ఐదు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో విద్యార్థులు, చిన్నారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల వేగంగా స్వచ్ఛభోగిరెడ్డిపల్లి తయారవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

పామర్రు, జనవరి 4: పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. స్థానిక కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆమె సందర్శించారు. పదో తరగతిలో ప్రథమస్థానంలో జిల్లా నిలిచేందుకు కృషి జరుగుతోందని ఆమె అన్నారు.

రూ.100 కోట్లతో పట్టణాన్ని తీర్చిదిద్దాం

పదో వార్డు జన్మభూమి సభలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం-టౌన్, జనవరి 4: పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ పేదరికాన్ని పారద్రోలే విధంగా అడుగులు వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పట్టణంలోని పదో వార్డులో గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. పేదలకు చంద్రన్న బీమా బాండ్లు, సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వంద కోట్ల వ్యయంతో పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దామన్నారు. ముస్లిం మైనార్టీలు ఎక్కువగా ఉండే పదో వార్డులోని పేదలకు మైనార్టీ రుణాలు అందించామన్నారు. టీడీపీ రాష్ట్ర నాయకుడు కొనకళ్ల బుల్లయ్య మాట్లాడుతూ, ప్రజాక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారన్నారు. టీడీపీ పాలనలో పట్టణంలో రోడ్లు వేయించామని, రిజర్వాయర్లు నిర్మిస్తున్నామన్నారు. కార్పొరేషన్ ద్వారా ప్రజలకు రుణాలు అందిస్తూ ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ గౌసియాబేగం, నాయకులు ఇలియాస్‌పాషా, యెండూరి సురేష్, బోలెం హరిబాబు, మార్కెట్‌యార్డు చైర్మన్ చిలంకుర్తి తాతయ్య, కమిషనర్ జస్వంతరావు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని 11, 12 వార్డులలో కూడా జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు ఇళ్ల స్థలాలు కావాలని, ఇతర సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు.



జన్మభూమి సభలో చంద్రన్న బీమా కార్డు అందజేస్తున్న మంత్రి రవీంద్ర. చిత్రంలో కౌన్సిలర్ గౌసియాబేగం, కొనకళ్ల బుల్లయ్య, చైర్మన్ బాబాప్రసాద్ తదితరులు

ఘనంగా కరుమారి అమ్మవారి ఉత్సవాలు

మచిలీపట్నం-కల్చరల్, జనవరి 4: బందరు బచ్చుపేటలో వేంచేసియున్న శ్రీకరుమారి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ సప్తమ వార్షిక మహోత్సవాలలో భాగంగా అమ్మవారి జన్మనక్షత్రమైన పుష్యమీ నక్షత్రం సందర్భంగా గురువారం వీరంగం, చండీహోమం నిర్వహించారు. వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి శాంతి కల్యాణం వైభవంగా జరిగింది. 7న బాలాజీ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి భజన కార్యక్రమం, అనంతరం అన్నసమారాధన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

సాయిబాబాకు అర్చనలు

మచిలీపట్నం-టౌన్, జనవరి 4: బుట్టాయిపేటలోని సాయిబాబా మందిరంలో గురువారం వైభవంగా అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని బాబాకు మంగళహారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త భట్రాజు రాంబాబు, వెంకటేశ్వరరావు, రామశేషయ్య, మురళీ తదితరులు పాల్గొన్నారు.



సుల్తానగరంలో జన్మభూమి ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచ్ వెంకటదాసు, విద్యార్థులు

పరిసరాల శుభ్రతతో ఆరోగ్య పరిరక్షణ

మచిలీపట్నం - రూరల్, జనవరి 4: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్య పరిరక్షణ కలుగుతుందని సుల్తానగరం గ్రామ సర్పంచ్ మట్టా వెంకటదాసు అన్నారు. మండల పరిధిలోని సుల్తానగరంలో గురువారం నిర్వహించిన జన్మభూమి ర్యాలీలో సర్పంచ్ మాట్లాడారు. ఎంపీయూపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరుగుదొడ్ల వినియోగం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గాలిపటాలు ఎగరవేయడంతోపాటు పలు క్రీడలు నిర్వహించారు. హెచ్ఎం బొప్పన విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, ఎంపీటీసీ మురాల దేవి, ఫీల్డ్ అసిస్టెంట్ అనిత పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో ప్రజల ఆర్థికాభివృద్ధి

మచిలీపట్నం - రూరల్, జనవరి 4: మండల పరిధిలోని కానూరులో గ్రామ సర్పంచ్ గోపు వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన సమావేశంలో మరుగుదొడ్ల వినియోగం వలన కలిగే ప్రయోజనాలను ఏఎంసీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ గ్రామస్థులకు వివరించారు. ప్రజల ఆరోగ్య భద్రతతోపాటు, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. హెచ్ఎం హరనాథ్, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



కానూరులో జన్మభూమి సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ వెంకటేశ్వరమ్మ తదితరులు

అయ్య గారికి దండం పెట్టూ..

- బందరు పురవీధుల్లో గంగిరెద్దుల సందడి..
- సన్నాయి ఊదుతూ, డోలు వాయిస్తూ జానపద గీతాలతో అలరిస్తున్న కళాకారులు



మచిలీపట్నం-కల్చరల్, జనవరి 4: అయ్య గారికి దండం పెట్టూ... అమ్మగారికి దండం పెట్టూ... అంటూ గంగిరెద్దులను ఆడిస్తూ కళాకారులు పట్టణంలో సందడి చేస్తున్నారు. సంక్రాంతి పండుగ దగ్గరపడుతుండటంతో పట్టణంలో వీధి వీధినా గంగిరెద్దులు సందడి చేస్తున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు, స్థానిక సుల్తానగరం రామాలయం వద్ద నివాసం ఉంటున్న గంగిరెద్దుల వారు పురవీధుల్లో తెల్లవారుజాము నుంచే పర్యటిస్తున్నారు. సంప్రదాయ రీతిలో గంగిరెద్దులను ఆటలాడిస్తున్నారు. సన్నాయి ఊదుతూ, డోలు వాయిస్తూ ఇంటింటికి తిరిగి భిక్షాటన చేస్తున్నారు. యజమానులు ఇచ్చే దుస్తులు స్వీకరిస్తున్నారు. వివిధ కళా సాంస్కృతిక సంస్థల నుంచి అవార్డులందుకున్న వీరయ్యదళం మూడు గంగిరెద్దులతో తిరుగుతున్నారు. ఆశించిన విధంగా బహుమతులు రానప్పటికీ ఈ కళాకారులు తమ సంప్రదాయాన్ని విడిచిపెట్టడం లేదు. నందికేశ్వరునిగా భావిస్తూ ఆరాధించే గంగిరెద్దు కళాకారులు బసీ-ఏ తెగకు చెందిన వారు. ఏడాదంతా గంగిరెద్దులను మేపుతూ నెల రోజుల పాటు బందరు వీధుల్లో తిరగడం అలవాటైపోయిందని వీరు అంటున్నారు. ఈ బృందంలో వీరయ్య, ముసలయ్య, వెంకటేశు, దుర్గయ్యలు శివుడు, వెంకటేశ్వరస్వామిపై జానపద గీతాలు ఆలపిస్తూ ఆకట్టుకుంటున్నారు. ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వీరు కోరుతున్నారు.



సన్నాయి, డోలు వాయిస్తూ గంగిరెద్దులను ఆడిస్తున్న కళాకారులు